ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 204 పేజీలు: 12 వెల: 6.50

జార్ఖండ్ మాజీ సిఎం చంపయి సోరెన్ కొత్త పార్టీ 2లో

జన్ పోషణ్ కేంద్రాలుగా రేషన్ షాపులు 5లో




# భారత్ బంద్ ప్రశాంతం

## కొన్ని చోట్ల లాఠీఛార్జి, ఉద్రిక్తత

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రిజర్వేషన్లలో ఉపకులాల వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చని చెపుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసన తెలుపుతూ దళిత ఆదివాసీ వర్గాలు నిర్వహించిన భారత్‌బంద్ కొన్ని రాష్ట్రాల్లో ఉద్రిక్తతలకు తావిచ్చింది. ఎస్సీ ఎస్టీ కేటగిరీలో ఉపకులాల వర్గీకరణ చేసుకోవచ్చన్న తీర్పు కొందరు ఎస్సీ ఎస్టీలకు నచ్చలేదు. దీనితో వారంతా దేశవ్యాప్తబంద్‌కు పిలుపునిచ్చారు. అయితే ఈ బంద్‌కు మిశ్రమ స్పందన కనిపించింది. రాజకీయ, సామాజిక సంస్థలు, సంఘాలనుంచి అంతంతమాత్రంగానే స్పందన వచ్చింది. బీహార్‌లో వాహనట్రాఫిక్‌కు కొన్ని జిల్లాల్లో అంతరాయం కలి గింది. రైళ్ల రాకపోకలను నిరసనకారులు దర్భంగా, బుక్సర్ రైల్వే స్టేషన్లలో అడ్డుకున్నారు. పాట్నా, హాజీపూర్, దర్భంగా, జెహనాబాద్, బెగు సరాయి జిల్లాల్లోకూడా కొంతమేర బంద్ ప్రభావం కనిపించింది. స్వతంత్ర లోక్‌సభ ఎంపి పూర్నియా ప్రతినిధి రాజేష్ రంజన్ అలియాస్ పప్పుయాదవ్ ఆయన మద్దతుదారులు కూడా పాట్నా వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లకు ఎన్డీయే ప్రభుత్వం వ్యతిరేకమని, అందుకే వర్గీకరణను ఆమోదిస్తూ సుప్రీంకోర్టుకు నివేదికిచ్చిందని మండిపడ్డారు. ఆర్జేడి, ఇతర ఇండియా బ్లాక్ కూటమి నేతలు కూడా బంద్‌కు మద్దతు ప్రకటించారు. జార్ఖండ్‌లో పాక్షికంగా అల్లర్లకు దారితీసింది. రాష్ట్రరోడ్డురవాణా బస్సులు నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ తన పలాము జిల్లా పర్యటనను రద్దుచేసుకున్నారు. యుపిలో బంద్ విఫలం అయింది. సాధారణ జనజీవనానికి ఎలాంటి అంతరాయం ఏర్పడలేదు. ప్రయాగరాజ్, ఆగ్రాలలో నిరసనకారులు కలెక్టరేట్ గేటు ఎక్కి నిరసన ప్రదర్శన చేసారు. వీధుల్లో షాపులను మూయించేశారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు లాఠీఛార్జికూడా చేసారు. మధ్యప్రదేశ్‌లో అయితే రాష్ట్ర హోంశాఖ కట్టుదిట్టమైన శాంతిభద్రతల నిర్వహణకు ఆదేశాలిచ్చింది. కాంగ్రెస్ వృద్ధనేత దిగ్విజయ్‌సింగ్ బంద్‌కు తన మద్దతును ప్రకటించారు. తూర్పుప్రాంతంలో ఒడిశాలో కూడా నిరసనలు కొనసాగాయి. భువనేశ్వర్, సంభల్‌పూర్ ప్రాంతాల్లో రైలు, రోడ్డు ట్రాఫిక్‌లకు అంతరాయం కలిగించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు మాత్రం యధావిధిగాపనిచేసాయి. రాజస్థాన్‌లో కొన్ని జిల్లాల్లో షాపులు పూర్తిగా మూతపడ్డాయి. మరికొన్ని చోట్ల పాక్షిక ప్రభావం కనిపించింది.


ఎస్ ఎన్సియా కంపెనీలో బుధవారం మంటలనార్పుతున్న ఫైరింజన్లు

# పేలిన రియాక్టర్

## అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదం

## 16 మంది మృతి.. 50 మందికి గాయాలు

### పది మంది పరిస్థితి విషమం

**అనకాపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. ఎస్ ఎన్సియా కంపెనీలో భోజనం సమయంలో రియాక్టర్ పేలిపోయింది. ఈ ప్రమాదంలో 16మంది మృతి చెందగా సుమారు 50మంది వరకూ గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. భోజనం సమయంలో రియాక్టర్ పేలడం వలన ప్రమాద తీవ్రత తగ్గిందని లేకుంటే మరింత మంది మృత్యువాత పడేవారమని కార్మికులు చెబుతు

>>2


# పటిష్టంగా శాంతిభద్రతలు

- పోలీసు వ్యవస్థ బలోపేతానికి చర్యలు
- గత ఐదేళ్లలో 46.8% పెరిగిన క్రైమ్ రేటు
- నేర నిరోధానికి అవసరమైతే కొత్త చట్టాలు: సిఎం చంద్రబాబు
- హోంమంత్రి అనిత, డిజిపి ద్వారకా తిరుమలరావు ప్రభృతుల హాజరు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసింగ్ స్పష్టమైన మార్పు కన్పించే విధంగా కార్యచరణ రూపకల్పన చేస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.గత అయిదేళ్లల్లో ఆంధ్రప్రదేశ్‌లో క్రైమ్‌రేట్ భారీగా పెరిగి పోయినట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు.నేరం చేస్తే శిక్ష తప్పదనే భయం కల్పించేలా పోలీసు శాఖ పనిచేయాలన్నారు.శాంతి భద్రతల విషయంలో రాజీలేదన్నారు.పోలీసు సిబ్బందిలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు.ఆడబిడ్డలపై ఎవ్వరైనా అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు అవుతుందనే భయం కలిగించాలన్నారు. విచారణలో పోలీసులు ఆలస్యం చేస్తే తానే ఆ ఘటనా స్థలానికి వెళ్తానన్నారు. బుధవారం హోంశాఖపై సిఎం చంద్రబాబునాయుడు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, రాష్ట్ర హోంమంత్రి అనిత, డిజిపి ద్వారకా తిరుమలరావు, హోంశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్యాయాలను, అక్రమాలను, రౌడీయిజాన్ని, గంజాయి అక్రమ రవాణాను, మాదక ద్రవ్యాలను పెంచి పోషించిందన్నారు. వీటిని తమ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందన్నారు. 2014-10తో పోల్చితు 2019-24 మధ్య క్రైమ్‌రేటు 46.8శాతం పెరిగిందన్నారు.మహిళలపై నేరాలు 36శాతం, పిల్లలపై క్రైం 152శాతం, మిస్సింగ్ కేసెస్ 84శాతం, సైబర్ క్రైం నేరాలు 134శాతం పెరిగినట్లు అధికారుల నివేదికలు తెలుపు తున్నాయన్నారు. రాష్ట్రంలో పోలీసింగ్‌లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సిఎం అన్నారు. విపత్తు నిర్వహణ సంస్థకు తన వాటాగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 25 శాతం నిధుల ఇవ్వక పోగా కేంద్ర నుంచి వచ్చిన నిధులనూ డైవర్ట్ చేశారని అధికారులు వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇది ఒక రకంగా నేరం అని ఆయన వ్యాఖ్యానించారు. భారీ వర్షాల సమయంలో పిడుగులు పడ సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేసే వ్యవస్థ పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. నాటి తెలుగుదేశం హయాంలో ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. దీన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చిన సమయంలో వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో సిఎం సూచించారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చిన సమయంలో వెంటనే సంబంధిత



శాఖలు సమన్వయంతో కేంద్రానికి నివేదికలు ఇవ్వాలని తద్వారా కేంద్రం నుంచి నిదులు తెచ్చుకుని ప్రజలకు సాయం చెయ్యవచ్చని సీఎం అన్నారు. సైబర్ క్రైంను ఎదుర్కోవడానికి నిపుణులతో చర్చించాలని అవసరమైతే కొత్త చట్టాలు కూడా తీసుకొద్దామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఒక అధికారులకు ఇచ్చే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్న

>>2



గత ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే

# వెలిగొండ ఆలస్యం

-మంత్రి నిమ్మల

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఆలస్యమైనాయని, తాము అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే ఆ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసే చర్యలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. అధికారుల అంచనా మేరకు రెండేళ్ల కాకుండా ఒక సంవత్సరంలోనే ఆ ప్రాజెక్టు పనులు పూర్తిచేసేం

>>2

# రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సైబర్ క్రైమ్ స్టేషన్లు

## నేర నియంత్రణకు పటిష్ట చర్యలు

### అరాచక శక్తులను కఠినంగా అణచివేస్తాం: హోంమంత్రి అనిత

**విజయవాడ, ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిసి కెమెరా వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని,ఎక్కడిక్కడ నేర నియంత్రణకు నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నించే అరాచక శక్తులను చట్టప్రకారం నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామన్నారు.రాష్ట్ర సచివాలయంలోని ప్రజాసమాచార సమావేశ ప్రాంగణంలో ఆమె పాత్రికేయ మాధ్యమాల ప్రతినిధులతో బుధవారం మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల కారణంగా నిఘా వ్యవస్థ దాదాపు నిర్వీర్యమైందన్నారు.ఏపీలో గతంలో 15వేల సిసి కెమెరాలు ఉన్నాయన్నారు.గత ప్రభుత్వ హయంలో వీటి నిర్వాహణలో తగిన శ్రద్ధ చూపలేదన్నారు. చాలా చోట్ల వేల సంఖ్యలో సిసి కెమెరాలు పనిచేస్తున్న పరిస్థితి లేదన్నారు. అందువలన నూతనం సిసి కెమెరా వ్యవస్థను విస్తరించుతామన్నారు.నిఘా వ్యవస్థ చాలా పటిష్టంగా ఉంటుందన్నారు.

నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలు, విమెన్స్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు,బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ఇలా వివిధ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు హోంశాఖపై చేసిన సమీక్షలో స్పష్టం చేసారన్నారు.పోలీసులకు కొత్తవాహనాలు కొనుగోలు చేయాలని సిఎం ఆదేశించారన్నారు.ప్రతి పోలీస్



స్టేషన్ వద్ద 6 సిసి కెమెరాలు పెట్టాలని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు.అయినప్పటికి జగన్ ప్రభుత్వం ఈ విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. దీనికిసంబంధించిన నిధులు తక్షణం విడుదల చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారని చెప్పారు.

>>2



# పంచాయతులకు ఇక మంచి రోజులు

## రూ. 1452 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ ఆగస్టు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన స్థానిక సంస్థలకు మంచి రోజులొస్తున్నాయి. కూటమి ప్రభుత్వం మంగళవారం ఒకేరోజు రూ.1452 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసింది. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే తమ ప్రభుత్వం నిధులిచ్చి బలోపేతం చేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. వీటిని ఆర్థికంగా పరిపుష్టం చేయడం ద్వారా అభివృద్ధికి కూటమి ప్రభుత్వ బాటలు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహాత్మాగాంధీ ఆశయాలను పాటించే ప్రభుత్వం మాది అని మంత్రి కేశవ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోలా నిధుల్లో నుంచి విద్యుత్తు ఛార్జీల బకాయిల పేరుతో కోతలు, ఇతర అవసరాలకు మళ్లింపు వంటి వాటికి ఆస్కారం లేకుండా నేరుగా స్థానిక సంస్థల బ్యాంకు ఖాతాలకు ప్రస్తుత ప్రభుత్వం జమ చేస్తోంది.

ఒకేసారి భారీగా నిధుల విడుదలతో బ్లీచింగ్ డబ్బు ల్లేక కొన్నాళ్లుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పంచాతీలకు ఈ పరిణామాలు ఊరట కలిగించాయి. తీవ్ర నిరాశానిస్పృహలతో ఉన్న సర్పంచుల్లో ఉత్సాహాన్ని నింపాయి. వైఎస్సార్సీ ప్రభుత్వం గత ఐదేళ్లలో పంచాయతీలను తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన స్టాంపు డ్యూటీ, తలసరి ఆదాయం, సీనరేజ్ ఛార్జీలు సరిగా విడుదల చేయక

>>2

# ఆళ్ల పిటిషన్లను తోసిపుచ్చిన 'సుప్రీం'

## రాజకీయ కక్షలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని హితవు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటుకు నోటను కేసులో వైఎస్సార్సీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని ఈ కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు.వీటిపై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో ఇప్పటికే రెండు ఛార్జ్‌షీట్లు దాఖలయ్యాయని జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు లేవని పేర్కొంటూ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. వాదనలు సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేసింది. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కోర్టులను వేదిక చేసుకోవద్దని పిటిషనర్ హెచ్చరించింది. ఆధార రహిత అంశాలను తీసుకొచ్చి కోర్టుతో ఆటలాడుకోవద్దని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్‌కు రాజకీయాలతో ఉన్న అనుబందంపై ఆరా తీసింది. పిటిషనర్ 2014 నుంచి ఇటీవల ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని చంద్రబాబు తరపు న్యాయవాదులు తెలిపారు.

ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ప్రతిపక్షంలో ఉందని, పిటిషన్ దాఖలు చేసిన సమయంలో కూడా ప్రతిపక్షంలోనే ఉందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. కావాలంటే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ధర్మాసనం సూచించింది. ఓటుకునోటు వ్యవహారంపై సుప్రీంకోర్టులో

>>2



# అడుగంటిన జలాశయాలు

## కొండపై నీటి కొరత!

### నీటిని పొదుపుగా వాడాలంటున్న అధికారులు

### 'వార్త' ముందే సూచించినా పట్టించుకోని టిటిడి

**పి.పద్మనాభమ్/తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలకు ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తుల తాకిడి....పెరిగిన నీటి వినియోగం....అడపాదడపా జోరు వానలు కురుస్తున్నా ఆశించిన స్థాయిలో చేరని నీరు....వెరసి వర్షాభావ పరిస్థితితో తిరుమలలో నీటికొరత సమస్య ఎదురైంది. ప్రతిరోజూ కొండపై 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార,పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతుండగా మిగిలిన నీరు చంద్రగిరిలోని కల్యాణిడ్యామ్‌నుండి సరఫరా అవుతోంది. తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల్లో 14,304లక్షల గ్యాలన్ల నీటిసామర్థ్యం కాగా ప్రస్తుతం 5,800లక్షల గ్యాలన్లనీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ నీరు కేవలం 120 రోజులుమాత్రమే అవసరాలకు సరిపోతుంది. ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి అక్టోబర్‌లో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా సెలవులు రద్దీ ఊహించిన నేపథ్యంలో తిరుమలలో ముందుగానే నీటికొరత సమస్య ఎదురవడంతో టిటిడి ఉన్నతాధికారులు తలలుపట్టుకునే పరిస్థితి నెలకొంది. గత పాలకుల తప్పిదాలు, నిర్లక్ష్యం.. టిటిడి అధికారుల ముందుచూపులేని అవగాహన రాహిత్యంతో తిరుమలలో నీటికొరత సమస్య ఎదురవడం భక్తులకు కష్టాలు తప్పవు.

ఇప్పటికే నీటికొరతతో స్థానికులకు, భక్తులకోసం ఏర్పాటుచేసిన కొళాయిలు, పబ్లిక్ బాత్‌రూమ్‌లకు నీటిసరఫరాలో రేషన్ విధానం అమలుచేసే దిశగా టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. తిరుమలలో వర్షాకాలంలో,బ్రహ్మోత్సవాలకు ముందు నీటి సమస్య తలెత్తుతుందని

>>2

# ఎపిపిఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా

**విజయవాడ,ఆగస్టు 21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఎపిపిఎస్సీ గ్రూప్ - 1మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. త్వరలోనే ఈ పరీక్షల షెడ్యూల్ ప్రకటిస్తామని ఎపిపిఎస్సీ వెల్లడించింది.తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 2 నుంచి 9వరకు ఈ పరీక్షలు జరగాల్సి ఉంది.శెలవు కారణగా 7వ తేది మినహాయింపు ఇచ్చారు.ఈ పరీక్షలను కొన్ని సాంకేతిక కారణాలు,అంతకు మించి కాండిడేట్స్ నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎపిపిఎస్సీ తెలిపింది. సవరించి షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు పేర్కొంది.ఏపీలో మొత్తం 81 గ్రూప్1 పోస్టుల భర్తీకి మార్చి 17న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. మొత్తం 1,48,881 మంది పరీక్షను దరఖాస్తు చేసుకోగా 4,496 మంది మాత్రమే అర్హత సాధించారు.

>>



బుధవారం పోలండ్‌లోని వార్సా మిలటరీ ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

## అచ్యుతాపురంలో పర్యటించనున్న సిఎం

**విజయవాడ.ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి జిల్లా అచ్యుత పురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. ప్రమాదంపై విచారణ నివేదికను అనుసరించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రకటించారు.గురువారం అచ్యుతాపురంలో సిఎం చంద్రబాబు పర్యటించ నున్నారు.

ఫార్మా కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను, ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించ నున్నారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శిస్తారు,. గాయపడిప 41 మందికి మెరుగైన వైద్యం అందించాలన్నారు.క్షత గ్రాతుని పరిస్దితిని బట్టి మెరుగైన వైద్య చికిత్స కోసం ఎయిర్ అంబులెన్స్‌లో విజయవాడ. హైదారా బాద్ ఆస్పత్రికి తరలించారు.

**మృతుల కుటుంబం ఒక్కింటి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలి: మాజీ సిఎం జగన్**

అనకాపల్లి జిల్లా అచ్యుత పురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.1కోటి ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేసారు. క్షేతగాత్రుల కుటుంబాలను ఆదుకో వాలని, మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రమాదా నికి కారణాలు అన్వేషించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## జార్ఖండ్ మాజీ సిఎం చంపయి సోరెన్ కొత్తపార్టీ

**రాంచీ,ఆగస్టు 21:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సోరెన్‌కు అత్యంత విధేయుడిగా నిలిచిన చంపయి సోరెన్ వారం రోజుల్లో కొత్తపార్టీ ఏర్పాటుచేస్తానని ప్రకటించారు. కలిసివచ్చే పార్టీలు, నాయకులతో పొత్తుపెట్టు కుంటానని చెప్పారు. హటాత్తుగా ఢిల్లీకి వెళ్లిన ఆయన బిజెపిలో చేరిపోతారంటూ ఊహగా నాలు ఎక్కువ వచ్చాయి. అయితే తన భవి ష్యత్తు రాజకీయ ప్రణాళికపై చంపయి సోరెన్ బుధవారం స్పష్టత ఇచ్చారు. కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మూడు సాధ్యాసాధ్యాలపై నేనుప్రస్తా వించాను. పదవీ విరమణ, కొత్తపార్టీ లేదా వేరే పార్టీలో చేరిక, నేను పదవీ విరమణచేయను. కొత్తపార్టీని బలోపేతంచేస్తా మంచి స్నేహితుడిని కలిస్తే వారితో ముందుకుకలిసి సాగుతా అని చంపయి స్పష్టంచేసారు. జార్ఖండ్‌అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్తపార్టీ స్థాపించేందుకు ఎక్కువ సమయం లేదన్న ప్రశ్నపై చంపయి స్పందిస్తూ అది మీ సమస్య కాదని, ఒకరోజులో 30 వేలనుంచి 40 వేలమంది కార్యకర్తలు చేరగలరని, కొత్తపార్టీని ఏర్పాటుచేయడంలో నాకు సమస్య ఏముంటుందని వారంలోగా పార్టీని ఏర్పాటుచేస్తా అని అన్నారు. మరోవైపు తన రాజకీయ జీవితంలో ఎక్కువభాగం జెఎంఎంకే అంకితంచేసానని, అయితే పార్టీలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నట్లు చంపయి ఆరోపించారు.

# పటిష్టంగా శాంతిభద్రతలు

>>సమయంలో ప్రారంభించారని ఇప్పుడు దాన్ని మళ్లీ పునరుద్ధరించాలని అధికారులు కోరగా దానికి సిఎం అంగీకరించారు. వీటితో పాటు గ్రేహౌండ్స్ సెంటర్, ఎపి పోలీసు అకాడమీ ఎపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ పోర్స్ సెంటర్ ఎపి పోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు స్థితిగతులను అధికారులు వివరించారు. కేంద్ర నుంచి వీటికి రావాల్సిన నిధులు తెచ్చుకుని వెంటనే పనులు మొదలు పెట్టాలని సీఎం ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు అనే ప్రణాళికతో రావాలని సిఎం ఆదేశించారు. గంజాయి నివారణ,నియంత్రణ విషయంలో ఎటువంటి ఉపేక్షలేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు సంబంధించి నియమించిన ప్రత్యేక కమిటీ నివేదికలను అనుసరించి నియంత్రణ చర్యలు ఉండాలన్నారు. ఎపిలోని శాంతి భద్రతలు,మహిళల రక్షణపై చర్చ,ఆస్పత్రుల్లో గొడవలు జరగ్గకుండా తీసుకోవాల్సి ప్రత్యే భద్రత,గంజాయి నివారణ, నియంత్రణకు తీసుకోవాల్సిన అంశాలపై సమావేశంలో ప్రస్తావించారు.ఏపీ యాంటీ నార్కోటిక్ టాస్క్‌పోర్సు(ఎపీ-ఎన్‌టీఎఫ్)పై కీలకంగా చర్చించారు. ఎన్నికల ముందు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేసింది. త్వరలో రాష్ట్రంలో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చే అవకాశముంది. దీనిపై కూడా ఈ రోజు ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అదనంగా 2 వేల బస్సులు 3500 మంద్రి డ్రైవర్ల నియామకంపై చర్చలు జరగాయి. ఎపిలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమల్లోకి వస్తే రద్దీ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అదనంగా బస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని, ఖాళీలున్న డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాలని అధికారులు ఇప్పటికే నివేదిక సిద్ధం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేల ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండగా వాటిలో సొంత బస్సులు 8220, మిగిలినవి అద్దె బస్సులు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలువస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని, అదనంగా కనీసం 2 వేలకొత్త బస్సులు అవసరమవుతాయని అధికారులు అంచనావేశారు. ఈ పథకంలో రాష్ట్రంలో ఆర్టీసీకి ప్రతి నెల సుమారు రూ. 250 కోట్ల ఆదాయం తగ్గే అవకాశముంది. ఈ నష్టాన్ని ప్రభుత్వం ప్రతినెలా సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతినెలా వచ్చే ఆదాయంలో 25 శాతం ప్రభుత్వం తీసుకుంటోంది. మహిళలకు ఉచిత ప్రయానం అమలు చేస్తే ఆ మొత్తాన్ని ప్రభుత్వం తీసుకుపోగా తిరిగి అదనంగా నెలకు సుమారు రూ.125 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుందని అంచనా, ఈరోజు జరుగుతున్న సమీక్షలో మహిళలకు ఉచిత ప్రయాణంపై సిఎం చంద్రబాబు ఓ నిర్ణయం తీసుకుంటారని సమాచారం.

# ఇన్ఫార్మర్ నెపంతో మహిళను హత్య చేసిన మావోయిస్టులు

## చెన్నాపురం అటవీ ప్రాంతంలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త:** ఇన్ఫార్మర్ నెపంతో ఓ మహిళను మావోయిస్టులు హత్య చేసారు. మావోయిస్టులు ఉద్యమంలో ఉంటు పోలీసులకు ఇన్ఫార్మర్‌గా మారి దళాల సమాచారం పోలీసులకు ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం ఇస్తున్నారనే నెపంతో నిల్సే(బండి రాధ) మావోయిస్టులు తెలంగాణ ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు చెన్నాపురం గ్రామ సమీపంలో హత్యచేసారు. ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ స్పెషల్ ఓనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట ఘటనా ప్రాంతంలో లేఖ సైతం వదిలారు. హైదరాబాద్ బాలాజీ నగర్(న్యూ ఇందిరా నగర్)కు చెందిన బంటి బాలయ్య బాలమ్మల కుమార్తె నిల్సో(రాధ) ఇంటర్ చదివి డిఎంఎల్‌టి పూర్తి చేసి 2018 మావోయిస్టు ఉద్యమంలో జాయిన్ అయ్యిందని అన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా ఏవోబీలో పనిచేస్తూ దళ సభ్యురాలుగా జోన్ మిలటరీ ఇన్ స్ట్రక్టర్‌గా నాయకత్వ రక్షణ దళ కమాండర్‌గా పనిచేసిందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేయకుండా వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో క్రమశిక్షణా రహితంగా వ్యవహరిస్తూ వచ్చిందని ఆరోపించారు. పార్టీని క్రమ క్రమంగా పక్కదారి పట్టించడం వంటివి పూనుకుందని అన్నారు. నిల్సోను పోలీసులు కోవర్టుగా మార్చుకునేందుకు ఆమెపై మొదట ఒత్తిడి తెచ్చారని వినకపోవడంతో కుటుంబ సభ్యులను పోలీసులు లొంగదీసుకొని ఆమెపై ఒత్తిడి తెచ్చారని, ఈ క్రమంలో ఆమె కోవర్టుగా మారిందని అన్నారు. పార్టీలోని కొందరిని తమ వైపుకు తిప్పుకొని కోవర్టులు ఓ టీమ్‌ను తయారు చేసి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను పూనుకుందని అన్నారు. పార్టీ ముందుగానే విషయాన్ని పసిగట్టి వారి కుట్రను బగ్నం చెయ్యడం జరిగిందని, పోలీసు ఇంటెలిజెన్స్ వర్గాలు తమ చెయ్యికి మట్టి అంటకుండా ఇటువంటి వారిని తమ చెవుచేతల్లో పెట్టుకొని పార్టీ నిర్మూలను పూనుకుంటుందని ఈ క్రమంలో వారి ఎత్తుగడను తిప్పికొట్టడం జరిగిందని అన్నారు. ఉద్యమానికి ద్రోహం చేసే వారిపై పార్టీ ఎప్పటికప్పుడు నిఘా పెట్టి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మావోయిస్టు ఆంధ్రా, ఒరిస్సా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట వెలసిన లేఖలో పేర్కొని ఉంది.



రియాక్టర్ పేలిన ఘటనలో గాయపడిన వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

## పేలిన రియాక్టర్

>> న్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను అచ్యుతాపురంలోని పవన్ సాయి ఆసుపత్రిలో 13మంది మెడ్ రైజ్ ఆసుపత్రిలో 14మంది చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన వారిని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి 11మందిని తరలించారు. మరో పదిమందిని అనకాపల్లిలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన తెలుసుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత, స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఫోన్‌లో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అక్కడ పరిస్థితులను పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారు కాగా మృతుల బంధువులు క్షతగాత్రుల బంధువులు సాయంత్రం కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు.

## సైబర్ క్రైమ్ స్టేషన్లు

>> నేరపరిశోధనలో కీలకమైన వేలి ముద్రల గుర్తింపు కోసం కుడా గత ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోలేదన్నారు.గంజాయి సాగు,రవాణాలను గుర్తించి చర్యలు చేపట్టాలని సిఎం చంద్రబాబు సూచించారన్నారు.గంజాయి నియంత్రణకు రాష్ట్ర వ్యాప్త ర్యాలీ నిర్వహించేందుకు నిర్ణయించనున్నట్లు చెప్పారు.యాంటినార్కోటిక్ టాస్క్‌పోర్సు కుడా ఏర్పటు చేసామన్నారు.సైబర్ నేరాల సంఖ్య ఎక్కువగా పెరిగిందని దీన్ని అరికట్టేలా ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్‌స్టేషన్ ఏర్పాటుకు నిర్ణయించినట్లు మంత్రి అనిత స్పష్టం చేసారు.తమ ప్రభుత్వం ఎవ్వరిపైన కక్షసాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేసారు.గత ప్రభుత్వంలో నిక్కచ్చిగా ఉన్నవారు ఎవ్వరికి భయపడనవసరం లేదు,ఎదో తప్పు చేసారు కాబట్టే భుజాలు తడుముకుంటున్నారన్నారు.

## వెలిగొండ ఆలస్యం

>> దుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలంటే దాదాపు రూ.4 వేల కోట్లు అవసరమని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకుంటూ వెలిగొండ ప్రాజెక్టు ఆలస్యానికి తమ ప్రభుత్వమే కారణ మంటూ నిందలు వేయడాన్ని ఖండించారు. జలవనరుల అభివృద్ధికి గతంలో తమ హయాంలో రూ.68 వేల కోట్లు వెచ్చిస్తే గత ప్రభుత్వం హయాంలో కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే వెచ్చించడం జరిగిందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరం లోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశాన్ని పరిశీ లించమని అధికారులను ఆదేశించడం జరిగింద న్నారు. ప్రకాశం జిల్లాకు త్రాగు సాగు నీటిని సాధ్యమైనంత త్వరగా అందించే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టమైందన్నారు.వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ పనులు, మొదటి, రెండవ టన్నల్ లైనింగ్ పనులు ఫీడర్ కెనాల్ స్ట్రక్చర్, లైనింగ్ పనులకు మరియు నిర్వాశితులకు ఆర్ అండ్ ప్యాకేజికై మొత్తం 4 వేల కోట్లు వెచ్చించాల్సి ఉందన్నారు.

ఇందుకై స్టేజ్ 1 లో రూ.1422 కోట్లు స్టేజ్ 2 లో రూ.2157 కోట్లు మరియు ఫీడల్ కెనాల్ స్ట్రక్చర్ లైనింగ్ పనులకు రూ.400 కోట్లు వెరసి మొత్తం రూ.4 వేల కోట్లు వెచ్చించి యుద్ధ ప్రాతిపదిక పనులను నిర్వహించేందుకు చర్యలు చేపట్టడమైందన్నారు.

## తోసిపుచ్చిన 'సుప్రీం'

>> వేరే కేసులు కూడా ఉన్నాయని రామకృష్టారెడ్డి తరపు న్యాయవాది జాబితా ఇచ్చారు. ఆ కేసులకు ఇప్పుడ వాదనలు జరుగుతున్న కేసులకు సంబంధం లేదని లూథ్రా తెలిపారు. కేసుల జాబితా చూశాక పిటిషనర్‌పై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది.

### వారం - వర్జ్యం

తేది : 22-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
తదియ మ.1.46,
ఉత్తరాభాద్ర రా.10.05
వర్జ్యం ఉ.9.10-10.36,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.16-4.07,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.4.15-5.00
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పనులు చకచకా పూర్తి చేస్తారు.

**వృషభం :** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మిథునం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో విశేష గౌరవం పొందుతారు.

**కర్కాటకం :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వివాహ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల సంతోషం కలుగుతుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా వుండును. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలను చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. కోర్టుకేసుల నుండి బయటపడతారు.

**మీనం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 243680
2nd Prize Rs.7000/- 53755
3rd Prize Rs.3500/-
09321 12147 13225 28707 31662
51720 51969 54418 67348 85326
4th Prize Rs.200/-
1084 1159 1431 1775 5662
7210 7373 7547 8488 8744
5th Prize Rs.100/-
0188 0892 2886 3741 4377
4409 7441 7854 8696 8922
6th Prize Rs.50/-
0032 1797 3616 5407 6971 8567
0037 1874 3637 5459 7134 9030
0255 2206 4000 5494 7290 9089
0377 2224 4001 5611 7344 9107
0533 2254 4017 5854 7374 9121
0584 2600 4041 5988 7393 9216
0614 2648 4115 6071 7408 9437
0794 2992 4296 6107 7472 9476
0942 3001 4448 6108 7508 9536
0956 3232 4647 6130 7673 9733
1189 3287 4805 6161 7783 9738
1317 3338 4942 6282 8055 9813
1361 3431 4987 6300 8083 9818
1429 3518 5011 6555 8098 9824
1432 3542 5178 6805 8335 9847
1616 3599 5290 6860 8502
1622 3607 5295 6926 8564

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 344362
2nd Prize Rs.7000/- 04287
3rd Prize Rs.3500/-
24558 29597 38695 49141 51492
68360 85320 86427 93527 94289
4th Prize Rs.200/-
0340 1142 1851 2365 5124
6221 6724 6789 9162 9482
5th Prize Rs.100/-
0066 0166 1401 2877 3369
4922 5626 6146 9170 9541
6th Prize Rs.50/-
0044 1247 2910 4528 6978 8618
0107 1464 3147 4665 6983 8659
0211 1524 3170 4735 7115 8718
0244 1545 3178 4839 7341 8871
0274 1658 3302 4946 7433 8922
0333 1696 3492 5070 7438 8926
0439 1719 3522 5248 7495 8991
0551 1771 3533 5309 7509 9063
0587 1871 3862 5335 7533 9157
0603 1909 3917 5441 7570 9161
0712 2041 4044 5659 7650 9199
0748 2128 4095 5661 7714 9220
0780 2168 4187 5710 7856 9259
0827 2262 4275 6294 7993 9646
0924 2311 4337 6433 8065 9877
1055 2426 4426 6445 8162
1212 2865 4513 6649 8450

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 846814
2nd Prize Rs.7000/- 85903
3rd Prize Rs.3500/-
01197 16256 28938 31013 42527
52616 62796 62936 73501 78202
4th Prize Rs.200/-
0372 0674 0984 2968 3133
4507 6447 7645 8604 8891
5th Prize Rs.100/-
0288 1480 2811 4200 5604
5890 7569 7780 8451 9900
6th Prize Rs.50/-
0007 1753 3127 5218 6787 8171
0166 1895 3154 5232 7015 8212
0270 1941 3433 5254 7110 8368
0293 2123 3573 5271 7192 8448
0452 2179 3587 5335 7195 8502
0496 2231 3588 5351 7397 8526
0606 2337 3656 5535 7517 8717
0696 2471 3776 5655 7543 8787
0828 2500 4018 5800 7556 8932
0839 2601 4312 5813 7677 8988
0870 2680 4424 5917 7711 9319
1027 2873 4525 6003 7719 9453
1090 2940 4592 6069 7787 9619
1232 2959 4632 6261 7813 9792
1276 3007 4641 6452 7972 9993
1367 3061 4852 6649 7997
1487 3120 4888 6731 8119

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 488092
2nd Prize Rs.7000/- 82019
3rd Prize Rs.3500/-
32978 34201 47599 48857 50543
62156 76725 83890 87321 93408
4th Prize Rs.200/-
1243 3638 5339 6648 6935
7308 7551 8888 9394 9571
5th Prize Rs.100/-
0087 0793 1488 3773 4238
4654 5912 7702 7948 8442
6th Prize Rs.50/-
0046 1775 3326 4927 7019 8819
0134 1958 3487 4962 7088 8834
0135 1994 3534 5005 7389 8897
0318 2088 3575 5037 7393 8920
0381 2097 3606 5380 7654 9114
0463 2101 3677 5555 7730 9203
0481 2124 3787 5821 7795 9268
0571 2402 3992 5866 7998 9281
0589 2677 4219 5886 8032 9388
0733 2778 4332 6217 8037 9546
0849 2811 4365 6468 8049 9573
1057 2877 4514 6484 8147 9762
1211 2966 4533 6493 8159 9894
1347 3025 4568 6496 8239 9970
1545 3136 4686 6660 8278 9983
1665 3218 4884 6745 8715
1705 3288 4900 6988 8775

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 628715
2nd Prize Rs.7000/- 92837
3rd Prize Rs.3500/-
36901 38217 41063 61743 64308
65950 75084 81282 83514 91770
4th Prize Rs.200/-
1321 1626 2197 2206 3146
5447 7674 8659 8971 9777
5th Prize Rs.100/-
2058 2067 2569 2933 3536
6653 7102 8456 9228 9294
6th Prize Rs.50/-
0126 1714 2835 4669 6638 8597
0191 1785 2931 4750 7004 8676
0237 1789 3083 4807 7027 8701
0291 1893 3106 5205 7062 8724
0427 1941 3187 5312 7613 8894
0492 2033 3352 5445 7711 8981
0543 2173 3714 5471 7822 9194
0549 2189 3761 5505 8085 9204
0744 2413 3935 5629 8145 9252
0773 2418 3981 5690 8196 9513
0894 2441 3991 5754 8201 9520
0947 2484 4126 5892 8205 9598
1384 2508 4145 6349 8327 9671
1468 2527 4343 6472 8428 9915
1633 2548 4356 6553 8446 9979
1638 2681 4576 6576 8475
1650 2699 4625 6602 8482

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 778623
2nd Prize Rs.7000/- 20288
3rd Prize Rs.3500/-
02269 18784 23989 39358 47164
57991 60417 61012 64325 75909
4th Prize Rs.200/-
1875 3410 4187 4239 4741
5461 5974 6122 6155 7707
5th Prize Rs.100/-
0494 1663 1684 2805 3086
4185 5855 7899 8118 8830
6th Prize Rs.50/-
0022 1893 3455 4882 6598 8149
0042 1949 3911 4997 6647 8304
0093 1989 3995 5000 6667 8479
0148 2102 4061 5097 6677 8575
0164 2136 4083 5133 6680 8605
0268 2145 4183 5526 6861 8714
0427 2498 4192 5617 6957 9030
0690 2717 4353 5729 7015 9403
0882 2786 4381 5903 7352 9414
0956 2875 4494 5975 7482 9549
1013 2918 4521 6095 7546 9613
1123 2954 4549 6230 7565 9667
1138 2993 4553 6309 7593 9849
1353 3037 4595 6327 7700 9860
1378 3080 4610 6561 7712 9998
1752 3314 4659 6570 7863
1813 3422 4866 6590 7993

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 884303
2nd Prize Rs.7000/- 38779
3rd Prize Rs.3500/-
02957 07001 13223 14450 24808
33759 48543 53696 75998 97253
4th Prize Rs.200/-
1132 2500 2821 3904 4789
4883 5936 7054 7279 9976
5th Prize Rs.100/-
1667 4189 4722 6378 8010
8193 8251 8693 9793 9821
6th Prize Rs.50/-
0060 1812 4038 6339 7556 8673
0100 1890 4088 6512 7807 8748
0127 2053 4122 6569 7867 8759
0199 2132 4475 6620 7894 8795
0226 2332 4935 6632 7895 8984
0239 2339 5018 6674 7944 9038
0370 2363 5218 6800 7950 9089
0391 2451 5383 6843 7997 9334
0399 2476 5527 7012 8016 9482
0427 2777 5623 7069 8033 9599
0717 2865 5705 7076 8040 9608
0913 2998 5745 7114 8319 9806
1087 3077 5822 7132 8335 9808
1158 3230 5851 7138 8419 9975
1325 3339 5942 7323 8448 9977
1584 3425 6151 7409 8530
1695 4031 6338 7443 8540

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 734751
2nd Prize Rs.7000/- 20342
3rd Prize Rs.3500/-
02718 19387 26586 26755 28144
29658 43371 48402 90372 92272
4th Prize Rs.200/-
0201 0720 1499 1634 2034
2913 4640 7083 9417 9726
5th Prize Rs.100/-
1649 1973 2168 4238 4271
4848 6309 6781 7556 8163
6th Prize Rs.50/-
0000 1963 3378 4723 6739 8794
0109 2003 3420 4737 6751 8852
0224 2112 3522 4793 6811 8858
0282 2142 3727 4879 7135 8920
0285 2252 3778 5017 7601 9071
0572 2259 3816 5040 7717 9112
0673 2287 3841 5052 7792 9113
0681 2368 3860 5192 7852 9125
1004 2404 3947 5270 7875 9222
1020 2416 3985 5442 7907 9410
1050 2471 4061 5443 8089 9563
1509 2797 4073 5459 8125 9621
1621 2886 4182 5975 8235 9725
1652 2983 4195 6048 8309 9823
1770 3203 4272 6091 8411 9880
1799 3232 4495 6419 8510
1874 3305 4591 6465 8611

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 434852
2nd Prize Rs.7000/- 78383
3rd Prize Rs.3500/-
12780 23158 34379 45598 56299
56898 67547 78693 89526 91619
4th Prize Rs.200/-
0316 1867 2580 2937 5110
5670 6751 8886 9112 9674
5th Prize Rs.100/-
0940 3014 4261 5785 6980
7850 7879 8010 9533 9631
6th Prize Rs.50/-
0129 1752 3358 5932 7194 8741
0152 1898 3436 5934 7230 8811
0181 1942 3602 6144 7294 8856
0309 2234 3819 6191 7336 8924
0452 2251 3929 6497 7407 8965
0572 2330 4040 6520 7476 8984
0586 2478 4063 6570 7523 9048
0792 2543 4291 6571 7611 9282
0941 2800 4738 6689 7762 9417
1169 2816 4766 6745 7794 9421
1216 2902 4914 6783 7825 9493
1226 2983 4964 6798 7912 9510
1237 2999 5461 6799 7946 9672
1328 3107 5571 6951 8141 9746
1377 3210 5626 6972 8280 9907
1622 3272 5793 7161 8432
1739 3275 5892 7191 8607

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 344242
2nd Prize Rs.7000/- 13423
3rd Prize Rs.3500/-
08548 08570 26457 37256 37841
60194 75460 85906 98658 99786
4th Prize Rs.200/-
0053 2808 3431 3701 4334
5103 6075 6913 8534 8805
5th Prize Rs.100/-
1120 1632 2200 2380 3336
4293 6324 7539 9800 9935
6th Prize Rs.50/-
0178 2027 3499 5390 6655 8605
0184 2161 3524 5414 6689 8639
0685 2307 3678 5432 6692 8663
0711 2378 3711 5453 6848 8685
1002 2445 3744 5630 6874 8820
1085 2518 3888 5894 7065 8916
1192 2843 3949 5992 7303 8993
1236 2865 3995 6076 7377 9047
1483 3072 4046 6152 7421 9194
1607 3089 4123 6177 7423 9228
1659 3161 4144 6196 7515 9387
1695 3239 4198 6322 7532 9439
1740 3327 4219 6344 7718 9451
1798 3365 4322 6448 8007 9696
1946 3414 4575 6474 8022 9709
1971 3435 4579 6558 8062
1993 3459 4623 6630 8330

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 281607
2nd Prize Rs.7000/- 92805
3rd Prize Rs.3500/-
13240 13646 24263 24590 35964
46444 46581 57286 57830 79215
4th Prize Rs.200/-
1823 2025 2582 4344 4854
6680 7037 7740 7950 8878
5th Prize Rs.100/-
0367 1092 1348 2537 2596
4268 4297 4937 7144 9047
6th Prize Rs.50/-
0103 1584 3072 5134 6216 8439
0289 1647 3095 5284 6324 8473
0364 1845 3306 5331 6441 8501
0371 1893 3380 5338 6447 8761
0388 1927 3413 5420 6542 8901
0418 2294 3430 5567 6547 8911
0473 2383 3642 5596 6967 9187
0656 2445 3765 5640 7080 9373
0818 2545 3834 5673 7102 9493
0839 2623 4028 5747 7119 9505
0882 2692 4384 5796 7626 9525
0934 2721 4430 5922 7651 9686
1265 2740 4541 5993 7737 9700
1330 2771 4611 6052 7831 9790
1378 2798 4767 6058 7862 9962
1492 2881 4907 6184 7879
1548 3016 5132 6192 8108

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 974424
2nd Prize Rs.7000/- 74251
3rd Prize Rs.3500/-
09661 10716 38019 55452 59776
73458 75084 81438 94988 97467
4th Prize Rs.200/-
0064 2145 2898 2960 3929
4287 4477 6649 8199 8342
5th Prize Rs.100/-
0889 1679 2776 3636 4196
4920 6344 6938 7518 7833
6th Prize Rs.50/-
0052 1318 2817 4958 7011 8739
0166 1320 2876 4981 7033 8794
0184 1360 2968 5315 7074 8814
0270 1411 3040 5351 7253 8912
0391 1434 3182 5396 7415 9080
0406 1544 3226 5417 7418 9208
0495 1721 3382 5509 7703 9224
0588 1906 3561 5817 7705 9323
0599 1919 3834 5838 7977 9635
0614 2073 3841 6144 8203 9641
0814 2228 3893 6199 8394 9719
0937 2270 4313 6456 8399 9786
1028 2552 4517 6467 8484 9804
1070 2582 4572 6539 8524 9899
1185 2719 4587 6582 8592 9960
1293 2765 4595 6680 8614
1312 2782 4674 6722 8663

# అఫ్గాన్‌లో గడ్డంపెంచలేదని 281 మంది భద్రతా సిబ్బంది తొలగింపు

**కాబూల్, ఆగస్టు 21:** ఆఫ్ఘనిస్తాన్‌లో నిరంకుశ పాలనసాగిస్తున్న తాలిబన్ ప్రభుత్వం విచిత్రమైన కారణాలతో 281 మంది భద్రతా సిబ్బందిని విధులనుంచి తొలగించింది. ఈ ఉద్యోగులు గెడ్డం పెంచడంలో విఫలం కావడమేనని తేలింది. ఇలా వారికి గడ్డంలేని కారణంగా విధులనుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇస్లామిక్ చట్టాలప్రకారం తమ ప్రభుత్వంలోపనిచేసే ప్రతి ఒక్కరూ గడ్డం పెంచాల్సిందేనని ఈసందర్భంగా తాలిబన్లు పేర్కొన్నారు. లేనిపక్షంలో ఉద్యోగాలనుంచి తొలగిస్తానని తాలిబన్ సర్కారు హెచ్చరించింది. ఇక గత ఏడాది కాలంగా దేశంలో అనైతిక కార్యకలాపాలకు పాల్పడిన 13 వేలమందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఇక 2021లో ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్‌ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా మంత్రిత్వశాఖను రద్దుచేసి నైతిక మంత్రిత్వశాఖనున ఏర్పాటుచేసింది. కాగా ఈ మంత్రిత్వ శాఖ ఏర్పడిన తర్వాత నుంచి అక్కడి ప్రజలకు భావప్రకటనా స్వేచ్ఛ లేకుండాపోయింది ముఖ్యంగా మహిళల పట్ల కఠినంగా వ్యవహరిస్తోంది.

# ఇక మంచి రోజులు

>> పోగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.5500 కోట్ల 14,15వ ఆర్థిక సంఘం నిధులు కూడా మళ్లింపచేసింది. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. రహదారుల నుంచి తాగునీటి వరకు ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. కాలువపై పాడైన సిమెంట్ పలక కూడ సర్పంచులు మార్చుకోలేకపోయారు. కేంద్ర నిధులు మళ్లించడంపై సర్పంచులు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా, ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులకు ఫిర్యాదు చేసినా జగన్ సర్కార్ పట్టించుకోలేదు. ఎన్నికల ముందు 2023-24 సంవత్సరానికి రెండో విడతగా కేంద్రం ఇచ్చిన రూ.998 కోట్లు కూడా విడుదల చేయలేదు. కూటమి ప్రభుత్వం సర్పంచులకు ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్‌లోని ఆ రూ.998 కోట్లు పంచాయతీలు, జిల్లా, మండల పరిషత్తులకు మంగళవారం విడుదల చేసింది. పుర, నగర పంచాయతీలకు మరో రూ.454 కోట్లు ఇచ్చింది. ఒకేరోజు మొత్తం రూ.1452 కోట్లు విడుదల చేసి స్థానిక సంస్థల్లో ఉత్సాహాన్ని నింపింది. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడుతాయన్న ఆశాభావాన్ని సర్పంచులు వ్యక్తం చేశారు.

# జలాశయాలు

>> ముందుగానే 'వార్త'రెండునెలల క్రిందట ప్రత్యేక కథనం ప్రచురించింది. అయినా టిటిడిలో కొత్తగా వచ్చిన అధికారులు పూర్తిగా అధ్యయనం చేసి, ఆచరణలోకి తీసుకురావడానికి సమయం అవసరం. ఈ నేపథ్యంలో తాజాగా బుధవారం రాత్రి టిటిడి అధికారులు తిరుమలలో నీరు 130 రోజులకు మాత్రమే సరిపోతుందని. భక్తులు, స్థానికులు నీటిని పొదుపుగా వినియోగించాలని,నీటి వృధాను అరికట్టాలని,అనవసరంగా వృధాచేయరాదని ప్రకటన వెలువడించింది.

**దాహమేసినపుడే బావితవ్వుతారా!?:**

నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలక్షేత్రానికి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బాలాజీరిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు తయారుచేసి పనులు మొదలుపెట్టినా 2019లో మళ్లీ ఆగిపోవడంతో 'బాలాజీ రిజర్వాయర్' కలగానే మారింది. నాలుగుసంవత్సరాల క్రిందట తిరుమలలో నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీరిజర్వాయర్ నిర్మాణంపై గత ఐదేళ్లలో అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, ఈ రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడానికి సుముఖత చూపారు. 2019లోనే బాలాజీరిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ప్రభుత్వ నీటిపారుదలశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు.అయితే దీనికి గ్రహణం వీడలేదు.

తిరుమలలో తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు ,పాపవినాశనం 697.14అడుగులు, ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం. రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం,కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. అడపాదడపా వర్షాలు కురిసినా నీరుచేరలేదు.

# సాగునీటి రంగ నిపుణులు కన్నయ్య నాయుడుని సన్మానించిన సిఎం చంద్రబాబు


సాగునీటి రంగ నిపుణులు కన్నయ్య నాయుడుని సన్మానించి జ్ఞాపికను అందిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు. వెలగపూడి సచివాలయంలో కన్నయ్యనాయుడుకి శాలువా కప్పి జ్ఞాపిక అదించి అభినందించారు. వరద పోటుతో ఇటీవల తుందభద్ర జలాశయ 19 వ గేటు కొట్టుకుపోయింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించేందుకు కన్నయ్య నాయుడికి ఫోన్ చేసి అక్కడకు వెళ్లాలని కోరారు. పరిస్థితి గాడని పట్టేందుకు ఎంతో శ్రమించిన కన్నయ్య నాయుడు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలోనే ఏపీ, కర్నాటక అధికారుల సహకారంతో స్టాప్ లాగ్‌గేటు విజయవంతంగా అమర్చారు. దీంతో సుమారు 30 టీఎంసీలు నీరు వృధా కాకుండా అడ్డుకోగలిగారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కన్నయ్య నాయుడిని ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. ప్రాజెక్టులో నీరు ఉండగానే ఎంతో మేలు చేశారని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రైతాంగం తరపున కన్నయ్య నాయుడుకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బంద్ ప్రశాంతం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 21,ప్రభాతవార్త :** ఎసీ్స వర్గీకరణపైసుప్రీంకోర్టు ఇచ్చిన తీరు ్పను పున:పరిశీలన చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా బుధవారం బంద్ నిర్వహించారు. అందులో భాగంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నేషనల్ దళిత్ సూ ్టడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా ప్రశాంతంగా జరిగింది. ఉదయం 10గంటలకు ఎన్‌డిఎస్ఎఫ్ విద్యా ర్థులు ప్లకార్డులతో ఆయా విభాగాలను కలియ తిరుగుతూ బంద్ నిర్వహించారు. తరగతి గదులతో పాటు పరీక్షాభవన్, దూరవిద్య కేంద్రం, బ్యాంకులు, పరిపాలన భవనం వంటి కార్యాలయాల్లో బంద్ నిర్వహించారు. వర్సిటీ ముఖద్వారం దగ్గరకు వచ్చి నినాదాలు చేశారు. అనంతరం ఎన్‌డిఎస్ఎఫ్ అధ్యక్షుఉ రత్నసాగర్, ఉపాధ్యక్షుడు రత్నకిషోర్, సెక్రటరీ గణేష్‌లు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను విభజించు పాలించు అనే నినాదాన్ని నిలుపుదల చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా దళితులంతా ఒక్కటే అని పేర్కొన్నారు. ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన దళితులను కేటగిరీల వారిగా విభజించేందుకు రాజకీయ వ్యక్తులు పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్ కు సంబంధించి జరుపుతున్న కుట్రలను వివరిస్తూ బంద్ పాటించారు. ఈ బంద్‌కు విద్యార్థులు, ఉదో ్యగులు, అధ్యాపకులు సహకరించటంతో ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. పరిశోధకులు హర్షవర ్ధన్, పవనమూర్తి, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# అన్ని జిల్లాల్లో చేనేత ఎగ్జిబిషన్లు

## బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత


ఫ్యాషన్ వాక్‌లో పాల్గొన్న కళాకారులతో మంత్రి సవిత

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో 14 రోజుల పాటు నిర్వహించిన గాంధీ బునకర్ చేనేత మేళా విజయవంతమైందని ప్రజల నుంచి వచ్చిన స్పందన దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో మిగిలిన జిల్లాలోనూ చేనేత వస్త్ర ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత తెలిపారు. ఈ నెల ఏడో తేదీ నుంచి నగరంలోని మేరీ స్టెల్లా కాలేజి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న గాంధీ బునకర్ జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన మంగళవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 14 రోజుల పాటు నిర్వహించిన చేనేత వస్త్ర మేళావిజయవంతం కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా నేతన్నలకే ఆర్థిక మేలు కలగజేయాలన్న ఉద్దేశించి ఈ ప్రదర్శన నిర్వహించామన్నారు. చేనేత వస్త్రాలకు మరింత ప్రాచుర్యం కల్పించాలన్న ఉద్దేశంతో చేనేత మరియు జౌళి శాఖాధికారులు నిర్వహించిన సంప్రదాయమైన చేనేత వస్త్రాలతో యువతీయువకుల ఫ్యాషన్‌షోల ఆకట్టుకుంది. ప్రస్తుత ట్రెండ్ అనుగుణంగా చేనేత వస్త్రాలతో రూపొందించిన ఫ్రాగ్‌లు గౌన్లతో యువతుల ఫ్యాషన్ వాక్ విశేషంగా ఆకట్టుకుంది. యువతులతో కలిసి మంత్రి సవిత ఫ్యాషన్ వాక్ పాల్గొన్నారు. దీంతో సభికులంతా హర్షద్వానాలు వ్యక్తం చేశారు.

డాక్టర్ పద్మజారెడ్డి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. పద్మజారెడ్డి బృంద సభ్యులను మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పవన్ మూర్తి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు సీఈవో వీఆర్ నాయక్, జేడీ కన్నబాబు చేనేత కార్మికులు నగర ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ నిబంధన అమలులో పోలీసుల వైఖరిని తప్పపట్టిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** హెల్మెట్ ధరించాలనే నిబంధనను అమలులో పోలీసు వైఖరిని ఏపీ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. వారి పనితీరు పట్ల అహసనం వ్యక్తం చేసింది. మోటారు వాహనాల చట్టం నిబంధనలు పాటించే విధంగా పోలీసులను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది వృత్తిలో ఉన్న తాండవ్‌యోగేష్ ఏపీ హైకోర్టు పిటిషన్ దాఖలు చేసారు. ఈ అంశంపై ఎలక్ట్రానిక్ విజిలెన్స్‌ను అమలు చేయడం లేదని పిటిషనర్ ఆరోపించారు. బుధవారం ఈ పిటిషన్‌ను పై హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది, వాహనదారులు హెల్మెట్ ధరించడంలేదని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భాలను పోలీసులు పట్టించుకోవడం లేదని, కేసులు నమోదు చేయడంలో విఫల మవుతున్నారని న్యాయస్థానం అగ్రహం వ్యక్తం చేసింది, ఈ విషయమై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించే విషయంలో పోలీసులు తమ బాధ్యతను విస్మరించడం సరికాదని సూచించింది.

# విద్యుత్ తీగలు తగిలి విద్యార్థి దుర్మరణం

- మరో విద్యార్థికి తీవ్ర గాయాలు
- అధికారుల నిర్లక్ష్యమే కారణం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల నివారణకు కృషి
- ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి

**కడప క్రైం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** విద్యుత్తు తీగలు తగిలి విద్యార్థి మృతి చెందిన ఘటన నగరంలోని బెల్లంమండిలో ఇంటర్నేషనల్ కల్యాణమండపం వద్ద చోటు చేసుకుంది. నగరంలోని విద్యాసాగర్ స్కూలులో 5వ తరగతి చదువుతున్న బెల్లంమండివీధికి చెందిన రహిమాన్(11)కు మరో విద్యార్థి షేక్ అద్నాన్(11)కు విద్యుత్తు తీగలు వేలాడుతుండడంతో పొరపాటు తీగలు తగలడంతో రహిమాన్ మంటలు చెలరేగి శరీరం కాలింది. అలాగే అద్నాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం తరలించడంతో చికిత్స పొందుతూ రహిమాన్ మృతిచెందాడు. విద్యుత్తు శాఖాధికారుల నిర్లక్ష్యంతో ఘటన చోటుచేసుకుందని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డిలు పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వవారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. బాధ్యులపై చర్యలు తీసుకొనేలా అధికారులతో చర్చించారు.

# చంద్రబాబు నివాసంపై దాడిలో రెండవ సారి విచారణకు హాజరైన జోగి రమేష్

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విపక్షనేత ఉన్న సమయంలో ఆయన ఇంటిపై దాడికి పాల్పడిన కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ రెండవ సారి మంగళగిరి గ్రామీణ పోలీసు స్టేషన్‌కు హాజరయ్యారు, బుధవారం సాయంత్రం ఆయన తన న్యాయవాది వెంకటేశ్వర శర్మతో స్టేషన్ వచ్చారు. దాడి సమయంలో జోగి రమేష్ విని యోగించిన సంచార వాణి(సెల్) పరికర సిమ్ కార్డుల వివరాలు అందజేయాలని పోలీసులు ఆయనకు నోటీసులు పంపించారు. అయితే నిందితుడి నుంచి సంచారవాణి పరికర సిమ్‌కార్డును, ఆ పరికరాన్ని తీసుకోవద్దని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును ఇచ్చింది. తీర్పును ఉటంకిస్తూ జోగిరమేష్ న్యాయవాది మంగళగిరి గ్రామీణ పోలీసులకు వివరాలు అందించారు. దీనిపై సంతృప్తి చెందని పోలీసలు వాటి వివరాలు అందజేయాలని రమేష్‌కు మళ్ళీ నోటీసులు ఇచ్చారు. దీంతో జోగి రమేష్ మంగళగిరి పోలీసుల ఎదుట హాజరయ్యారు. ఆయనతో మాజీ ఎవిఎజీ పొన్నవోలు సుధారకర్‌రెడ్డి, ఫైబర్‌నెట్ మాజీ చైర్మన్, సీనియర్ న్యాయవాది గౌతమరెడ్డి, న్యాయవాది వెంకటేశ్వరశర్మ మంగళగిరి గ్రామీణ పోలీసు స్టేషన్‌కు హాజరయ్యారు.

# వైఎస్సార్సీ రౌడీల బారి నుంచి రక్షణ కల్పించండి

## మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ



**మంగళగిరి,ఆగస్టు 21,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక విద ్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు బుధవారం విన్నపాలు వెల్లువెత్తాయి. ఉండ వల్లిలోని నివాసంలో 29వ రోజు "ప్రజా దర్బార్"కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలను విన్నవించారు. వృదా ్ధప్య, వితంతు, దివ్యాంగ పెన ్షన్ అందించాలని వైద్యానికి ఆర్థికసాయం చేయాలని, భూకబ్జాదారులను తరమివేయాలని, సొంతింటి కల నెరవేర్చాలని, విద్య, ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారా లో కేష్ నారా లోకేష్ ను కలసి విజ్ఞప్తిచేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచా ్చరు. మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విన్నపాలు. వైసీపీ రౌడీలు గొంతుపై కత్తిపెట్టి ఇంటిని, పొలాన్ని కబ్జా చేశారు. వైసీపీ రౌడీలు తన గొంతుపై కత్తిపెట్టి ఇంటిని, పొలాన్ని కబ్జా చేశారని గుంటూరు జిల్లా తెనాలి కి చెందిన రిటైర్డ్ రైల్వే డ్రైవర్ పిల్లి అబ్రహాం, కుమార్తె పిల్లి సుధారాణి మంత్రి నారా లోకేష్‌ను కలసి ఫిర్యాదు చేశారు. వైసీపీ నేత దుగ్గిరాల జెడ్పిటీసీ దాసరి వీరయ్య, అతని అనుచరులైన రౌడీషీటర్, తెనాలి వన్‌టౌన్ వైసీపీ కౌన్సిలర్ గెడ్డేటి నరేంద్ర, గెడ్డేటి బాలయ్య, రౌడీషీటర మహం కాళి, పిల్లి తిరుప తయ్య, మహేష్‌లు కలసి వేధిస్తు న్నారని కన్నీటిపర్యంత మయ్యారు. వృద్ధుడినైన తనపై దాడిచేసి చంపుతామని బెదిరిన్తున్నారని, ఇంటిని ధ్వంసం చేసి బయటకు గెంటేశారని వాపోయారు. దిక్కుతోచని స్థితిలో పోలీసు లకు ఫిర్యాదుచేసినా న్యాయం జరగలేదన్నారు. పలు భూ కబ్జాలు, హత్యలు, సెటిల్ మెంట్ల కేసుల్లో ముదా ్ధయిలైన వైసీపీ రౌడీల బారి నుండి ప్రాణరక్షణ కల్పించి తగినన్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం తొలగించిన వృదా ్ధప్య పెన్షన్‌ను పునరుద్ధ రించాలని తాడేపల్లికి చెందిన నందూరి మురళీమోహన్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగ పెన్షన్ కోసం గత ప్రభుత్వం లో పలుమార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేదని, ఎలాంటి ఆధారం లేని తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని యర్రబాలెంకు చెందిన షేక్ కరిమూన్ కోరారు. అద్దె ఇంట్లో జీవనం సాగించే తమకు ఇంటిస్థలం కేటాయించాలని మంగళగిరి ఏ.పుషా ్పవతి విజ్ఞప్తి చేశారు.

# దాడిరోజు సిసిపుటేజ్ సమర్పించండి - వైఎస్సార్సీ ఆఫీసుకు నోటీసులు అంటించిన పోలీసులు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి రోజు సీసీ పుటేజ్‌ను సమర్పించాలని పోలీసులు వైకాంగ్రెస్‌పార్టీ సెంట్రల్ ఆఫీస్‌కి నోటీసులు అంటించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి ఘటన జరిగిన రోజు వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఎవరెవ్వరు బయల్దేరానే అంశంపై పోలీసులు విచారణ చేపట్టారు. 2021 అక్టోబరు19 నాటికి సీసీ పుటేజ్ సమర్పించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇదే ఘటనకు సంబంధించి వైకాంగ్రెస్‌పార్టీ విజయవాడ తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జీ దేవినేని అవినాష్క పోలీసులు నోటీసులు ఇచ్చారు. గుణదలలోని ఆయన ఇంటి కి అంటించారు. తాము చెప్పిన రోజు విచారణకు రావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే దేవినేని అవినాష్ దుబాయ్ వెళ్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆయనను అడ్డగించి, వెనక్కు పంపారు. పోలీసులు అన్ని ఎయిర్‌పోర్టులకు దేవినేని అవినాష్‌కు సంబంధించి లుక్‌అవుట్ నోటీసులు పంపించారు. టీడీపీ దాడి విషయంలో పలు ప్రముఖులు నిందితులున్నారు. వారంతా ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. హైకోర్టు వారిని తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. అయితే వీరంతా ముందస్తు బెయిల్ పిటిషన్లు హైకోర్టు విచారణ పరిధిలో ఉన్నాయి.

# రూ.3,63 కోట్లతో ఎగ్ పఫ్‌లు తిన్నారని తప్పుడు పోస్టులు పెట్టారు: పేర్ని నాని

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ సీఎంగా చేసిన మంచిని కూటమి ప్రభుత్వం చూడలేకపోతోందని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఇవాళ ఏపీలోని తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల బాగోగులు వదిలేసి జగన్ పై అబాండాలు వేస్తున్నారని చెప్పారు. రూ 3.63 కోట్లతో ఎగ్ పఫ్‌లు తిన్నారని తప్పుడు పోస్టులు పెట్టారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు చంద్రబాబు నాయుడి కూటమి చేతిలో ఉందని, జీఏడీ డిపార్ట్మెంట్ పేరు పెట్టి ఆ పోస్టులు పెట్టించాలని పేర్ని నాని అన్నారు. చంద్రబాబు కు చిత్తశుద్ధి ఉంటే ఆ లెక్కలు బయటపెట్టాలని జీఏడీ చంద్రబాబు చేతిలో ఉందిగా అని చెప్పారు. జగన్ గవర్నమెంట్లో అలాంటి తప్పుడు పనులు చేయలేదని చంద్రబాబు హయాంలో బల్లులు, బొద్దింకలు ఎలుకలను పట్టుకునేందుకు కోట్లరూపాయలు చెల్లించారని ఆ ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదేనని అన్నారు.

# ఎమ్మెల్సీగా బొత్సతో ప్రమాణం చేయించిన కౌన్సిల్ చైర్మన్ మోషేన్‌రాజు



**సచివాలయం,ఆగస్టు 21,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా ఇటీవల ఎన్నికైన మాజీమం త్రి బొత్స సత్యనారాయణచే బుధవారం రాష్ట్ర శాసన మండలి అధ్యక్షుడు కొయ్యే మోషేన్‌రాజు ఆయన చాంబర్‌లో బొత్స తో ఎమ్మెల్సీ గా ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, సంయుక్త కార్యదర్శి ఎం. విజయరాజు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## భారత్ బంద్ పిలుపుతో తిరుపతిలో భారీ భద్రత

### - నగరంలో పూర్తిగా పోలీసు పికెట్లు

**తిరుపతి,ఆగస్ట్ 21ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణకు నిరసనగా భారత్‌బంద్‌కు ఆ వర్గాల నేతలు పిలుపునివ్వడంతో పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం తిరుపతిలో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లుచేశారు. ఇక్కడకు దేశం నలుమూలల నుండి వచ్చే యాత్రికులు, నగరవాసులు, ఇతర ప్రాంతాలవాళ్లకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పర్యవేక్షణలో ఈస్ట్ డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, ఈస్ట్ సిఐ మహేశ్వర్‌రెడ్డి, అలిపిరి సిఐ రామ్‌కిశోర్, వెస్ట్ సిఐ పి.రామకృష్ణ తమతమ పరిధిలో గట్టి భద్రత ఏర్పాట్లుచేశారు.

ఉదయం నుండి రాత్రి వరకు ప్రధానంగా ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్, టిటిడి వసతిసముదాయాలు, నగరంలోకి ప్రవేశించే అన్ని ముఖ్య కూడళ్ల వద్ద పోలీసు పికెట్లు ఏర్పాటుచేశారు. గట్టి నిఘాలో రవాణాసౌకర్యం, ఇతర వ్యాపారకేంద్రాలు యధావిధిగా నడిచాయి. పూర్తిస్థాయిలో పోలీసులతో నిఘా ఉంచడంతో తిరుపతిలో ప్రశాంతవాతావరణం నెలకొంది.

## పుట్టినరోజుకు తిరుమలలో సినీనటుడు చిరంజీవి



**తిరుమల,ఆగస్ట్ 21ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటుడు, మాజీకేంద్రమంత్రి పద్మవిభూషణ్ చిరంజీవి తన పుట్టినరోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత జరుపుకునేందుకు బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలోని అతిధిగృహం వద్దకు కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. సినీనటుడు కావడంతో ఆయనను చూసేందుకు అభిమానులు పెద్దసంఖ్యలో తిరుమలకు వచ్చారు. అతిధదిగృహం పరిసరాల్లో గట్టి భద్రత కల్పించారు. కాగా గురువారం వేకువజామున స్వామివారి సుప్రభాతసేవలో చిరంజీవి కుటుంబం దర్శించుకోనుంది.

## తిరుమల పుణ్యక్షేత్రంలో అపవిత్రం !

### - వాహనమండపం వద్ద గుట్టలుగా పాదరక్షలు



**తిరుమల,ఆగస్ట్ 21ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను మరింతగా పరిరక్షించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటున్నా ఆచరణలో అమలుకావడం లేదు. సాధారణంగా తిరుమల పవిత్రతను భక్తులు కూడా కాపాడుతారు. అయితే ఇక్కడ ఉన్న పరిస్థితుల్లో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తరలివస్తున్న లక్షమందిభక్తులకు పైగా ధరిస్తున్న పాదరక్షలు ఇబ్బడిముబ్బడిగా ఆలయం ఎదురుగా వాహన మండపం సమీపంలో, ఆస్థానమండపం వద్ద, బేడి ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో ,వాహనమండపం, తూర్పుగేట్ వద్ద పాదరక్షలు వదలిపెట్టేయడం నిజంగా ఆలయ పవిత్రతకు భంగం కలిగించే విషయంగా మారింది. తిరుమలపుణ్యక్షేత్ర మహిమను, పవిత్రతను మరింత పెంపొందించే దిశగా కూడా తీసుకున్న నిబంధనల్లో ఆలయ మాఢవీధుల్లో పూర్తిగా పాదరక్షలు ధరించడం నిషేధించారు. ఈ నిబంధనలు పక్కగా అమలవుతున్నాయి. భక్తులు కూడా ఆలయం ముందు గొల్లమండపం ప్రాంతం, మాఢవీధుల్లో, చివరకు లడ్డూప్రసాదాల వితరణశాల, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, కల్యాణకట్ట తదితర ప్రాంతాల్లో పాదరక్షలు ధరించడం నిషేధించారు. ఇది కొంతవరకు దశాబ్దాల తరబడి అమలవుతోంది. అయితే తిరుమలకు వస్తున్న భక్తులు తమతమ దర్శనం సమయం, క్యూకాంప్లెక్స్‌లలోకి త్వరగా ప్రవేశించే సమయాల్లో ,భక్తుల రద్దీ పెరిగినపుడు అదనపు క్యూలైన్లు అమలైతే ప్రవేశమార్గాల ప్రాంతాల్లో భక్తులు తమ పాదరక్షలు వదలిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఇలా ఎక్కడబడితే అక్కడ పాదరక్షలు వదలివెళ్ళడం ఇతర భక్తులకేగాక పవిత్రంగా వెంకన్న సేవలో తరిస్తున్న టిటిడి ఉద్యోగులు, చివరకు శ్రీవారిసేవకులు కొంత ఇబ్బందిపడుతున్నారు. మనోభావాలు దెబ్బతినేలా పాదరక్షలు ఎక్కడబడితే అక్కడ వదలిపెట్టేయడంతో ఇదో సమస్య ఎదురవుతోంది. గతంలో తిరుమలలో 11చోట్ల తాత్కాలిక పాదరక్షల స్టాండ్‌లు ఏర్పాటుచేశారు. వీటిపర్యవేక్షణ విజిలెన్స్ సిబ్బంది, శ్రీవారిసేవకులు చూసేవారు. అయితే ఈ వ్యవస్థ చక్కగా పనిచేస్తున్నా పర్యవేక్షణ, ఆదరణ కొరవడటంతో విఫలమైంది. మళ్ళీ ఇప్పుడు పాదరక్షలు ఎక్కడబడితే అక్కడ అపవిత్రంగా వదలిపెట్టేస్తున్నారు. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావున ఇలా అపవిత్రతకు చెక్‌పెట్టడానికి తిరుమలలో ఉచిత పాదరక్షల స్టాండ్‌లు మరిన్ని ఏర్పాటుచేయాలని, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

## భక్తుల ఆరోగ్యభద్రత టిటిడి ప్రధమ కర్తవ్యం

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్ట్ 21ప్రభాతవార్త ప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు సరసమైన ధరలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడం టిటిడి ప్రధమకర్తవ్యమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. భక్తుల ఆరోగ్యభద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి ఆరోగ్యవిభాగం, ఆహారభద్రత విభాగాలతో కలసి తిరుమలలోని హోటళ్ళ నిర్వాహకులకు, యజమానులకు శ్రీవారిసేవాసదన్‌లో బుధవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఇఒ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ తిరుమలలోని హోటళ్ళు అన్ని రకాల తినుబండారాలను ఆహారభద్రత విభాగం నిర్ధేశించిన ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల ఆరోగ్యభద్రత దృష్టిలో ఉంచుకుని పుడ్‌సేఫ్టీ ప్రమాణాల ప్రకారం హోటళ్ళను నిర్వహించాలన్నారు. హోటళ్ళలో పరిశుభ్రత పాటించాలన్నారు. న్యూఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఎఐ సర్టిఫైడ్ శిక్షకుడు సిహెచ్ ఆంజనేయులు మాట్లాడుతూ ఫుడ్‌సేఫ్టీ మేనేజ్‌మెంట్ విధానంలో అన్ని హోటళ్ళు ,ఫాస్ట్‌పుడ్ కేంద్రాలలో తినుబండారాలలో అనుసరించాల్సిన పరిశుభ్రత, పారిశుధ్య పద్దతులు, ఆహారం చెడిపోవడం వల్ల కలిగే వృధా వంటి వాటి గురించి వివరించారు.

వార్త

కోపాన్ని జయించలేనివాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.

-ఇ.గిబ్బన్

# జ్వరాల విషవలయం

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపు మేరలో కన్పించడం లేదు. నేటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మరోకపక్క అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలుపెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లపైనే ఖర్చుపెడుతున్నారు. మందుల్లో నాసిరకం, నకిలీవికూడా జనారోగ్యాన్ని పతానంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల గత రెండు, మూడు నెలలుగా విషజ్వరాలు విజృంభించిపోయాయి. నిన్న ఇరవైనాలుగు గంటల్లో తెలంగాణ రాష్ట్రంలో డెంగ్యూతో ఐదుగురు మరణించారు. అందులోఇద్దరు ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు కూడా ఉన్నారు. వైరల్ జ్వరాలతో తెలుగు రాష్ట్రాలు వణికిపోతున్నాయి. ముఖ్యంగా డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా కేసులు ఇబ్బడిముబ్బడిగా నమోదవుతున్నాయి. ప్రభుత్వ ఆస్ప్రతులే కాదు ప్రైవేట్ ఆస్ప్రతులన్నీ కిటకిటలాడిపోతున్నాయి. ప్రధానంగా ఆగస్టు మొదటివారం నుంచి కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇందుకు కారణం వాతావరణ పరిస్థితులేనని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే మరోకవైపు కుంభవృష్టిగా వానలు కురుస్తున్నాయి. దీంతో జలుబు, దగ్గు, శ్వాససంబంధిత వ్యాధులతోపాటు రకరకాల జ్వరాలు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా అధికారిక లెక్కల ప్రకారమే ఈ యేడాది ఇప్పటివరకు నాలుగువేల నాలుగువందల కేసులు నమోదయ్యాయి. ఇవి ప్రభుత్వ రికార్డుల్లో కెక్కిన లెక్కలే. ఎన్నో కేసులు ప్రభుత్వ దృష్టికి రావడం లేదు. అనధికారికంగా లెక్కలు చూస్తే దాదాపు ఇరవైవేల మందికిపైగా ఒక డెంగ్యూ బారినపడి ఉంటారని అయితే ఇతర కారణాలు చూపిస్తూ డెంగ్యూ బాధితుల సంఖ్యను తగ్గిస్తున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. ప్రభుత్వ ఆస్ప్రతుల్లో ఔట్‌పేషంట్లు విపరీతంగా పెరిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తుంది. డెంగ్యూతోపాటు జపనీస్ ఎన్ సెఫలైటిస్ లక్షణలు ఉంటున్నాయని వైద్యులు చెప్తున్నారు. రోగనిర్ధారణ పరీక్షలు కూడా ఒక మిధ్యగా మారింది. దీంతో జబ్బు గురించి ప్రాణం మీదకు వచ్చేంతవరకు తెలియడం లేదు. ఇక మందులు నాసిరకం, నకిలీవి ప్రజారోగ్యానికి చేటు తెస్తున్నాయి. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడంవల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఇలా నకిలీ మందులు వాడడంతో ఎందరి ప్రాణాలో గాలిలో కలిసిపోయాయి. ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో గతంలో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి మొదలు దిగువస్థాయివరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తననివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా?ఉపయోగించిన మందులు కారణమా? అర్థం కాక వైద్యులు మళ్లీమళ్లీ రోగనిర్ధారణ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో ప్రజారోగ్యంపై ప్రయోగాలు చేస్తున్నారు. దీనివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్ట ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇటీవల దేశంలో విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. డెంగ్యూ ప్రబలిపోవడం కొందరు ప్రాణాలను హరిస్తుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభై కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని, అందులో నలభైవేల మందికిపైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ప్రధానంగా ఆసియా ఖండంలోనే ఇది బాగా విస్తరిస్తున్నది. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఇలాగే ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూవ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు. వ్యాధి ముదిరి ప్రాణాలకు ముప్పుతెస్తున్నది. నిన్న డెంగ్యూతో మరణించిన ఐదుగురి పరిస్థితి అదే. ప్రారంభంలో స్థానిక వైద్యునితో చూపించుకొని మాములు జ్వరానికి ఇచ్చిన మందులు ఇవ్వడంతో వ్యాధి కాస్త ముదిరి ప్రాణాపాయ స్థితిలో పెద్ద ఆస్ప్రతికి తీసుకువచ్చినా ఫలితం లేకుండాపోయింది. అంతేకాదు ముఖ్యంగా డెంగ్యూవ్యాధి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా లేకపోవడంతో దీని విజృంభణను అడ్డుకోలేకపోతున్నారు. మరొకపక్క మంకీఫాక్స్ పొరుగునున్న పాకిస్థాన్‌కు చేరుకోవడం భారత్‌లో ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. రాబోయేరోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితి ఎదుర్కోబోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాల పాఠాలను నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమయాత్తం కావాలి.

# విశ్వసనీయతే ప్రజాస్వామ్యానికి గీటురాయి!

**ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ న్యాయపాలన. రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలను సివిల్ అయినా నేర సంబంధితమైనా, అతిక్రమించకుండా రాజ్యాంగంలోని వ్యవస్థలు గౌరవిస్తూ అమలు పర్చినప్పుడే రాజ్యాంగం పట్ల ప్రభుత్వం పట్ల, వ్యవస్థల పట్ల గౌరవంతోపాటు విశ్వసనీయత పెరుగుతుంది. ప్రతి పౌరుడూ దృఢంగా ఆ మూల సిద్ధాంతాన్ని నమ్మినప్పుడే రాజకీయ పార్టీలు సక్రమంగా న్యాయ సమ్మతంగా మనగలుగుతాయి. అధికార పక్షం, ప్రతిపక్షం, ప్రజాస్వామ్యంలో ఉండక తప్పదు. ఏ ఒక్కటి లేకపోయినా, కుంటుపడినా ప్రజాస్వామ్య పాలన కృంగిపోతుంది. ప్రజలు చట్టాలను గౌరవించకుండా, అమలు చేసే క్రమంలో అడ్డుపడి అరాచకానికి కారణం అవుతారు. అలాంటి పరిస్థితులు మనదేశంలో ప్రభుత్వాలూ, న్యాయవ్యవస్థ పాలనా ఇన్నాళ్ల నుంచీ రాకుండా పాలనను సక్రమంగా ఉంచటం చేతనే మనదేశంలోని ప్రజాస్వామ్యం అన్ని దేశాలూ మెచ్చే విధంగా పరిఢవిల్లుతున్నది.**



రావులపాటి సీతారాంరావు

రాష్ట్రాల గవర్నర్లు తమ పరిధులు దాటి వ్యవహరించడంఎంత వరకు వారి గౌరవ పదవికి శోభను సమకూరుస్తుందో వారే నిర్ణయించుకోవాలి! ఈ మధ్యకాలంలో గవర్నర్ల పాత్రను గురించి విస్తృతంగా చర్చించడం అందరికీ తెలిసిన విషయమే. సరికొత్త ఘటన గవర్నర్ విషయంలో వెలుగులోకి వచ్చింది. ఎవరు ఎంత వరకు కరెక్టు అన్నది చర్చ కాదు. ఎందుకు తరుచూ ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయన్నదే చర్చాంశంగా మారింది. గౌరవ ప్రదమైన పదవి లీగల్ లిటిగేషనుకు ఎందుకు దారి తీయాలి? న్యాయపరిధిలో అలాంటి అవకాశం పరిమితిని మించి ఉండనప్పుడు, ఎందుకు ఆ పదవిలోవున్న వారు స్వయంగా తీసుకున్న నిర్ణయం వల్లనో, తమను ఆ పదవిలో నియమించిన వారు చెప్పటం వల్లనో చేస్తున్నారు అనే విమర్శలను ఎందుకు మూటకట్టుకోవాలి? కేంద్రానికి రాష్ట్రపతి ఎలాంటి వారో, రాష్ట్రానికి గవర్నర్ అలాంటివారు. అన్నీ వారి పేరు మీదనే జరుగుతాయి. కానీ నిర్ణయాలు వారు తీసుకున్నవి కావు. కేంద్రంలో రాష్ట్రంలో, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, వారి వారి కేబినెట్లు తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రపతి, గవర్నర్ పేర్ల మీద వస్తాయి. ఫెడరల్ రాజ్యాంగంలో బ్రిటిష్ వారి పార్లమెంటరీ నమూనాను కూడా మనం తీసుకొని రాజ్యాంగాన్ని నిర్మించుకున్నప్పుడు, మన ప్రజాస్వామ్య పద్ధతులకు అనుకూలంగా ఉంటుందని అవలంబిస్తున్నాం అంతే! అంతకుమించి గవర్నర్ కానీ, రాష్ట్రపతి కానీ స్వతంత్ర ప్రతిపత్తితో చాలావరకు వ్యవహరించే అవకాశమే లేనప్పుడు ఎందుకు ఆ విధంగా జరుగుతున్నది. కేంద్రంలో రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు గవర్నర్ పరిమితులను మించి వ్యవహరించిన దాఖలాలు లేవు. పార్టీలు వేరుగా ఉన్నప్పుడే కేంద్రంలోని ప్రభుత్వం చెప్పినట్లు చేయక తప్పదనే ధోరణి రాజ్యాంగ వ్యవస్థ అయిన గవర్నర్ వ్యవస్థ కనపరుస్తున్నది. ఒక విధంగా ప్రజాస్వామ్యానికి అనుగుణంగా ఉందా అని ఆలోచించక తప్పదు. ప్రజాస్వామ్యం అలాంటి పరిస్థితులలో మనగలగటం కష్టం. రాజ్యాంగ వ్యవస్థలు అందుకే ఈ చిక్కుముడి విప్పుకోవాల్సిన అగత్యం ఏర్పడుతున్నది. ఈ వ్యవహారాలలో న్యాయస్థానాలు జోక్యానికి ఇబ్బంది పడవచ్చు. కర్ణాటక రాష్ట్రంలో గవర్నర్‌కు ముఖ్యమంత్రికి మధ్య వివాదాస్పద సమస్య తలెత్తింది. అందువల్లే మళ్లీ ఈ సమస్య వెలుగులోకి వచ్చి చర్చకు దారితీసింది. కర్ణాటక గవర్నర్ తావార్ చంద్ గెహ్లాట్ ఒక ప్రైవేట్ వ్యక్తి వేసిన పిటిషన్‌ను స్వీకరించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీద ఉన్న అవినీతి ఆరోపణల కేసును తిరగదోడటానికి, దర్యాప్తునకు, ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వటంతో రాజకీయ న్యాయ పరమైన ప్రశ్నలు మళ్లీ తలెత్తాయి. సి.యంను, గవర్నర్, ప్రాసిక్యూట్ చేయడానికి సాంక్షనింగ్ అథార్టీగా తన 'రోల్'ను ఉపయోగించవచ్చా, అది రాజ్యాంగం అనుమతినిస్తుందా అన్నదే ప్రశ్నగా ఉత్పన్నమవుతున్నది. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ సలహాకు వ్యతిరేకంగా అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి మీద చర్యలు ఉపక్రమించటం ఎంతవరకు సమంజసం అన్నదే న్యాయపండితులు విశ్లేషిస్తున్నారు. రాజకీయంగా రెండు రాజ్యాంగ వ్యవస్థల మధ్య చిచ్చు రేపే విధంగా గవర్నర్ ఈ విధంగా వ్యవహరించటం ప్రజాస్వామ్యంలో తగునా అన్నది కూడా ఆలోచనకు తావిస్తు



న్నది. ఈ మధ్యన గవర్నర్, ముఖ్యమంత్రుల మధ్య కేంద్రంతో సఖ్యత లేనప్పుడు తరచూ ఇలాంటి సమస్యలే ఎదురవుతూ ప్రజలను తికమకకు గురి చేస్తున్నాయి. కోర్టుకు వెళ్లిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తన అఫిడవిట్‌లో గవర్నర్ ఆర్డర్‌ను ఛాలెంజి చేస్తూ గవర్నర్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ సలహా ప్రకారం సాంక్షన్ రాజ్యాంగం ప్రకారం తిరస్కరించాలని పేర్కొన్నారు. అయితే కొన్ని జ్యుడిషియల్ ప్రిసిడెంట్స్ ప్రకారం కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్‌కు సలహా ఇచ్చినా, సరిగ్గా విషయావగాహన లేకపోయినా, బైయాస్‌తో సలహా ఇచ్చినా గవర్నర్ సొంతంగా నిర్ణయం తీసుకోవచ్చు. రాజకీయాల వల్ల గవర్నర్ సెలెక్టివ్‌గా నిర్ణయం తీసుకుంటున్నట్లు జరుగుతున్న సంఘటనలు తెలుపుతున్నాయన్న భావన కూడా ఉంది. ప్రతిపక్షాలు సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిందేనని పట్టుబడుతున్న ఈ సందర్భంలో కర్ణాటక హైకోర్టు ట్రయల్ కోర్టును తాము సిద్ధరామయ్య ఛాలెంజి చేసిన ఆర్డర్ పూర్వాపరాలు వినేంతవరకూ ఏ చర్యా తీసుకోవద్దని కోరింది. అసలు విషయానికి వస్తే మైసూర్ డెవలప్‌మెంట్ అథార్టీ తలపెట్టిన లాండ్ యక్విజిషన్‌లో భూమిని కోల్పోయిన ల్యాండ్ ఓనర్లకు సైట్లను అలాట్ చేసిన విషయంలో అవినీతి ఆరోపణలు నిజామా లేదా అన్నది ప్రస్తుతం పూర్తి దర్యాప్తులో తేలాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జ్యుడిషియల్ ఎంక్వైరీ ఇప్పటికే ఆదేశించింది. ఆ చర్య సరిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. కానీ గవర్నర్ ఆ చర్య సరిపోదని భావిస్తున్నారు. అక్కడ తేడా రావటంతో న్యాయపరిధిలోకి సమస్య వచ్చింది. ముఖ్యమంత్రి భార్యకు కొంత భూమిని, ఆమెకు నష్ట పరిహారంగా అంటే తన భూమిని భూసేకరణలో ఇచ్చినందుకుగాను ఇవ్వటం జరిగింది. అయితే ఆమె ఇచ్చిన దానికంటే అప్పటి ప్రభుత్వం తక్కువగానే సైట్ల రూపంలో ఇచ్చింది. అయితే ఇది ఏవిధంగా సిద్ధరామయ్య చట్టాన్ని అతిక్రమించినట్లవుతుందో తేలాల్సి ఉంది. సిద్ధరామయ్య తనకు ఈ భూమి విషయంలో ప్రమేయం లేదని, ఆ సైట్లు బిజెపి ప్రభుత్వం ఉన్నప్పుడే ఇచ్చినవని వాదిస్తున్నారు. ఇంతకు పూర్వం కూడా ప్రైవేట్ వ్యక్తులు పబ్లిక్ సర్వెంట్స్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి పొందారు. కాని 2018 తర్వాత పి.సి.యాక్ట్ ఎమెండ్ చేసి సెక్షన్ 17ఎను చేర్చటం వల్ల ఇలాంటి అనుమతులు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి ప్రతిబంధకాలు ఉన్నవని సి.యం తరపు వారి వాదన. ఈ సవరణ వల్ల పోలీసుల జోక్యానికి కొన్ని పరిమితులు ఉన్నాయని కూడా చట్టం చెప్తున్నది. అవినీతి పేరు మీద రాజకీయ నాయకులను ఏదో విధంగా కేసుల పేరుతో రాజకీయంగా దెబ్బతీయాలనే ఆలోచన ఈ మధ్యకాలంలో ప్రభుత్వాలు ఆచరణలో పెడుతున్నాయన్న అపవాదుఉంది. ఈ కేసు ఆ పరిధిలో రాకపోవచ్చు. నిజనిజాల నిర్ధారణ కేసు కోర్టు పరిధిలో ఉండటం చేత ఎలాంటి విశ్లేషణలు అయినా అప్రస్తుతం. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి ముఖ్యమంత్రి విషయంలో కూడా స్కిల్ కేసు పేరిట 17ఎ నిబంధన పాటించకుండా ప్రాసిక్యూషన్‌కు పోలీసులు సిద్ధమయ్యారన్న వార్త ప్రముఖంగా ఎన్నికల ముందు వినిపించింది. ఏ క్రిమినల్ చర్య అయినా స్వతంత్రంగా, నిబద్ధతతో చట్టప్రకారం వ్యక్తుల మీద గానీ, రాజకీయ నాయకుల మీద గాని తీసుకున్నప్పుడే ప్రజలు గౌరవిస్తారు. ప్రభుత్వాల చర్యలను సమర్థిస్తారు. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ న్యాయపాలన. రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలను సివిల్ అయినా నేర సంబంధితమైనా, అతిక్రమించకుండా రాజ్యాంగంలోని వ్యవస్థలు గౌరవిస్తూ అమలు పర్చినప్పుడే రాజ్యాంగం పట్ల ప్రభుత్వం పట్ల, వ్యవస్థల పట్ల గౌరవంతోపాటు విశ్వసనీయత పెరుగుతుంది. ప్రతి పౌరుడూ దృఢంగా ఆ మూల సిద్ధాంతాన్ని నమ్మినప్పుడే రాజకీయ పార్టీలు సక్రమంగా న్యాయ సమ్మతంగా మనగలుగుతాయి. అధికార పక్షం, ప్రతిపక్షం, ప్రజాస్వామ్యంలో ఉండక తప్పదు. ఏ ఒక్కటి లేకపోయినా, కుంటుపడినా ప్రజాస్వామ్య పాలన కృంగిపోతుంది. ప్రజలు చట్టాలను గౌరవించకుండా, అమలు చేసే క్రమంలో అడ్డుపడి అరాచకానికి కారణం అవుతారు. అలాంటి పరిస్థితులు మనదేశంలో ప్రభుత్వాలూ, న్యాయవ్యవస్థ పాలనా ఇన్నాళ్ల నుంచీ రాకుండా పాలనను సక్రమంగా ఉంచటం చేతనే మనదేశంలోని ప్రజాస్వామ్యం అన్ని దేశాలూ మెచ్చే విధంగా పరిఢవిల్లుతున్నది. ●



శారీరక సౌందర్యం ఎంత ఉన్నా, హృదయ సౌందర్యం లేకపోతే అదంతా దండుగే.

స్వామి వివేకానందుడు



విధుల నిర్వహణ మార్గమే పేరు ప్రతిష్టల సంపాదనకు దారితీస్తుంది.

రవీంద్రనాథ్ ఠాగూర్

# ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాష

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని చెప్పవచ్చు. ఎక్కడా నిబంధనల ప్రకారం వీటి వినియోగం జరగడం లేదు. ప్రభుత్వం చేసిన చట్టం కాగితాలకే పరిమితమైపోయిందని కూడా చెప్పవచ్చును. అప్పుడప్పుడు ఈనిషేధ చట్టాన్ని గుర్తు చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నామ్కే వాస్తేగా తోపుడు బండ్లపై పూలు, పండ్లు, మిఠాయి, చిల్లర అంగళ్లు లాంటి చిన్నచిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూఉన్నారు. వీరిలో కూడా అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్పత్తి చేస్తున్న కంపెనీలను వదిలేసి చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉండడం వల్ల అధికారులకు వ్యాపారులకు మధ్య వాగ్వివాదాలు జరుగుతున్నాయి. ఉత్పత్తి పరిశ్రమలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారనే విషయం బహిరంగ రహస్యంగా మారింది. ప్రారంభంలో అధికారులు నానా హంగామా సృష్టించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు వెంటేసుకుని ప్రతి ప్లాస్టిక్ దుకాణాన్ని వ్యాపార సంస్థలు తనిఖీలు చేశారు. నిబంధనలు అతిక్రమించిన అందరికీ నోటీసులు ఇచ్చారు. ఈ కోవలో పెద్ద పెద్ద ఫైవ్‌స్టార్ హోటళ్లు కూడా ఉన్నాయి. 20 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ ఉత్పత్తులను అధికారులు స్వాధీనం చేసుకునేవారు. పలువురికి భారీగా పెనాల్టీలు వేశారు. కేసులు బుక్ చేశారు. దీంతో కొద్ది రోజులు ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గింది. పరిస్థితిలో మార్పు వస్తుందనుకున్న తరుణంలో అధికారుల ప్లాస్టిక్ పరిశ్రమలు ఉండడం వల్ల పరిస్థితి మళ్లీ మొదటికి రావడం గమనార్హం. నగరాల్లో రోజురోజుకు వీటి వాడకం పెరిగి పోతున్నది. కొన్ని కంపెనీలు 20 మైక్రాన్లని ముద్రించి లోపల నాసిరకం కవర్లను పెడుతున్నారు. ఇదంతా అధి



కారులకు తెలియకుండా జరుగుతున్నాయంటే నమ్మశక్యం కానేరదు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల తయారీలో టాక్సిక్ రసాయనాలు వాడతారు. ప్రొఫ్‌లైన్, పెనాల్, ఏథిలైన్, పాలిస్ట్రీన్, బెంజిన్ తదితర రసాయనాలు ప్రధా నంగా వాడతారు. వీటికి కుళ్లిపోయే స్వభావం ఉండదు. ఇవి పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తాయి. పూడ్చేస్తే భూమిపై ప్రభావం చూపిస్తాయి. డ్రైనేజీకి అడ్డుపడే అవకాశం ఉంది. వర్షం వస్తే చెరువులు, నదులు చేరిజల కాలుష్యానికి దారితీస్తాయి. పాలిథిన్ కవర్లను కాలిస్తే విష వాయువులు వెలువడి వాయుకాలుష్యాన్ని రేపుతాయి. వీటి వాడకం వల్ల జలవాయు, భూమి, అడవులు తదితర సహజ వనరులపై ప్రభావం చూపి పర్యావరణాన్ని దెబ్బతీస్తుంది. ఇది మానవుని మనుగడకే ప్రమాదం. పాలు, నూనె, ఉప్పు, తదితర ఆహార పదార్థాలను వీటిలో ప్యాక్ చేస్తే ఆరోగ్యం దెబ్బతింటుంది. కేన్సర్ లాంటి వ్యాధులు వీటి వాడకం ద్వారా వస్తాయని, ఇవి హానికరమని పర్యావరణ శాస్త్రవేత్తలు, స్వచ్ఛందసంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నది. గతంలో ప్రజలు గుడ్డ సంచుల్ని వాడేవారు. వాటి స్థానంలో పాలిథిన్ కవర్స్ అందుబాటులోకి వచ్చాయి. దీనికి కారణం వీటి తయారీకి తక్కువ అవుతుంది. చౌకగా తయారవడంతో వీటిని మంచి వ్యాపార వస్తువుగా వ్యాపారవేత్తలు మలుచు కున్నారు. వారికి కావలసింది లాభాలు. ప్రజలు, పర్యావరణం ఏమైపోయినా వారికి అవసరంలేదు. దీనికి పరిష్కారం ఈ విష యంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి. దాడులు విరివిరిగా చేసి పూర్తి వాడకాన్ని నిషేధించాలి. పర్యావరణం పై అవగా హన సదస్సులు నిర్వహించాలి. ప్లేట్లు, గ్లాసులు వ్యర్థ పదార్థాలు గుట్టలు గుట్టలుగా వదిలేయడం కూడా మనం గమనిస్తున్నాం. వీటిని అదుపు చేయాలి. వాటి వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంపొందించాలి. ●

# ప్రజావాక్కు



## ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలి

**తెలంగాణ** తల్లి విగ్రహంపై కెటిఆర్ రేవంత్‌రెడ్డికి మధ్య తీవ్ర రాద్ధాంతం జరుగుతుంది. తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాలని భారాసాగతంలో కొంతస్థలం కేటాయించినది. ఇప్పుడు ప్రభుత్వం మారడం వల్ల అభిప్రాయం కూడా మారింది. అదే స్థానంలో కాంగ్రెస్ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దాన్ని కెటిఆర్ తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలా చేస్తే తాము అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విమానాశ్రయ పేరును మార్చేస్తామని కెటిఆర్ ప్రకటించారు. ఇద్దరు వారివారి సెంటిమెంట్ల పట్ల అహంకార ధోరణిలో ఉన్నారు. ఇది ముమ్మాటికీ సరైన పద్ధతి కాదు. దీనిపై ప్రజాభిప్రాయాన్ని కూడా తీసుకోవాలి. లేదా అటు తెలంగాణా తల్లి విగ్రహాన్ని, రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కూడా పెట్టాలి. దీని వల్ల ఇరువురి ఆశయాలు అహంకారాలు చల్లారుతాయి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

అనేక గ్రామాల్లో రోడ్లు గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాల బారినపడే విధంగాఉన్నాయి. గ్రామాల నుండి మండల కేంద్రాలకు వెళ్లేదారులు కూడా గుంతల మయంగా తయారయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ రోడ్లలో ప్రయాణించేవారికి ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఉద్యోగులు, గ్రామ ప్రజలు నిత్యం అనేక పనుల కోసం రోజూ ఈరోడ్లపై ప్రయాణించాల్సి ఉంటుంది. గ్రామీణ రోడ్లను వెంటనే బాగుచేయాలి లేదా ప్యాచ్ వర్క్ చేయాలి.

-టి. యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## రాష్ట్రానికి న్యాయం చేయాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రానికి విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అన్నీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలి. ప్రత్యేకహోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధాని నిర్మాణం, రెవెన్యూలోటు భర్తీ రాయితీలు, విశాఖ రైల్వేజోన్, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసిఎపిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైఉంది. హామీలు అన్నీ అమలయ్యేలా ఎంపిలు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

-బి. నరేష్, వానపల్లి

## కలుషిత నీటిని అరికట్టాలి

**డ్రైనేజీలో** నీరు పెద్ద పెద్ద ఫ్యాక్టరీలలో నుంచి వచ్చే వ్యర్థాలు వర్షపునీటితో చెరువులు, కుంటలు, నదులలో కలవడం ద్వారా ఆ నీటిని తాగిన పశువులు, పక్షులు మృత్యువాతపడుతున్నాయి. అనేకసార్లు పట్టణ ప్రాంతాల్లో పండించే కూరగాయలు కలుషిత నీటితో పండిస్తున్నారని న్యూస్ పేపర్, టీవీల్లో వచ్చిన సందర్భాలు చూశాం. రంగారెడ్డి హైదరాబాద్ ప్రాంతాలకు గండిపేట, హిమాయత్‌నగర్ చెరువులలో ఉన్న నీటిని శుద్ధి చేసి అందిస్తున్నారు. ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## ఆగిపోయిన పింఛన్ల మాటేమిటి?

**ఆంధ్రప్రదేశ్‌లో** ఏడువేల పింఛను ఇవ్వడం అపూర్వం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున చేయలేదు. ప్రభుత్వం అర్హులైన అందరికీ పింఛన్ అందిస్తోంది. బాగానే ఉంది. మరి పింఛన్ అర్హతఉండి గతంలో కొన్ని నెలలపాటు తీసుకోకపోయిన వారి పింఛన్ ఆగిపోయింది. అటువంటి వారికి ఏ నిబంధన లేకుండా పునరుద్ధరించాలి. చాలా మంది అనారోగ్యంతో, లేకపోతే ఊర్లో ఉండకపోవడంతో వారి పింఛన్లు బ్లాక్ అయ్యాయి. ఇది చాలా బాధాకరమైన విషయం. పింఛన్ ఐడి ఉన్న వాళ్లను అర్హులుగా చేయాలి. పింఛన్లను వెంటనే ఇవ్వాలి.

- కె. ఎల్లారెడ్డి, తాడిపత్రి

## ధరలు తగ్గించాలి

**నిత్యావసర** సరుకులధరలుపెరగడంతో ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు. ఒకపక్క ఇంటిఅద్దెలు, మరోపక్క పిల్లల చదువులు, ఇంకోపక్క అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. వచ్చిన జీతం తమ అవసరాలకు సరిపోక అప్పులపాలవుతున్న పరిస్థితుల్లో జీవనాన్ని సాగించడమే పెద్ద యుద్ధంగా మారిపోయింది. ఇక గ్రామాల్లో ఉపాధి లేక నగరాలకు వలసొచ్చిన వేతన జీవులు అధిక ధరలతో పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గతంలో రేషన్ దుకాణాల్లో కందిపప్పు, వంటనూనె, పంచదార, చింతపండు వంటి సరుకులు అందచేసే వారు కాగా, గత కొన్ని నెలలుగా కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారు. ఇతర సరుకుల ధరలు నానాటికీ నింగిలోకి దూసుకెళ్తుండడంతో ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ధరలను తగ్గించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# రుణమాఫీ కాని రైతుల మాటేమిటి?



సాధం వెంకట్

రుణమాఫీ కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకొని చూసే రైతులకు ప్రభుత్వం ఆశలు రేకెత్తించింది. ఒకే దఫా అని మూడు విడతలుగా మాఫీ చేశా రు. అయినా రైతులు లక్షల్లో మిగిలే ఉండడంతో ప్రభుత్వం తీవ్ర విమర్శ లు ఎదుర్కొంటుంది. గ్రామీణ ప్రాం తాల్లో రుణమాఫీకాని రైతులు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఉన్నా వ్యవసాయ బ్యాంకు అధికారుల సమ న్వయ లోపంవల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు రివ్యూ మీటింగులో ఏర్పడబోయే ఇబ్బందుల గురించి ప్రభుత్వానికి వారు సరైన సూచనలు సలహాలు ఇవ్వకపోవడం వల్ల తప్పిదాలు జరిగినట్లు తెలుస్తోంది. మాఫీకి ముందు అధికారుల కసరత్తు సరిగా జరగలేదని విమర్శలు వస్తున్నాయి. బ్యాంకుల, వ్యవసాయ అధికారుల చుట్టూ రైతులు తిరగలేక విసుగు చెందుతున్నారు. బ్యాంకర్లు తమ వద్ద ఏమీ సమాచారం లేదంటున్నారు. ఏవోలు ఏఈవోలు మేము ఏమీ చేయలేం అని ఒకరిమీద ఒకరు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయంవస్తే తప్ప తమ చేతుల్లో ఏమీ లేదని వ్యవసాయ అధికారులు తేల్చి చెపుతున్నారు. ప్రతిరోజూ రుణమాఫీ అమలు చేస్తామని ప్రభుత్వ ప్రకటనలు వస్తున్నాయి. కానీ అమలు కాలయాపనతో ఆశాజనకంగా లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే బడ్జెట్‌లో రైతులకు ఎక్కువ బడ్జెట్ పెట్టింది నిజం. గత ప్రభుత్వం కంటే విద్య, వ్యవసాయానికి ఎక్కువ కేటా యింపులు చేసినా రుణమాఫీ విధాన నిర్ణయం ఆలస్యం అవ్వడంతో కేటాయింపు విషయం మరుగునపడుతుంది. బ్యాంకు లోన్ ఇచ్చేటప్పుడు ఆధార్ కార్డు తీసుకోలేదని వ్యవసాయ అధికారులు బ్యాంకు వాళ్లను విమర్శిస్తున్నారు. కానీ ఆధార్ కార్డు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తప్ప దేనికి తీసుకోవద్దని సుప్రీంకోర్టు గైడులైన్స్‌లో ఉన్నాయనేవిషయం చాలా మంది అధికారులకు తెలియదు. సిమ్‌కార్డు కొనడానికి కూడా ఆధార్‌ని విచ్చలవిడిగా ఉపయోగించడం దేశ భద్రతకు ముప్పు అని చాలామంది అధికారులకు తెలియదు. కొందరి దగ్గర ఏవోలు అప్లికేషన్లు తీసుకుంటున్నారు. ప్రభు త్వం నుండి విధాన నిర్ణయం వస్తే దాని అమలుపరుస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయం ఆలస్యం కావడంతో



రైతుల్లో గందరగోళం నెలకొంది. అందువల్ల ప్రభుత్వంచెప్పే విషయం రైతులకు కనెక్ట్ కావడంలేదు. ప్రతిపక్షాలు చెప్పేదే రైతులకు కనెక్ట్ అవుతుంది. దిక్కుతో చని స్థితిలో రైతులు ఉన్నారు. మొదటి విడత జూన్ 18 6098 కోట్లు రైతుల కోసం ఖాతాల్లో జమ చేశారు. రెండవ దఫాలో లక్షన్నర రుణాల కోసం 60198కోట్లు ఇచ్చారు. 18 లక్షల రైతులకు జమ రెండు విడతల్లో 1224 కోట్లు రైతులకు అందినట్లు తెలుస్తోన్నది. మూడవ విడతల్లో 8000 కోట్లు బ్యాంకులో వేసినా 24 లక్షల లబ్ధిదారులు దాటలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. కానీ గ్రౌండ్లో ఆ పరిస్థితి లేదు. రైతులు నెత్తినోరు మొత్తుకుంటున్నారు. నాన్ పర్‌ఫార్మెన్స్ అకౌంట్స్ 691000 వేలు ఉన్న ట్లు తెలుస్తోంది. ఆధార్లో అక్షర దోషాలు, అకౌంట్స్ క్లోజ్ చేసుకున్నవి రావడం లేదు. చిన్న చిన్న సమస్యలు చిక్కుముడి పడి రైతులకు ఇబ్బంది కలుగుతుంది. ఎక్కువగా కెనరా బ్యాంకు, ఇండియన్ ఆపరేటివ్ బ్యాంకులవల్ల ఎక్కువ సమస్యలు వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. కోఆపరేటివ్ బ్యాంకుల్లో రైతులకు తెలియకుండానే అధికారులు గోల్‌మాల్ చేసినట్లుతెలుస్తోంది. 80శాతం మంది పావు ఎకరం నుండి ఐదు ఎకరాలలోపు వాళ్లే ఉన్నారు. వాళ్ల సమస్య పరిష్కారమైతే 80 శాతం రైతుల రుణమాఫీ సమస్య పరిష్కారం అయినట్లే. చిన్న, సన్నకారు రైతులు రియల్‌ఎస్టేట్ చేసేది చాలా తక్కువ. వారిని పాత రెవెన్యూ రికార్డ్సు ప్రకారం ప్రభుత్వం వెంటనే తిరిగి వచ్చిన డబ్బులు ఇవ్వడం మొదలుపెడితే రైతుల్లో భరోసా వస్తుంది. రేషన్ కార్డు లేకపోయినా రుణమాఫి అవుతుందని జీవోలో చేర్చారు. కానీ వారికి కూడా కాలేదు. కొందరికి రేషన్ కార్డు ఉన్నా కరోనా టైమ్‌లో గ్రామాలకు వెళ్లడం వల్ల రేషన్ తీసుకోకపోవడంతో వారికి రేషన్ కట్ అయింది వారికి కూడా రుణమాఫి కాలేదు. ప్రతిపక్షాల విమర్శలు వెనుకడుగు వేస్తాయి. ప్రభుత్వం రుణమాఫీ చేయాలనే బలమైన సంకల్పం ఉన్నప్పటికీ మూడు అడుగులు ముందుకు రెండు అడుగులు వెనక్కి చందంగా కన్పిస్తుంది. అధికారుల సమన్వయలోపం, బ్యాంకర్ల తప్పిదాలు ప్రభుత్వానికి శాపంగా మారుతున్నాయి. రుణమాఫీ క్లియర్ అయితే ప్లానడ్‌బడ్జెట్లో వెల్ఫేర్ కార్యక్రమాలకు పెన్షన్స్‌కీ లోటు ఉండకపోవచ్చు. రుణమాఫీకి లిమిటేషను ఐదు ఎకరాలా? పది ఎకరాలా ? భూమి ఎంత ఉన్నా రెండు లక్షలుచేస్తారా అనేది ప్రభుత్వం నిర్ణయించలేదు. ప్రభుత్వం ఈ సాంకేతిక సమస్యలు అధిగమించాలంటే ఈ దఫా రెవెన్యూరికార్డ్సు ప్రకారం భూములు పరిశీలించి రుణమాఫి చేస్తే ప్రతిపక్షాల విమర్శలు అధిగమించవచ్చు. చిన్న సన్నకారు రైతుల రుణమాఫీ సత్వర పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. ●

# జన్‌పోషణ్ కేంద్రాలుగా రేషన్ షాపులు!



## ప్రయోగాత్మకంగా నాలుగు రాష్ట్రాల్లో 60 షాపులు ఎంపిక

## పనితీరు ఆధారంగా దేశవ్యాప్తంగా అమలు యోచనలో కేంద్రం

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న రేషన్ దుకాణాలను ఇకపై అన్ని ఉత్పత్తుల పంపిణీకేంద్రాలుగా నిర్వహించేందుకు కేంద్ర ఆహార ప్రజాపంపిణీశాఖ కసరత్తులుచేస్తోంది. ఇందుకు సంబంధించి వీటన్నింటినీ ఇకపై జన్‌పోషక్ కేంద్రాలుగా మార్చి గ్రామీణ ప్రాంతాల్లో అన్ని ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5.38 లక్షల వరకూ చౌకధరల దుకాణాలున్నాయి. పైలట్ ప్రాజెక్టుగా ముందు నాలుగు రాష్ట్రాల్లో 60 దుకాణాలను ఎంపికచేసింది. అవి ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో 15, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 15, రాజస్థాన్‌లోని జైపూర్‌లో 15, తెలంగాణలోని హైదరాబాద్‌లో 15 కేంద్రాలను జన్‌పోషక్ కేంద్రాలుగా మార్చేందుకు నిర్ణయించింది. సబ్సిడీతో కూడిన ఆహార ఉత్పత్తులను ఈ కేంద్రాల ద్వారానే అందించేందుకు నిర్ణఇంచింది. ఆధునీకరించిన షాపులు ఇకపై చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు,డెయిరీ ఉత్పత్తులు, నిత్యావసరాలుకూడా వీటిద్వారానే విక్రయించే పథకాన్ని షురూచేస్తోంది.

ఇదే అమలుకు వస్తే రేషన్ డీలర్లకు కమిషన్ రూపంలో కూడా కొంతమేర వెసులుబాటు కలుగుతుంది. ఇప్పటికే డీలర్లు తమకు కమిషన్‌ను పెంచాలని పదేపదే డిమాండ్‌చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో ప్రజాపంపిణీ దుకాణాలు కేవలం ఎనిమిది తొమ్మిదిరోజులు మాత్రమే తెరుచుకుంటున్నాయని, మరికొన్ని అయితే ప్రతి మూడునెలలకోసారి మాత్రమే తెరుస్తున్నారని, మిగిలిన సమయాల్లో ఈ షాపులు మూసివేసి ఉంచుతున్నారని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. పైలట్‌ప్రాజెక్టుగా నాలుగు రాష్ట్రాల్లో ఈపథకాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించారు. అంతేకాకుండా ఇందుకోసం మేరా రేషన్ యాప్‌ను కూడా అప్‌గ్రేడ్ చేసిన వెర్షన్‌ను జోషి ప్రారంభించారు. వీటితోపాటే ఎఫ్‌సిఐతో ఉన్న కాంట్రాక్టు నియమావళి, రేషన్‌షాపులపరంగా ఆహార ఉత్పత్తుల నాణ్యత నియమావళి చేతి పుస్తకాలను కూడా ఆవిష్కరించారు. ఆహారమంత్రిత్వశాఖ కార్యదర్శి సంజీవ్‌చోప్రా మాట్లాడుతూ రేషన్ డీలర్లకు సిబ్సిడిద్వారా సులభరీతిన రుణాలు అందించే ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. అలాగే వృత్తినైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ భాగస్వామ్యంతో డీలర్లకు వ్యవస్థ నిర్వహణల్లో సామర్థ్యం కూడా పెంచుతున్నట్లు తెలిపారు.

నాలుగు రాష్ట్రాల్లో పైలట్ పథకం విజయవంతం అయితే ఈ మొత్తం పథకాన్ని దేశవ్యాప్తంగా నిరంతరాయంగా అమలుచేయాలనిచూస్తున్నట్లు ఆహార మంత్రిత్వశాఖప్రకటించింది. అలాగే అఖిలభారత రేషన్‌షాప్ డీలర్ల సమాఖ్య ఈ కార్యాచరణను స్వాగతించింది. తమకు ఇదొక పెద్ద ఉపశమనం అని గిట్టుబాటు కాక సతమతం అవుతున్న రేషన్ డీలర్లకు ఈ నిర్ణయం ఎంతో మేలుచేస్తుందని వెల్లడించింది. సీనియర్ ఎఫ్‌సిఐ అధికారులు, రాష్ట్ర ఆహారశాఖ కార్యదర్శులు, ప్రపంచ ఆహారపథకం నిపుణులు, ప్రతినిధులు ఈ ప్రారంభ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఈ బీ2బీ ప్లాట్‌ఫామ్ ఉడాన్ వినియోగ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ప్రజాపంపిణీ వ్యవస్థ, ఆహార మంత్రిత్వశాఖ; చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు సిడ్బీలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుని ఎఫ్‌పిఎస్ డీలర్లద్వారా ఆహార ఉత్పత్తుల విక్రయాలకు బీజం వేసినట్లు ప్రకటించింది. జన్‌పోషన్ కేంద్రాలను ఆధునీకరించడం ద్వారా వాటిని విభిన్న రకాల కొత్త ఉత్పత్తులను కూడా విక్రయించే కేంద్రాలుగా మార్చనున్నట్లు తెలిపింది. ప్రతి భారతీయుడికి కూడా నాణ్యతతో కూడిన సేవలు, ఉత్పత్తులు అందించడమే తమ లక్ష్యం అని ఉడాన్ సహ వ్యవస్థాపకుడు సిఇఒ వైభవ్ గుప్తా చెప్పారు.

ప్రస్తుతంప్రారంభించిన 60 కేంద్రాల్లో 3500 ఉత్పత్తులు అందుబాటులోకితెచ్చామని అన్నారు. ఎఫ్‌ఎంసిజి కేటగిరీలోని అన్ని ఉత్పత్తులను జన్‌పోషన్ కేంద్రాల్లో అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు.



# ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోళ్లకు భారత్ డీల్!

## రక్షణమంత్రి రాజ్‌నాథ్ నాలుగురోజుల అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అమెరికాలో నాలుగురోజులుపాటు పర్యటించనున్నారు. శుక్రవారంనుంచి ఈ నాలుగురోజుల పర్యటన కొనసాగుతుంది. రక్షణరంగ భాగస్వామ్యం, పరస్పరసహకారం వంటి అంశాలపై అక్కడి రక్షణ మంత్రి ల్లాయిడ్ ఆస్టిన్, జాతీయ భద్రతా సలహాదారు జాక్ సల్లివాన్‌తదితరులతో చర్చలుజరుపుతారు. ఈచర్చల్లో భాగంగానే 31 ఎంక్యూ-9బి ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు కూడా ప్రణాళికఉంది. స్ట్రైకర్ ఇన్‌ఫ్రాంట్రీ కంబాట్ వాహనాలు, సంయుక్త భాగస్వామ్యంలో ఉత్పత్తి చేసేందుకు అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నారు. జిఇఎఫ్414 ఇంజన్లను భారత్ ఇప్పటికే కొనుగోలుచేస్తోంది. అంతేకాకుండా రాజ్‌నాథ్ చర్చలన్నీ కూడా ప్రత్యేకించి అక్కడి రక్షణమంత్రి ఆస్టిన్‌తోనే ఉంటాయని అజెండా ఖరారుచేసారు. భారత్ అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింతగా పటిష్టం అయ్యేందుకు వీలుగా ఈ పర్యటన జరుగుతుందని రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది.


భారత్ అమెరికా సంబంధాలు, రక్షణరంగంలో ఒప్పందాలు మరింతపెరుగుతున్న తరుణంలో ఈ పర్యటన మరింతప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అమెరికా రక్షణరంగ పారిశ్రామికవేత్తలతోకూడా సుదీర్ఘచర్చలుజరుపుతారు. ప్రస్తుతం కొనసాగుతున్న భవిష్యత్తు రక్షణరంగ ఒప్పందాలపై ఈ అజెండా కొనసాగుతుంది. అలాగే భారతసంతతి ప్రజానీకంతోకూడా ముఖాముఖి నిర్వహిస్తారు.



## గగనతలంలో యుద్ధ విమానం నుంచి జారిపడ్డ సామగ్రి..

**న్యూఢిల్లీ, ఆగస్టు21:** భారత వైమానిక దళానికి చెందిన యుద్ధవిమానం గగనతలంలో ఉండగా అనుకోని పరిస్థితి ఎదురైంది. అందులో నుంచి సామగ్రి జారిపడిందని ఐఎఎఫ్ వెల్లడించింది. సాంకేతిక లోపమే ఇందుకు కారణమని తెలిపింది. బుధవారం రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సామగ్రి జారిపడిన ప్రదేశం నిర్మానుష్యంగా ఉండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని పేర్కొంది. దీనిపై ఐఎఎఫ్ విచారణకు ఆదేశించింది. అయితే పడిపోయిన ఆ సామగ్రి ఏంటో మాత్రం వెల్లడించలేదు. ఎయిర్ స్టోర్ పడినప్పుడు పెద్ద శబ్దం వినిపించడంతో ఏం జరిగిందో తెలుసుకునేందుకు దగ్గర్లోని స్థానికులు అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఒక వస్తువు ముక్కలు కనిపించినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మహిళ బ్రన్యాస్ కన్నుమూత



**వాషింగ్టన్, ఆగస్టు 21:** ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా భావిస్తున్నమరియా బ్రన్యాస్ 117 ఏళ్ల వయసులో కన్నుమూశారు. అమెరికాలో జన్మించిన స్పెయిన్ దేశస్థురాలైన బ్రన్యాస్ తాను కోరుకున్నట్లే ఎలాంటి బాధ లేకుండా నిద్రలోనే మరణించారు. ఆమె కుటుంబసభ్యులు ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. గతేడాది ఫ్రాన్స్‌కు చెందిన లూసిల్ రాండన్ (118) మరణించిన అనంతరం వయోవృద్ధుల అధ్యయన బృందం బ్రన్యాస్‌ను ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా ప్రకటించింది. బ్రన్యాస్ తరువాతి స్థానంలో జపాన్‌కు చెందిన టొమికో ఇతోకా (116) ఉన్నారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో 1907 మార్చి 4న బ్రన్యాస్ మరియా జన్మించారు. 113 ఏళ్ల వయసులో ఆమె కరోనా నుంచి కోలుకున్నారు.

## రైల్వేట్రాక్ పక్క ఇడి అధికారి మృతదేహం

### అవమాన భారంతో అలోక్‌రంజన్ ఆత్మహత్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు చెందిన అధికారి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఢిల్లీలో సాహిబాబాద్‌లోని రైల్వే ట్రాక్ పక్కన ఆయన మృతదేహం లభ్యమైంది. అధికారిపేరు అలోక్‌రంజన్ అని పోలీసులు వెల్లడించారు. అలోక్‌రంజన్‌ది ఘజియాబాద్. డిప్యుటేషన్‌పై ఇడిలో పనిచేస్తున్నారు. అంతకు ముందు ఆయన ఆదాయపు పన్ను విభాగంలో విధులు నిర్వర్తించారు. ఇటీవల ఒక అవినీతి కేసులో సిబిఐ ఆయన్ను రెండుసార్లు విచారించింది. అయితే నేరం చేసినట్లు ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఆయన్ను వదిలేసారు. లంచం తీసుకున్న కేసుల్లో ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ సందీప్‌సింగ్‌ను సిబిఐ అరెస్టుచేసిన క్రమంలో అలోక్‌పేరు వెలుగులోకి వచ్చింది. రూ.20 లక్షలు లంచం తీసుకుంటుండగా సింగ్‌సిబిఐ చేతికి చిక్కారు. ఈ కేసులోనే అలోక్‌పేరు వినిపించింది. ఎఫ్ఐఆర్‌లోనూ ఆయన పేరునుచేర్చారు. ఈక్రమంలోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది.

# 151మందిఎంపిలు, ఎమ్మెల్యేలపై లైంగికహింస కేసులు



## సంచలనం కలిగించిన ఎడిఆర్ నివేదిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** పార్లమెంటులో సుమారు 151 మందికిపైగా సిట్టింగ్ ఎంపిలు, అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలపై మహిళలపై నేరాల కేసులు నమోదయినట్లు తేలింది. వీరంతా తమతమ ఎన్నికల అఫిడవిట్లలో ఈ అంశాలనుసైతం వెల్లడించారు. వీటిలో పశ్చిమబెంగాల్‌లోనే ఎక్కువ సంఖ్యలో ప్రజాప్రతినిధులు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు కేసుల్లో ఉన్నారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్) మొత్తం 4693 అఫిడవిట్లను పరిశీలించింది. వీరంతా సిట్టింగ్ ఎంపిలు, ఎమ్మెల్యేలే కావడం గమనార్హం. 2019 నుంచి 2024మధ్యకాలంలో జరిగిన ఎన్నికల్లో దాఖలుచేసిన అఫిడవిట్లు ఇందుకు దోహదంచేస్తున్నాయి. సంస్థ మొత్తం 16 మంది ఎంపిలు, 135 మంది ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు నమోదయిన కేసుల్లో నిందితులుగా ఉండటం గమనార్హం. బెంగాల్‌లో అయితే 25 మంది సిట్టింగ్ ఎంపిలు, ఎమ్మెల్యేలు ఇలాంటి అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో 21 మందిపైనా, ఒడిశాలో 17 మంది ప్రజాప్రతినిధులపైనా ఈకేసులు నమోద య్యాయి. కోల్‌కత్తా ఆర్జీకార్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించడంతో ఈ వివరాలను ఎడిఆర్ వెలికితీసింది.

అలాగే థాణెలో కూడా ఇద్దరు నాలుగేళ్ల చిన్నారులపై స్కూలు టాయిలెట్ క్లీనర్ అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన కూడా బాద్లాపూర్ మెట్రో స్టేషన్‌లో విధ్వంసానికి దారితీసింది. ఐపిసి సెక్షన్ 376 కింద నమోదయిన కేసులు 16 మంది సిట్టింగ్ ఎంపిలు,ఎమ్మెల్యేలపై ఉన్నాయి. ఈ కేసులప్రకారం నేరం రుజువు అయితే కనీసం పదేళ్లపాటు జైలుశిక్ష పడుతుంది. ఈమొత్తం సంఖ్యలో ఇద్దరు ఎంపిలుంటే 14 మంది ఎమ్మెల్యేలున్నారు. ఒకే బాధితురాలిపై పదేపదే వేధించిన సంఘటనలపైనా కేసులున్నాయి. ఇక రాజకీయ పార్టీలవరంగాచూస్తే భారతీయ జనతాపార్టీకి చెందినప్రజాప్రతినిధులే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.

54 మంది ఎంపిలు ఎమ్మెల్యేలపై ఈ కేసులున్నాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీపరంగా 23 మందిపై ఉంటే తెలుగుదేశం పార్టీపరంగా 17 మంది ప్రజాప్రతినిధులపై ఈకేసులున్నాయని ఎడిఆర్ నివేదిక వెల్లడించింది. ఇక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు కూడా ఐదుగురు చొప్పున సిట్టింగ్‌ప్రజాప్రతినిధులపై అత్యాచారం కేసులున్నాయి. ఇటువంటి నాయకులకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వకుండా కఠిన నిబంధనలు అమలుచేయాలని ప్రత్యేకించి మహిళలపై అత్యాచారాలు, ఇతర నేరాలకు పాల్పడిన వారికి టికెట్లు నిరాకరించాలని సిఫారసులుచేసింది. అంతేకాకుండా ఎంపి ఎమ్మెల్యేలపై ఈకేసులు విచారించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు కూడా ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేసింది. అలాగే ఓటర్లు కూడా ఇలాంటినేరాలు కేసులు ఉన్న నాయకులకు ఓట్లు వేయకుండాచైతన్యంతో వ్యవహరించాలని కూడావిజ్ఞప్తిచేసింది.

# షేక్ హసీనాను అప్పగించండి..



## భారత్‌కు బంగ్లా డిమాండ్

**ఢాకా, ఆగస్టు 21:** రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌ను నిప్పుల కుంపటిగా మార్చడంతో ప్రధాని పదవి నుంచి దిగిపోయి ఆ దేశాన్ని వీడారు షేక్‌హసీనా. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెపై బంగ్లాలో హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ న్యూఢిల్లీని డిమాండ్ చేసింది. 'మన పొరుగు దేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడి నుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను మీరు న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించాలి. పలు అభియోగాల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బిఎన్‌పి పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందలమంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ క్రమంలో మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించాయి. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదులు చేశాయి. దీంతో మాజీ ప్రధాని, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు హసీనాపై 31 కేసులు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలపైనే నమోదవడం గమనార్హం.

మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు కిడ్నాప్‌కు సంబంధించి మరో కేసు నమోదైంది. ఆమెతో పాటు హసీనా కుమారుడు సాజీద్ వాజెద్ జాయ్, కుమార్తె సైమా వాజెద్, సోదరి షేక్ రెహానాను కూడా ఈ హత్య కేసుల్లో సహ నిందితులుగా పేర్కొన్నట్లు బంగ్లా పోలీసులు వెల్లడించారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది.

# కమలా హారిస్ కోసం యుఎస్ సిద్ధంగా ఉంది..



## అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా

**వాషింగ్టన్, ఆగస్టు 21:** కమలాహారిస్ కోసం యుఎస్ సిద్ధంగా ఉంది. అధ్యక్ష విధులు నిర్వర్తించడానికి కమల సిద్ధంగా ఉన్నారంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆమెకు మద్దతు పలికారు. ప్రజల కోసం జీవితాంతం పనిచేసిన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం వచ్చిందని, ఆమె అమెరికాకు కాబోయే అధ్యక్షురాలని ధీమా వ్యక్తంచేశారు. ఒక అత్యున్నతమైన అధ్యక్షుడిగా జో బైడెన్ చరిత్రలో నిలిచిపోతారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. షికాగోలో జరుగుతున్న డెమోక్రటిక్ పార్టీ జాతీయ సదస్సులో భాగంగా ఒబామా మాట్లాడారు. ఆయన సతీమణి మిషెల్ ఒబామా కూడా హారిస్‌కు మద్దతు పలికారు. ఈ సరికొత్త ఆర్థిక వ్యవస్థలో కోట్లాదిమంది ప్రజల అవసరాలను గుర్తించే లీడర్ కావాలి. కమల అలాంటి ప్రెసిడెంట్‌గా ఉంటారు. ఆమె చేయగలరు. ఈ అధ్యక్ష ఎన్నికల పోరు హోరాహోరీగా ఉండనుంది.

అమెరికాలో గృహతనఖా సంక్షోభం తర్వాత ఇంటి యజమానులకు న్యాయపరమైన పరిష్కారం కోసం అప్పుడు అధికారంలో ఉన్న మా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. చిన్నపిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడేవారికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె మీ సమస్యలపై దృష్టిసారిస్తారు. తనసొంతఓటర్ల గురించి మాత్రమే కాకుండా తననువ్యతిరేకించేవారి సమస్యలను తీర్చుతారు. అలాగే ఉపాధ్యక్ష అభ్యర్థి టిమ్ వాల్జ్ రాజకీయాల్లో ఉండాల్సిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ప్రసంగం డెమొక్రాట్లను ఉత్సాహపరిచింది. కమల, నేను ఒకే విలువలపై మా జీవితాలను నిర్మించుకున్నాం. కమల తల్లి 19 ఏళ్ల వయసులో భారత్ నుంచి అమెరికాకు వచ్చారు. తన బిడ్డకు న్యాయం గురించి నేర్పారు. కూర్చొని ఫిర్యాదు చేయవద్దు. ఏదైనా చేయమని సలహా ఇచ్చారు. ఆ మాటలతోనే హారిస్ ఎంతో కష్టించారు.

ఆమె తన సొంత సమస్యల గురించి కాకుండా ప్రజల ఆందోళనలపై దృష్టిసారిస్తారని చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ విభజన రాజకీయాలను ఒబామా ఖండించారు. అదంతా పాతతరం రాజకీయం అని విమర్శించారు. అమెరికాకు మరో నాలుగేళ్ల గందరగోళం అవసరం లేదన్నారు. ట్రంప్ ప్రజలను భయపెట్టేలా ప్రతిదీ చేశారని మిషెల్ ఒబామా తీవ్రంగా మండిపడ్డారు. ఆయన స్త్రీద్వేషి అని, జాతి వివక్షను రెచ్చగొట్టేలా అబద్ధాలు వ్యాప్తి చేస్తారని విమర్శించారు.

# బద్లాపూర్ నిరసనలు రాజకీయ ప్రేరేపితం

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే



**ముంబయి, ఆగస్టు 21:** బద్లాపూర్‌లోని పాఠశాలలో మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులపై టాయిలెట్‌లో ఓ స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. నిందితుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు బద్లాపూర్ రైల్వేస్టేషన్‌లలో పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ ఆందోళనలు రాజకీయ ప్రేరేపితమైనవని విమర్శించారు. పాఠశాలలో జరిగిన ఘటనను ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి. నిరసనలో పాల్గొన్నవారు స్థానికులు కాదు. రాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ వారి డిమాండ్లు అంగీకరించారు. నిరసనలో కొందరు ప్రభుత్వం చేపట్టిన లడ్కీ బహిన్ యోజన ప్లకార్డులు పట్టుకున్నారు అని తెలిపారు. ఇక బద్లాపుర్ రైల్వేస్టేషన్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చాయని సెంట్రల్ రైల్వే జిఆర్పీ డిసిపి మనోజ్ పాటిల్ పేర్కొన్నారు. రైళ్ల రాకపోకలు సాధారణంగా కొనసాగుతున్నాయన్నారు. వదంతులు వ్యాపించకుండా కొన్ని రోజులు ఇంటర్నెట్ సేవలు నిలిపివేశామన్నారు. రైల్వే స్టేషన్‌లో పోలీసు బలగాలను మోహరించామని వెల్లడించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో జరిగిన ఘటనపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. శాంతి భద్రతలు కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని ఎన్సీపి ఎంపి సుప్రియా సూలే, శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రేతో సహా పలువురు ప్రతిపక్ష నాయకులు విమర్శించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవీస్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# బద్లాపూర్ రేపిస్టు ఇక తప్పించుకోలేడు..



## పిపిగా న్యాయవాది ఉజ్వల్ నికమ్!

**ముంబయి, ఆగస్టు 21:** మూడు, నాలుగేళ్ల ఇద్దరు బాలికలపై పాఠశాల టాయిలెట్‌లో ఒక స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన మహారాష్ట్రలో తీవ్ర ప్రజాగ్రహానికి దారితీసింది. ఆందోళనలతో బద్లాపుర్ ప్రాంతం స్తంభించింది. ఈ కేసు విచారణకు ప్రముఖ సీనియర్ న్యాయవాది, పద్మశ్రీ పురస్కార గ్రహీత ఉజ్వల్ నికమ్‌ను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం నియమించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎన్నో కేసుల్ని వాదించిన అనుభవం ఆయన సొంతం. ఇటీవల లోక్‌సభ ఎన్నికల వేళ ఉజ్వల్ నికమ్ పేరు వినిపించింది. ముంబయి నార్త్ సెంట్రల్ స్థానంలో వరుసగా రెండుసార్లు గెలిచిన సిట్టింగ్ ఎంపి పూనమ్ మహాజన్‌ను ఈ సారి పక్కనపెట్టి ఉజ్వల్‌కు బిజెపి టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు వర్ష ఏక్‌నాథ్ గైక్వాడ్‌పై పోటీపడి, ఓటమి చవిచూశారు. ఇదిలా ఉంటే 1993 ముంబయి సీరియల్ బాంబు పేలుళ్ల, టి సిరీస్ మ్యూజిక్ సంస్థ అధినేత గుల్షన్ కుమార్ హత్య కేసు, 2008 ముంబయి దాడులకేసుల్లో నిందితులను కటకటాల్లోకి పంపడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన ఉజ్వల్ నికమ్ అలుపెరగకుండా శ్రమించారు. ఇదిలా ఉండగా ఇద్దరు బాలికలు మూత్ర విసర్జనకు వెళ్లిన సమయంలో టాయిలెట్‌ను శుభ్రంచేసే వంకతో వారి వద్దకు వెళ్లి స్వీపర్ ఈ నిర్వాకానికి ఒడిగట్టాడు. అంతర్గత అవయవాల వద్ద నొప్పిగా ఉందని ఒకబాలిక తన తల్లిదండ్రులతో చెప్పడంతో విషయం వెలుగులోకివచ్చింది. పాఠశాలకువెళ్లడానికి భయ పడిపోతున్న మరో బాలికను వైద్యుల వద్దకు తీసుకెళ్లినపుడు ఆ చిన్నారిపైనా ఇలాంటి దుశ్చర్య జరిగినట్లు తేలింది. ఈ కేసు నమోదు చేసే విషయంలో తొలుత పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వార్తలు రావడం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. అలాగే పాఠశాల యాజమాన్యం కూడా ఈ ఘటన బయటకు రాకుండా చూడాలని ప్రయత్నించిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# కత్తెర కోసం 36 విమాన సర్వీసులు రద్దు

## న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో అధికారుల తనిఖీలు



**టోక్యో, ఆగస్టు 21:** వాతావరణం అనుకూలించకపోవడం లేదా భద్రతాపరమైన అంశాలపై విమానసర్వీసులు రద్దుకావడం లేదా జాప్యం కావడంచూస్తాం. కానీ జపాన్‌లోని అత్యంత రద్దీగా ఉండే న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో ఇటీవల వందల సంఖ్యలో విమానసర్వీసులకు ఆటంకం ఏర్పడింది. ఒక కత్తెర కనిపించకపోవడమే ఈ జాప్యానికి కారణమని తెలుసుకుని ప్యాసింజర్లు అవాక్కయ్యారు. హక్కైడో ద్వీపంలోని న్యూచిటోస్ ఎయిర్‌పోర్టులో గత శనివారం రిటైల్ స్టోర్‌నుంచి ఒక కత్తెర కనిపించకుండా పోయింది. విమానాశ్రయ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు ముమ్మం`తనిఖీలుచేసారు. ఎయిర్‌పోర్టుకువచ్చే ప్రయాణీకుల భద్రతా తనిఖీలను ఆపి మరీ దాదాపు రెండు గంటలపాటు దానికోసం క్షుణ్ణంగా వెతికారు. దీని కారణంగా 36 విమానసర్వీసులను రద్దుచేయాల్సి వచ్చింది. మరో 201 విమానసర్వీసులు ఆలస్యమయ్యాయి. దీనిపై అధికారులు విచిత్రమైన వివరణ ఇచ్చారు. ఎవరైనా ఉగ్రవాది కత్తెరను దొంగిలించి దాన్ని ఆయుధంగాచేసుకునే ప్రమాదం ఉంది. అందుకే ఈ సోదాలుచేసామని అధికారులు చెప్పారు. మరో ట్విస్ట్ ఏంటంటే కనిపించకుండాపోయిన ఆ కత్తెర అదే దుకాణంలో దొరికింది. ఆస్టోర్‌లో మేనేజ్‌మెంట్ వ్యవస్థ సరైనదిగా లేకపోవడంతో ఈసంఘటన జరిగిందని విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. ఈఘటనపై దర్యాప్తు చేయాలని జపాన్ రవాణా మంత్రిత్వశాఖ ఎయిర్‌పోర్టు అధికారులను ఆదేశించింది.

# దుర్గమ్మ సేవలో తనికెళ్ల భరణి



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



తనికెళ్ల భరణికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 21, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను బుధవారం సినీనటుడు తనికెళ్ళ భరణి దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలు ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- స్వర్ణతాపడం పనులకు విరాళందుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు రు.1,75,000లు మరియు శాశ్వత అన్నదాన పథకానికి రు.1,50,000లను విరాళంగా బుధవారం ఖమ్మంకుచెందిన జి కోటేశ్వరరావు, నిర్మల లు విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలు ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- అలరించిన భక్తిసంగీతం :** దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జరిగిన భక్తి సంగీత విభావరి భక్తులను అలరించింది. విఘ్నేశ తవశరదిం,

కనకదుర్గమ్మ కనకదుర్గమ్మ కైలాసరాణి, ఓంహర శంకర, గంగాఝుటాధర, శంభోమహదేవ, అంబవరమీయవే, కాళిమహేశ్వరి, అమ్మల గన్నయమ్మ, అంబస్తవం, మూల పుటమ్మ హారతులను నాదెండ్ల ఫణిరాజకుమారి బృందం ఆలపించగా ఆహుతులు హర్షధ్వానాలు తెలిపారు.

# పథకాలను అమలు చేయడంలో టిడిపి నిర్లక్ష్యం

## - కాంగ్రెస్ రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధి తులసిరెడ్డి

**తొట్టంబేడు, ఆగస్టు 21 ప్రభాతవార్త** ప్రజలకు ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలను అమలు చేయడంలో తెలుగుదేశంపార్టీ నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.బత్తెయ్యనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో సూపర్‌సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి ఒక్క ఎన్టీఆర్ ఫించను పథకం మాత్రమే అమలు చేసి మిగతా ఐదు పథకాలు మాత్రం ఇప్పటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్య దోరణి వివరిస్తున్నారు. ప్రతిపక్షనాయకులుగా తాము ప్రశ్నిస్తే శ్వేతపత్రాల పేరిట సాకు పత్రాలు చూపిస్తూ ప్రజలను మభ్యపెడు తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సూపర్‌సిక్స్ పథకాలు ఎప్పుడు పూర్తిస్థాయిలో అమలు చేస్తారో తెలియజేయా లన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా మన హక్కు అయితే ప్రధాని నరేంద్రమోడీ ఉన్నంతవరకు రాదని మోడీ మారితే మాత్రమే ప్రత్యేకహోదా రాష్ట్రానికి సాధ్యమన్నారు. అనంతరం తులసిరెడ్డిని దుశ్శాలువతో సత్క రించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట ముని, శివయ్య, రమణయ్య నాయుడు, వడి వేలు, చిరంజీవులు, మోహన్, వీరరాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తులసిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

# నూతన ఇంధన పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన ఇంధన పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 పై రివ్యూ చేశారు. కొత్త పాలసీపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటే దేశంలోనే సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి ఎపి అతిపెద్ద కేంద్రం అవుతుందని సీఎం అన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీలో 2014-19 మధ్య కాలంలో దేశంలోనే టాప్‌లో ఉన్న ఎపి 2019 తరువాత వచ్చిన ప్రభుత్వ విధానాలతో సంక్షోభంలోకి వెళ్లిపోయిందని సీఎం అన్నారు. రాష్ట్రంలో సోలార్, విండ్ పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ, బయో ఎనరీజకి ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగేలా కొత్త పాలసీ ఉండాలని సూచించారు. పర్యావరణ హితంగా టెక్నాలజీ ఉపయోగంతో తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి సాధించేలా పాలసీ రూపకల్పనపై చర్చించారు. ఈ పాలసీ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా వినియోగదారులకు తక్కువ ధరకే విద్యుత్ సరఫరా చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాల్లో సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తికి అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను మరింత విస్తృతంగా స్టడీ చేసి కొత్త పాలసీకి రూపకల్పన చేయాలని సీఎం అన్నారు. 2029కి 2047 నాటికి విద్యుత్‌క అవసరాలు, ఉత్పత్తిని మదింపు చేసి పాలసీ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రోత్స హించేందుకు తీసుకోవాల్సి న చర్యలపైనా చర్చించారు. రాష్ట్రంలో కనీసం 500 చోట్ల ఈవీ చార్జింగ్ స్టేషన్లు పెట్టాల్సి న ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు సంస్థలు స్వయంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడం, తమ అవసరాలు తీరిన తరువాత మిగిలిన విద్యుత్ ను అమ్ముకోవడాన్ని సులభతరం చేసేలా పాలసీ తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో లభించే క్వార్ట్ ఖనిజం ద్వారా సోలార్ విద్యుత్ పానెళ్ళు తయారు చేస్తారని ఈ కారణంగా సోలార్ ప్యానెళ్ల తయారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించే అంశంపైనా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు.



# పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ ఖరారు

## ఓటర్ల లిస్టు సిద్ధం చేయండి,అధికారులకు సూచించిన ఎన్నికల కమిషనర్ పార్థసారథి

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు మెంబర్ల పదవులకు ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారధి అధికారులను సూచించారు. బుధవారం పంచాయతీలకు జరగవలసిన 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా వార్డువారీ, గ్రామ పంచాయతీల వారీగా ఓటర లిస్టుల తయారీ, ప్రచురణ కోసం ఎన్నికల అధికారి పంచాయతీరాజ్ సెక్రటరీ లోకేష కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, అధికారులు సంగ్రామ్‌తో ఎలక్షన్ కమిషన్ అధికారులతో చేయవలసిన ఏర్పాట్ల విషయంలో సమీక్షించారు. అసెంబ్లీ ఓటరు లిస్టుల ఆధారంగా రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా, గ్రామపంచాయతీల వారీగా ఓటరు లిస్టుల తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ విడుదల చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 6న వార్డు, గ్రామపంచాయతీల వారీగా డ్రాఫ్ట్ ఓటరు లిస్టులు జిల్లాలో మండల అభివృద్ధి అధికారులు, జిల్లా పంచా యతీ అధికారులు తయారు చేసి గ్రామపంచాయతీలలో ప్రచురణ చేస్తారన్నారు. ఆ డ్రాఫ్ట్ ఓటరు లిస్టులపై జిల్లా కలెక్టర్లు, మండల అభివృద్ధి అధికారులు సెప్టెంబరు 9, 10 తేదీలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి, మండల స్థాయి సమావేశాలు జరిపి వారి సూచ నలు, సలహాలు స్వీకరిస్తారన్నారు.



ఈ డ్రాఫ్ట్ ఓటరు లిస్టుపై సెప్టెంబరు 7వ తేది నుంచి 13వ తేది వరకు సంబంధిత జిల్లా పంచాయతీ అధి కారులు/ మండల అభి వృద్ధి అధి కారులు ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి వాటికి 19న తేదిలోగా పరిష్కరించి 21వ తేది వార్డు వారీ, గ్రామ పంచాయతీల వారీగా తుది ఓటరు జాబితాను సంబంధిత గ్రామపంచాయతీల, మండల పరషత్‌లలో ప్రచురిస్తారన్నారు. ఈ ఓటరు లిస్టుల తయారీ ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో రాష్ట్ర ఎన్నికలక కమిషన్ ఈనెల 29న వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తారని అధికారులు పేర్కొన్నారు.

# భారీ బందోబస్తు మధ్య రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ

## హెచ్‌ఎండిఎ వెంచర్‌కు తూర్పు భాగంలో 30 మీటర్ల దూరం సవరించాలని డిమాండ్

## చిన్నపాటి సవరణ చేసి తమకు న్యాయం చేయాలని ప్లాట్లు కోల్పోతున్న బాధితుల విన్నపాలు



తహశీల్దార్‌కు విన్నవిస్తున్న ప్లాట్లు కోల్పోతున్న బాధితులు

**చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** చౌటుప్పల్ రెవి న్యూ పరిధిలో బుధవారం రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ సర్వే నిర్వహించారు. భూ సేకరణపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించడంతో ఎలాంటి అటంకాలు లేకుండా భూ సేకరణ సర్వే చేసేందుకు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరింపజేసి భూ సేకరణ నిర్వహించారు. గత వారం రోజుల నుంచి భూ సేకరణ అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ వలిగొండ రోడ్డులో గల హెచ్‌ఎండిఎ వెంచర్‌లోని ప్లాట్ల యజమానులు ఆర్డిఓ, కలెక్టర్‌తో సహా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు వేర్వురుగా విన్నవిం చుకున్నారు. ఈ తరుణంలో ప్లాట్ల యజమానులు, పలువురు రైతులు తమకు అడ్డు వస్తారన్న ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు బలగాల మధ్య సర్వే కొనసాగించాలని నిర్ణయానికి వచ్చిన అధికారులు బుధవారం ఉదయం తహశీల్దార్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో సర్వేయర్లు భూ సేకరణ నిర్వహించి ట్రిపుల్ ఆర్‌కు హద్దులు ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి పెద్దఎత్తున పోలీసు బలగాలతో అక్కడ మోహరింపజేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. హెచ్‌ఎండిఎ వెంచర్‌లోని ప్లాట్లు కోల్పోతున్న పలువురు యజమానులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్లాట్ల మీదుగా వెళ్తున్న ట్రిపుల్ ఆర్ మార్కింగ్‌ను జంక్షన్ వద్ద మాత్రమే తూర్పు వైపు ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు 30 మీటర్లు జరిపితే తమకు నష్టం ఉండదని, కొద్ది మార్పులు చేసి తమను ఆదుకోవాలని అధికారులకు వేడుకున్నారు. తాము మొదటి సారి ట్రిపుల్ ఆర్ గుర్తులను వెంచర్‌కు 150 మీటర్ల దూరంలో ఏర్పాటు చేశారని, ప్రస్తుతం వెంచర్‌లోకి వచ్చి తమ ప్లాట్లను కొల్లగొడుతున్నారని నిర్వాసితులు



ఆరోపించారు. తాము అన్ని రకాలుగా రక్షణ ఉంటుందని హెచ్‌ఎండిఎ వెంచర్‌ను ఎంచుకుని ప్లాట్లను రూ.20 వేలకు గజం చొప్పున కొనుగోలు చేశామని, ప్రస్తుతం మార్కెట్ విలువ 2 వేలకు గజం ఉందని, తమకు వెంచర్‌లోకి ట్రిపుల్ ఆర్ జంక్షన్ రాకుండా

తూరు ్ప భాగంలో ఉన్న ప్రభుత్వ భూమి, గోల్డెన్ ఫారెస్టు భూముల వైపు మళ్ళించాలని వేడుకు న్నారు. అలా కాని పక్షంలో ఆర్డిఓ కార్యాలయం ముందు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని బాదితులు తమ గోడును సర్వేకు వచ్చిన తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ సర్వేలో ఆర్‌ఐ కొప్పుల సుధాకర్ రావు, సర్వేయర్లు, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్‌కు మరో అవకాశం

## దరఖాస్తుల్లో తప్పులు సరి చేసుకునే వీలు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** గృహ జ్యోతి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌కు అర్హులై ఉండి లబ్దిపొందని వారికి మరోసారి అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో చేసుకున్న దరఖాల్లో తప్పొప్పుల సవరణకు వీలును కల్పించింది. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కొందరికి మాత్రమే ప్రస్తుతం 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అమలవుతోంది. దీంతో చాలా మంది అర్హులైన వినియోగదారులకు ఈ పథకం లబ్ది పొంద లేకపోతున్నారు. ఈ క్రమంలో దరఖాస్తుల్లో పొరపాట్లు దొర్లితే వాటిని సరిదిద్దుకునే అవకాశం మరోసారి కల్పించింది. కాగా ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తుల్లోని వివరాలను కొందరు ఆపరేటర్లు సక్రమంగా ఆన్‌లైన్‌లో వాటిని పొందుపరచ లేదు. మరి కొందరు అవగాహన లేక కొన్ని పథకాలకు టిక్ చేయలేదు. ఇలా ఎవరైతే దరఖాస్తుల్లో పథకం ఎదుటి బాక్స్‌లో టిక్ చేయలేదో వారికి మొన్నటి వరకూ నాట్ అప్లయ్ అనే సమాచారం వచ్చింది. దీంతో అర్హులైన వారు ఉచిత విద్యుత్‌కు దూరంగా ఉండాల్సి న పరిస్థితి ఏర్పడింది.

నాట్ అప్లయ్ అనే సమాచారం వచ్చిన బాక్స్‌లో టిక్ పెట్టే వీలు లేకపోవడంతో అర్హులన వారు ప్రభుత్వానికి వినతులు పెట్టుకున్నారు. తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే ప్రభుత్వం మొన్నటి వరకూ కేవలం సవరణకు మాత్రం వీలు కల్పించింది. ఇప్పుడు నాట్ అప్లయ్ అనే ఆప్షన్‌ను కూడా సవరించుకునేం దుకు కొత్త ఐచ్ఛికాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో వివరాలను మరల అప్‌డేట్ చేయించుకుందుకు అవకాశం ఏర్పడింది. గతంలో

ఏ మండలం పరిధిలో దరఖాస్తు చేసుకున్నారో అదే మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలకు గతంలో చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిలుల్లోని యుఎస్‌సి నం బరును తీసుకెళ్లి అప్‌డేట్ చేయించుకోవాల్సి ఉంటుంది.

# ఎఫ్‌టిఎల్‌లో ఎవరి భూములున్నా కూలగొట్టుడే

## జన్వాడ ఫామ్‌హౌజ్ అక్రమనిర్మాణంపై గొంతు విప్పిన రేవంత్‌ను జైల్లో పెట్టారు: భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** ఎఫ్‌టిఎల్ లో ఎవరి భూములు ఉన్నా ఆధారాలు ఇస్తే కూలగొట్టుడే చివరికి కాంగ్రెస్ మంత్రుల ఫాంహౌజ్‌లే ఉన్నా కూల్చేస్తామని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ తల్లి విగ్రహం రోడ్డు మీద పెట్టాలని చూశాడని మేం సచివాలయంలో తెలంగాణ విగ్రహం పెట్టి గుండెల్లో పెట్టుకోవాలని చూస్తున్నామని తెలిపారు. పదేళ్ళు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టక మీరు గాడిద పండ్లు తోమారా అని కిరణ్ ప్రశ్నించారు. మేం ఆరునెలలోరుణమాఫీ పూర్తిచేశాం అని ఆయన అన్నారు. కెటిఆర్ చెప్పిందే కరెక్టు అనుకుంటున్నారు రిప్లే ఇద్దామనుకుంటే కెటిఆర్ నా అకౌంట్ బ్లాక్ చేసిండు వాళ్ళ చిల్లర ముఘా బ్లాక్ చేస్తుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్ అక్రమ నిర్మాణంపై మాట్లాడితే రేవంత్‌రెడ్డిని తీవ్రవాదులు ఉండే జైళ్ళలో పెట్టింద్రు అని ఆయన గుర్తుచేసు కున్నారు.

# జార్ఖండ్ మాజీ సీఎం చంపయి సోరెన్ కొత్తపార్టీ

**రాంచీ,ఆగస్టు 21:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సోరె న్‌కు అత్యంత విధేయుడిగా నిలిచిన చంపయి సోరెన్ వారం రోజుల్లో కొత్తపార్టీ ఏర్పాటుచేస్తానని ప్రకటించారు. కలిసివచ్చే పార్టీలు, నాయకులతో పొత్తుపెంటుకుంటానని చెప్పారు. హటాత్తుగా ఢిల్లీకి వెళ్లిన ఆయన బిజెపిలో చేరిపోతారంటూ ఊహాగానాలు ఎక్కువ వచ్చాయి. అయితే తన భవిష్యత్తు రాజకీయ ప్రణాళికపై చంపయి సోరెన్ బుధవారం స్పష్టత ఇచ్చారు. కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. మూడు సాధ్యా సాధ్యాలపై నేను ప్రస్తావించాను. పదవీ విరమణ, కొత్తపార్టీ లేదా వేరే పార్టీలో చేరిక, నేను పదవీ విరమణచేయను. కొత్తపార్టీని బలోపేతం చేస్తా మంచి స్నేహితుడిని కలిస్తే వారితో ముందుకుకలిసి సాగుతా అని చంపయి స్పష్టం చేసారు. జార్ఖండ్‌అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్తపార్టీ స్థాపించేందుకు ఎక్కువ సమయం లేదన్న ప్రశ్నపై చంపయి స్పందిస్తూ అది మీ సమస్య కాదని, ఒకరోజులో 30 వేలనుంచి 40 వేలమంది కార్యకర్తలు చేరగలరని, కొత్తపార్టీని ఏర్పాటుచేయడంలో నాకు సమస్య ఏముంటుందని వారంలోగా పార్టీని ఏర్పాటుచేస్తా అని అన్నారు. మరో వైపు తన రాజకీయ జీవితంలో ఎక్కువ భాగం జెఎంఎంకే అంకితం చేసానని, అయితే పార్టీలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నట్లు చంపయి ఆరోపించారు. సీఎంగా తన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తనకు చెప్పకుండా రద్దుచేయడం చాలా అసంతృప్తిని కలిగించిందని చెప్పారు. తనకు అధికారంపై అశ లేదని, అందుకే మౌనంగా ఉన్నానన్నారు.



# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు త్వరగా అమలు చేయాలి


## మంత్రి దామోదరకు మందకృష్ణ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు త్వరితగతిన అమలయ్యేలా చూడాలని ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం మందకృష్ణతో పాటు ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల శామ్యేల్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వర్గీకరణ అమలుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును త్వరితగతిన అమలయ్యేలా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాలని ఎమ్మెల్యేలు, దళిత మేధావులు, సామాజికవేత్తలు మంత్రి దామోదరను కోరారు.ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కాగా, ఎమ్మెల్యేల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తో చర్చిస్తానని హామీ ఇచ్చారు.

# కోవర్టుగా మారిందని మెడికో రాధను కాల్చివేసిన మావోయిస్టులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** పోలీసులకు మావోయిస్టు కదలికలపై పూర్తిసమాచారం చేరవేస్తున్నట్లు అనుమానించి పార్టీ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నదని వైద్య విద్యార్థిని అయిన రాధను మావోయిస్టులు హతమార్చారు. రాధా అలియాస్ నీల్సో ఆరేళ్లక్రితం మావోయిస్టు పార్టీలోచేరింది పోలీసులకు కోవర్టుగా మారిందని సమాచంరతో మావోయిస్టు పార్టీ మరణశిక్ష విధించింది. పోలీసులకు లొంగిపోయి పూర్తిగా రాధా సోదరుడు సూర్యం ఏజెంట్‌గా పనిచేస్తున్నాడని మావోయిస్టుపార్టీ లేఖలో పేర్కొంది.

రాధాపై అనుమానం రావడంతో మూడు నెలల క్రితం కమాండర్ బాధ్యతలనుంచి సస్పెండ్ చేసారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇంటెలిజెన్స్ అధికా రులతో సంబంధాలున్నాయని మావోయిస్టుపార్టీ అను మానం వ్యక్తంచేసింది. రాధా ద్వారా పార్టీ కీలక సమా చారాన్ని ఇంటెలిజెన్స్ అధికారులకు వెల్లడించిందని మావోయిస్టుపార్టీ తన లేఖలో వెల్లడించింది. పార్టీ నిర్ణయాను సారమే రాధకు మరణశిక్ష విదిం చామని పార్టీ కరపత్రం విడుదల చేసినట్లు సమాచారం. దీనితో కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గతంలో రాధాను శిల్పా, దేవేంద్ర అనే వ్యక్తులు మావోయిస్టు పార్టీవైపు మళ్లించారు. శిల్పాకేసులో ఎపి, తెలంగాణలో గతంలో ఎన్ఐఎ సోదాలుచేసి పలువురినిఅరెస్టుచేసింది. పార్టీని విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి శత్రువు అనుసరిస్తున్న కోవర్టు ఎత్తుగడల్ని తిప్పికొడదామని పోలీసుల కోవర్టు కుట్రలోభాగమయి విప్లవద్రోహిగా మారినందుకు నీల్సో అలియాస్ రాధను చంపేసామని మావోయిస్టులు ఒకప్రకటన విడుదల చేసారు.



# సభ్యత్వ నమోదులో పదేళ్లు పూర్తి

## కొత్తగా నమోదుతోపాటు పాతసభ్యత్వ పునరుద్ధరణ

## స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బిజెపి పోటీ: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), ఆగస్టు 21,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 2014లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందని,ఇప్పటికీ పదేళ్లు పూర్తి చేసుకుంటున్నామని కేంద్ర మంత్రి,బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు.బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని క్లాసిక్ గార్డెన్ లో భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024లో కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సభ్యత్వ నమోదు తో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నుంచి మొదలు ప్రతి ఒక్కరూ పాత సభ్యత్వ పునరుద్ధరణ (రెన్యువల్) చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మన్నారు.ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు కలిగిన పార్టీగా భారతీయ జనతాపార్టీ గుర్తింపు తెచ్చుకుందని ఆయన పేర్కొన్నారు. గతంలో చెనా కమ్యూనిస్ట్ అతిపెద్ద పార్టీగా ఉండేదన్నారు.2014 తర్వాత కమ్యూనిస్ట్ పార్టీని వెనక్కు నెట్టివేసి బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం సన్నాహక సమావేశాలు,వర్క్‌షాపులు నిర్వహించి పోలింగ్ బూత్ స్థాయి నుంచి సభ్యత్వ సేకరణపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.ఈ సారి తెలంగాణాలో రైతులు



బుధవారం క్లాసిక్ గార్డెన్ లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,లక్ష్మణ్,ఈటల,ఏలేటి,చంద్రశేఖర్ తదితరులు

మహిళలు,యువత ప్రధాన లక్ష్యంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలియజేసారు.గత ఎన్నికల్లో సుమారు 77లక్షల మంది ప్రజలు బీజేపీకి అనుకూలంగా మద్దతు తెలిపారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా పరిస్థితులు మారలేదన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం మేలు కోసమే పాలన చేసారు తప్పితే ప్రజలకు చేసిందేమి లేదన్నారు.సుమారు 400 పై చిలుకు హామీలు,6 గ్యారెంటీల పేరుతో మభ్యపెట్టిందన్నారు.ప్రజలు నమ్మి ఓట్లేస్తే అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని చిత్తశుద్ధితో అమలు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయంలో మసిపూసి మారేడు కాయ చేస్తున్నట్లుగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించినప్పటికీ ఇప్పటికీ కేసీఆర్ కుటుంబంతో పాటు ఆ పార్టీ నాయకుల ఆలోచన మారలేదన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై ఆగ్రహంతో కాంగ్రెస్ కు ఓటేశారు తప్పితే కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో కాదన్నారు.

**ఫ్లెక్సీ కూలిపోయి మహిళలకు గాయాలు...పానీ పూరి బండి ధ్వంసం:** క్లాసిక్ గార్డెన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,డా.లక్ష్మణ్,ఈటెల రాజేందర్ తదితర నేతలకు స్వాగతం పలుకుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు వైస్ ప్రెశిడెంట్ జె.రామకృష్ణ పేరుతో బాలంరాయి కమాన్,క్రాస్



రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కూలిపోయిన ఘటనలో అక్కడ పానీ పూరీ బండి నిర్వహకురాలు జయసుధ తో పాటు మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ ఘటనలో పానీ పూరీ బండి ధ్వంసమైంది.అయితే స్థానిక బీజేపీ నేతలు జరిగిన ఘటన గురించి తెల్సుకుని బాధితురాలికి వైద్యం చేయించి,కొత్త బండి ఇప్పిస్తామని చెప్పినట్లు తెల్సింది.ఈ ఘటనపై బేగంపేట పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## యువత క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని

# జీవితం నాశనం చేసుకోవద్దు

### -సిఐ లక్ష్మణరావు



**గండేపల్లి ఆగస్టు 21 (ప్రభాతవార్త):** జగ్గంపేట సిఐ ఎస్ లక్ష్మణరావు, గండేపల్లి ఎస్సై యు వి శివ నాగ బాబు గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామం సందర్శించి, గ్రామ ప్రజలను ఉద్దేశించి గ్రామంలో కాపులకు ఎస్సీలకు జరిగిన గొడవను పురస్కరించుకొని గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగించారు. యువతను ఉద్దేశించి ఇటువంటి క్రిమినల్ కేసులలో ఇన్వాల్వ్ అయ్యి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తగుచూచనలు సలహాలు ఇచ్చారు.

# గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు జాబ్ మేళాలు వరం

### తెలుగుదేశం ప్రభుత్వంలో నిరుద్యోగులకు భరోసా - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

### మెగా జాబ్ మేళా కు బారులు తీరిన నిరుద్యోగులు





**రావులపాలెం, ఆగస్టు 21, (ప్రభాతవార్త) :** గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు జాబ్ మేళాలు వరం లాంటివని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం శ్రీ సత్య సాయి విద్యా సంస్థల ప్రాంగణంలో టీడీపీ యువ నేత, ఎమ్మెల్యే సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో వికాస సారధ్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ ఉపాధి కల్పన పూర్తిగా కుంటుపడిందని, చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిందన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ ప్రైవేటు సెక్టార్లతో కలిపి 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. నేటి జాబ్ మేళాలో 2025 ఉద్యోగాలు భర్తీ చేయడం, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు మొదలుకొని ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్,పీజీ చదివిన వారికి అవకాశాలు కల్పించడం శుభ పరిణామం అన్నారు. హెచ్సీఎల్, టెక్ మహేంద్ర, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు పలు కంపెనీలు ఈ జాబ్ మేళాలో నిరుద్యోగులకు అవకాశాలు కల్పించడం సంతోషకరమని అన్నారు. ప్రైవేట్ సెక్టార్లో ఎన్నో రకాల ఉపాధి అవకాశాలు ఉన్నా, వాటిపై పట్టణ యువతకు ఉన్నంత అవగాహన, గ్రామీణ యువతకు లేకపోవడంతో వారు వెనకబడుతున్నారని, ఇటువంటి వారికి జాబ్ మేళాలు అక్కరకొస్తాయన్నారు. చదువుకున్న యువతకు సరైన అవకాశాలు లభించినప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన కళాశాలల్లో చదువుకున్న యువతకు తమ సామర్థ్యాల గణనకు ఈ జాబ్ మేళాలు దిశా నిర్దేశం చేస్తాయని, ఆరు నెలలకు ఒకసారైనా ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహిస్తూ ఉండడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక ధృవీకరణ పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీవో జి.వి.వి.సత్యనారాయణ, వికాస ఎం.డి.లచ్చురావు, రమేష్, గ్లోసరీ సాఫ్ట్ టెక్ ఎం.డి లలిత, టీడీపీ నాయకులు ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణరెడ్డి, గుత్తుల పట్టాభి రామారావు, కంఠంశెట్టి శ్రీనివాస్, ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, మైగపుల గురావయ్య,, తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ సదరన్ సర్టిఫికెట్లపై

# విచారణ చేపట్టాలి

### టీడీపీ నాయకులు ముత్యాల బాబ్జి, పల్లి ఏసు



**కొత్తపేట టౌన్ 21 ప్రభాతవార్తా**

గత వైసిపి ప్రభుత్వ హయాంలో పలువురు బోగస్ సదరన్ ధృవీకరణ పత్రాలతో, కొందరు సచివాలయ సిబ్బంది తోడ్పాటుతో ఎడా పెడా దివ్యాంగ పెన్షన్ల మంజూరు చేయించుకున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, ఎస్సీ సెల్ కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షుడు పల్లి ఏసు అన్నారు. బుధవారం కొత్తపేటలో వారు మాట్లాడుతూ దొంగ సర్టిఫికెట్లతో గత ఐదు సంవత్సరాలు కాలంలో పలువురు పెన్షన్లు పొందారని ఆరోపించారు. దివ్యాంగ పెన్షన్లపై కొత్తపేట నియోజకవర్గంలో పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆలమూరు మండలంలో కొంతమంది అనర్హులు దివ్యాంగుల పేరిట పెన్షన్లు తీసుకుంటున్న సంఘటనలు మీడియా ముఖంగా వెలుగు చూసాయని గుర్తు చేశారు. అర్హులైన ఎంతోమంది ఫించను అందక అల్లాడుతుంటే, దొంగ సదరన్ సర్టిఫికెట్లతో అనర్హులు పింఛన్లు పొందడం దారుణమన్నారు. 2022 డిసెంబర్లో పెన్షన్లపై సర్వే చేసిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సర్ఫ్) దివ్యాంగ పెన్షన్లు పొందుతున్న వారిలో అనర్హులు భారీగా ఉన్నట్లు తేల్చి ప్రభుత్వానికి నివేదిక అందించిందని, అయితే వైసీపీ ప్రభుత్వం ఆ నివేదికను తొక్కి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సదరు నివేదికను పరిశీలించి విచారణ చేసి అనర్హులైన వారిని తొలగించాలని కోరారు. సచివాలయాల వారీగా పింఛన్ లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి సర్టిఫికెట్లు వెరిఫై చేసి సెప్టెంబర్ నెల దివ్యాంగ పింఛన్ ఇవ్వాలని సూచించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కొందరు దివ్యాంగుల పట్ల కక్ష సాధింపుగా రద్దు చేసిన పెన్షన్ పునరుద్ధరించాలని, గతంలో దరఖాస్తు చేసిన దివ్యాంగ పెన్షన్ అప్లికేషన్లు పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. పెన్షన్ మంజూరుకు సదరన్ ధృవీకరణ పత్రం ప్రామాణికం కావడంవల్ల చాలా చోట్ల అవకతవకలు జరిగాయని, కొందరు వైద్యాధికారులు సైతం అవినీతికి పాల్పడి ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, కొందరు మధ్యవర్తుల ప్రమేయంతో కొన్నిచోట్ల అవకతవకలు జరిగాయని విమర్శించారు. వీటిని సరి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అనర్హులు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ తక్షణం తొలగించి, నిజమైన లబ్ధిదారులకు పెన్షన్ అందించాలని వారు కోరారు

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ కాకినాడ లో

# భారత్ బంద్ ప్రశాంతం



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 21(ప్రభాత వార్త):** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరిగిన భారత్ బంద్ కాకినాడ లో ప్రశాంతంగా ముగిసింది. ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణ అమలకు సుప్రీం కోర్ట్ ద్వారా రంగం సిద్ధం కావడంతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బుధవారం దేశవ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చింది ఈ మేరకు ఎస్సీలలో పలు సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ లో బంద్ చేపట్టగా ఉదయం నుండి ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి.ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వ్యాపార రంగాలు స్వచ్ఛందంగానే భారత్ బందుకు సహకరించడంతో ప్రశాంతంగా సాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ పి విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు చేయగా ఈ మేరకు కాకినాడ లో బంద్ ప్రశాంతంగా సాగింది.

# మండలంలో ప్రశాంతంగా భారత్ బంద్



**కె గంగవరం ఆగస్టు 21(ప్రభాత వార్త):** ఎస్.సి వర్గీకరణ అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా బుధవారం భారత్ బంద్ కె గంగవరం మండలంలో మాల మహానాడు ఆధ్వర్యంలో దళితులు శాంతియుతంగా నిర్వహించారు.గంగవరం ఎస్ఐ జానీ భాష వివాదాలకు తావు లేకుండా బంద్ ను శాంతియుతంగా నిర్వహించాలని దళిత నాయకులకు సూచించారు.తాము చేస్తున్న నిరసనకు మద్దతు తెలియజేయాలని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, బ్యాంకులు,ప్రభుత్వ కార్యాలయాలు రోడ్డుమీద ఉన్న షాపులను స్వచ్ఛందంగా మూసి వేయించారు.మాల మహానాడు,ఎస్.సి ఉద్యోగుల సంఘం,అంబేడ్కర్ యువజన సంఘాలు,విద్యార్థి సంఘం,ప్రజా సంఘాలు,టిడిపి కూటమి,వైకాపా పార్టీల ఎస్.సి నాయకులు బంద్ లో పాల్గొన్నారు...

## జేఎన్టీయూకే ఆవిర్భావ వేడుకలలో జిజియుకు

# పలు పురస్కారాలు

### -జిజియు కులపతి చైతన్య రాజు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 21 (ప్రభాతవార్త):** గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం(జిజి యు) ప్రాంగణంలోని గైట్ కళాశాల జేఎన్టీయూకే 17 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్యధిక అవార్డులను అందుకుందని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జి జి యు) కులపతి, చైతన్య సంస్థల చైర్మన్ కె .వి వి. సత్యనారాయణ రాజు(చైతన్య రాజు) జి. జి.యు ఉప కులపతి డాక్టర్ యు. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం జీజీయూలో జరిగిన అభినందన సభలో చైతన్య రాజు మాట్లాడుతూ గైట్ అటానమస్ కళాశాల నాక్ఏప్లస్ అక్రిడేషన్ తో బాటు వరుసగా ఆరవసారి ప్రతిష్టాత్మకమైన ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ సాధించినందుకు గైట్ కళాశాల గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం గా ఆవిర్భవించిన సందర్భంగా అపగ్రేడేషన్ అవార్డును జిజియూ రిజిస్ట్రార్ డాక్టర్ పి .ఎం. ఎం .ఎస్ శర్మ కి డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు లకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రావు జేఎన్టీయూకే ఇన్చార్జ్ ఉపకులపతి మురళీకృష్ణ అందజేశారని తెలిపారు. జేఎన్టీయూకే అనుబంధ కళాశాలల పరిధిలో గైట్ అటానమస్ కళాశాల ఆచార్యులు డాక్టర్ ఎమ్.శ్రీనివాసరావు మెకానికల్ విభాగం లోనూ, డాక్టర్ బి. సుజాత సి .ఎస్. ఈ. విభాగంలోనూ ఉత్తమ అధ్యాపక పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు డాక్టర్ పి.ఎమ్.ఎస్.శర్మ,డాక్టర్ ఎమ్.శ్రీనివాసరావు, డాక్టర్ బి.సుజాత లను చైతన్య రాజు,జిజియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జి జియు డీన్ డాక్టర్ ఎన్. లీలావతి తదితరులు పాల్గొన్నారు.



# పాడి పశువుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు

### ఎమ్మెల్యే సత్య ప్రభ



**అన్నవరం (శంఖవరం) ఆగస్టు 21 ప్రభాతవార్త**

వాతావరణం మార్పులతో పాడి పశువుల్లో సోకే గాలికుంటు వ్యాధులను నివారించేందుకు ముందస్తుగా టీకాలు వేయించడం ఒక్కటే మార్గమని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సూచించారు. శంఖవరం మండలంలోని అన్నవరంలో గల శ్రీ సత్యదేవుని గోశాలలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిభిరాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ బుధవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పాడి పశువుల సంరక్షణకు, ఉత్పత్తి పెంచేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతీ గ్రామంలోని పాడి రైతులు తమ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించాలన్నారు. పాడి పశువుల ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారా పాడి ఉత్పత్తి పెరిగి రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందన్నారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎస్ సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ ఈ నెల 20వ తేది నుంచి వచ్చే నెల సెప్టెంబర్ 18వ తేది వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తామన్నారు. ప్రతీ గ్రామంలోనూ ప్రతీ ఇంటికి పశు సంవర్ధక శాఖ సిబ్బంది వచ్చి, పశు గణన నమోదు చేయడంతోపాటు టీకాలు వేస్తారన్నారు. రైతులు అపోహలకు పోకుండా విధిగా తమ పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు పర్వత సురేష్, వెన్నా శివ, బద్ది రామారావు, బొమ్మిడి సత్తిబాబు, రాజాల చిట్టిబాబు, బండారు సురేష్, పనుపులేటి చక్రి, మెరపల నరసయ్య, అన్నవరం దేవస్థానం డిప్యూటి కమీషనర్ రమేష్ బాబు, ఎఇఓ కృష్ణ, గోశాల సూపరింటెండెంట్ ఐవి రామారావు, పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ నిర్మలకుమారి, కోనసీమ జిల్లా సహాయ సంచాలకులు మనోజ్ కుమార్, శంఖవరం మండలం పశు వైద్యులు కాకర్ల ప్రసాద్, లావణ్య, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.?

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేఖంగా

# రావులపాలెలో బంద్ ప్రశాంతం

స్వచ్ఛందంగా మూసివేసిన వ్యాపార సముదాయాలు, స్కూళ్ళు



**రావులపాలెం, ఆగస్ట్ 21 (ప్రభాతవార్త)**
ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని దళిత ఐక్యవేదిక నాయకులు కొనాల అంబేద్కర్ అన్నారు. మండల దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం రావులపాలెం మండలంలోని గ్రామాలలో భారత్ బంద్ ను విజయవంతం చేశారు. బైక్ ర్యాలీ నిర్వహించి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రావులపాలెం జాతీయరహదారి పై మానవహారం ఏర్పాటుచేసి వర్గీకరణ రాజ్యాంగవిరుద్ధమని అన్నారు, దీనిపై కేంద్రప్రభుత్వం పునరాలోచించుకోవాలని లేనిపక్షంలో నిరసన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్టికల్ 341 తీర్పు రాజ్యాంగ విరుద్ధమని, కుట్రపూరితంగా కేంద్ర ప్రభుత్వం విభేదాలు సృష్టించడానికి ఎస్సీ వర్గీకరణ తీసుకువచ్చారని వర్గీకరణ ఆపేంతవరకు తాము ఉద్యమిస్తూ ఉంటామని, అదేవిధంగా గ్రామాల్లో స్కూల్స్, కాలేజీలు కూడా నిర్వహించకూడదని అన్ని స్కూల్స్ కి కాలేజీలకి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కులాల మధ్య విభేదాల సృష్టించడం మానుకోవాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసనలో నూకపెయ్యి రమేష్, పమ్మి రమేష్, నేలపూడి మోహనరావు, పాలంగి రవిచంద్ర, గాడి క్రిస్టోఫర్, అధికసంఖ్యలో దళిత నాయకులు, మాల యువత పాల్గొన్నారు.

## రూరల్ మండల యానిమేటర్ల సంఘ అధ్యక్షురాలుగా గంగాభవాని ఎంపిక



**కాకినాడ రూరల్ ఆగస్టు20 (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవనం లో బుధవారంయానిమేటర్లు నిర్వహించిన ఎన్నికలలో కందా గంగాభవాని అధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు. రూరల్ మండలంలో పనిచేస్తున్న 80 మంది యానిమేటర్లు కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని భవాని తెలిపారు. రూరల్ మండలంలో జిల్లా అధ్యక్షురాలు కందా గంగాభవాని ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు . కాకినాడ రూరల్ మండలం మహిళా మండల సమైక్య స్త్రీ శక్తి భవనం మండల అధ్యక్షురాలుగా కందా గంగాభవాని, సెక్రటరీ పరిమిరత్నమాల, ట్రెజరర్ సవరపుపద్మావతి, ఉప అధ్యక్షురాలుగా కొరలబండినీలవేణి, జాయింట్ సెక్రటరీ బట్టే అనంతలక్ష్మి కమిటీ మెంబర్ లు గా అరుణ, తులసి, వెంకటలక్ష్మి,నాగమణి, శ్రీదేవి, నాగలక్ష్మి, సూర్య లక్ష్మి,లోవకుమారి,లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల యానిమేటర్లు పాల్గొన్నారు.

# బంద్ ప్రశాంతం..

## మూతపడిన వ్యాపార, వాణిజ్య,విద్యా సంస్థలు,ప్రభుత్వ కార్యాలయాలు, వారపు సంతలు..



**అంబాజీపేట,ఆగస్టు 21 ప్రభాతవార్త..**
ఎస్.సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా అంబాజీపేట సెంటర్ లో మండల మాలమహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో శాంతి యుతంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు.వర్గీకరణ వద్దు ..సుప్రీంకోర్టు తీర్పు అమలుచేయద్దు...అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లి వెంకట రమణ, ములపర్తి మోహన్రావు,పులిదిండి పండు,నూకపెయ్యి సత్యనారాయణ,ముత్తాబత్తుల ప్రశాంత్, గోసంగి సత్యనారాయణ, నాగవరపు నాగరాజు,మైలా ఆనంద రావు,ములపర్తి రమేష్,బీర రాజారావు,గోగి శ్రీరామ చంద్ర మూర్తి,పొలమూరి హరి ప్రసాద్, బీర సురేష్,సుధాకర్, వెన్నపు రాంబాబు,గోసంగి కుమార స్వామి,చింతపల్లి రాజేంద్రప్రసాద్, కుసుమ శ్రీకాంత్, చింతపల్లి వెంకటేశ్వరరావు,కోట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.అనంతరం అంబాజీపేట సెంటర్ లో ప్రారంభమైన ర్యాలీ కె.పెదపూడి,పుల్లేటికుర్రు, ఇరుసుమండ మీదుగా ముక్కామలకు చేరింది.బంద్ సందర్భంగా అంబాజీపేటలో విద్యా సంస్థలు,బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు,హెూటల్స్,దుకాణాలు,మూత పడ్డాయి. అలాగే అంబాజీపేటలో ప్రతి బుధవారం జరిగే వారపు సంతలు పాక్షికంగా కొనసాగాయి.ఆర్టీసీ బస్సులు తిరగకపోవడంతో ప్రజలు ప్రైవేట్,వ్యక్తిగత వాహనాలపై రాకపోకలు సాగించారు.ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్.ఐ, కె.చిరంజీవి బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు.

# సీఎంచంద్రబాబుని కలిసిన ఎమ్మెల్యే నెహ్రూ అప్పలరాజు

## -నామినేటెడ్ పోస్టులో అవకాశం కల్పించాలని వినతి



**జగ్గంపేట/గండేపల్లి ఆగస్టు 21 (ప్రభాతవార్త):**
అమరావతి లో గల సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిశామని పార్టీ ఆవిర్భావం నుంచి గత 42 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్నానని నన్ను గుర్తించి మా ప్రాంతానికి ప్రజలకు సేవ చేసుకునే విధంగా నామినేటెడ్ పోస్ట్ కల్పించాలని. తన పూర్తి బయోడేటా ముఖ్యమంత్రి కి అందజేసేమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నవరం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము ఉన్నారు.

# నూతన ఎస్ఐగా దుర్గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ....



**సఖినేటిపల్లి ఆగష్టు 22, ప్రభాత వార్త:**
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి పోలీసు స్టేషన్ ఎస్సైగా కె. దుర్గ శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మొదటిగా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, యువతను గంజాయి మత్తు పదార్థాల జోలికి పోకుండా కాపడతామని, అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 23న వానపల్లిలో సీఎం సభ




**కొత్తపేట రూరల్ ఆగస్టు 21, ప్రభాతవార్త**
కొత్తపేట నియోజకవర్గం వానపల్లి కి ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రామసభ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వానపల్లి వేదికగా ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి ఆ గ్రామంలో అనుకూలమైన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎస్పి బి.కృష్ణారావు తో కలిసి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం పరిశీలించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు ఘనంగా నిర్వహించాలి

**కిర్లంపూడి/గండేపల్లి ఆగస్టు 21 (ప్రభాతవార్త):**
ఆగస్టు 22 గురువారం నాడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మొక్కలు నాటాలని ప్రతి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా నాటాలని జనసైనికులు అందరూ ఈ కార్యక్రమంలో తమ బాధ్యతగా నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమం అనంతరం జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట టౌన్ లో కృష్ణవేణి థియేటర్ వద్ద కేక్ కటింగ్యన గానం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో జనసైనికులు అందరూ పాల్గొవాలన్నారు.



# వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్‌ను విజయవంతం

## -దళిత జేఏసీ నాయకులు నరేంద్ర



**గండేపల్లి ఆగస్టు 21 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం అన్ని గ్రామాల దళిత నాయకులు, జేఏసీ నాయకులు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ సాదే నరేంద్రబాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ వ్యతిరేకంగా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో ఎమ్మార్వో, ఎంపీడీవో, వెలుగు, అగ్రికల్చర్, ఉపాధి హామీ, ఎంఈఓ, షాపులను దుకాణాలను మూసివేసి బంద్ ను సంపూర్ణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుప్ప జెన్నీ, కుక్కల సుభాకర్, బండి రమేష్, గాంగురి వెంకటేష్, గుర్రం మధు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చీడ పీడల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ప్రధాన శాస్త్రవేత్త భువనేశ్వరి



**శంఖవరం ఆగస్టు 21 ప్రభాతవార్త** చీడ పీడల పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం,మార్టరు ప్రధాన శాస్త్రవేత్త డా.వి.భువనేశ్వరి రైతులకు సూచించారు.కత్తిపూడి లోని వరి పొలాలను ప్రాంతీయ పరిశోధన స్థానం, మార్టేరు మరియు ఏరువాక కేంద్రం ,పెద్దాపురం శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా సాధన వరి రకంలో బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులును గమనించడం జరిగింది. ఈ తెగులు మొక్కల సాంద్రత ఎక్కువగా ఉన్నపుడు,యూరియా మోతాదుకు మించి వాడినప్పుడు ,మబ్బు వాతావరణం ఉన్నప్పుడు ఆశిస్తుంది అని వివరించారు. యూరియా వాడకాన్ని తాత్కాలికంగా ఆపాలని, తెగులు ఆశించిన పొలంలో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచరాదని తెలిపారు.దీని నివారణకు ఒక లీటర్ నీటికి ప్లాంటోమైసిన్ ఒక గ్రాము మరియు కాపర్ హైడ్రాక్సైడ్ రెండు గ్రాములు కలిపి 15 రోజులు వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి అని ,అంకుర దశలో పొటాష్ 10 నుంచి 15 కిలోలు ఎకరాకు వేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. డా.సీతారామ శర్మ, డా. రోజా, డా. సునీత,వ్యవసాయ సహాయకుడు ప్రభాస్,రైతులు పాల్గొన్నారు.

# బంద్ ప్రశాంతం



**యు.కొత్తపల్లి. ఆగస్టు 21 ప్రభాతవార్త :**
ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మండలంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జేఏసీ పిలుపు మేరకు మండల మాలమహానాడు ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బందు విజయవంతమైంది. మండల పరిధిలో ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాలు మూయించి వేశారు.ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సలాది బాబులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, 341ఆర్టికల్ సవరణ జరగకుండా వర్గీకరణ సాధ్యం కాదన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ సంఘాలు, రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నారు. ఉత్తర భారతదేశంలో కూడా మాదిగలంతా వర్గీకరణ వ్యతిరేకాస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ విభజనను విరమించుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో దడాల ప్రసాద్, బత్తుల రాంజీ, మలక శ్రీనివాస్, కాటూరి నాగేశ్వరరావు, వడ్డీ రాజేశ్వరరావు, రాజాల రాజు, టి. ఆనంద్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# లాభదాయక పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలి

## -జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయ్ కుమార్

**గండేపల్లి ఆగస్టు 21 (ప్రభాతవార్త):**
వ్యవసాయ భూములు ఖాళీగా ఉండకుండా లాభదాయక పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయ్ కుమార్ సూచించారు. బుధవారం గండేపల్లి మండలం వ్యవసాయ అధికారి కార్యాలయం లో క్షేత్ర స్థాయి సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుకు అనుకూలంగా ఉండే ఏ భూమీ ఖాళీగా ఉండకుండా అనుకూలమైన-లాభదాయక పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలని ఈ-పంట నమోదు సెప్టెంబర్ 10 నాటికీ పూర్తి చేయాలని ఆదేశించారు.గాప్(మంచి వ్యవసాయ పద్ధతులు)-పొలంబడి సమర్థంగా నిర్వహించి రైతులు ఆరోగ్యకరమైన పంట పండించేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట జగ్గంపేట -హబ్ ఏవో-కరుణాకరరాజు, జిల్లా వనరులు కేంద్రం ఏవో-సంజీవ్ కుమార్, మండలం ఏవో సద్గురు మూర్తి ఉన్నారు.

# ముంపు బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం పంపిణీ.



**మామిడికుదురు.ఆగస్టు21 ప్రభాతవార్త.**
మండలంలోని లూటుకుర్రు గ్రామంలో గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల ముంపు బారిన పడిన 80 బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సహాయాన్ని గ్రామ సర్పంచ్, పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు ఆడబాల తాతకాపు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విల్ల సుబ్బారావు, బోనం బాబు,మద్దాల నాగబాబు,వార్డు సభ్యులు వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి సురేష్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా శంఖవరంలో బంద్



**శంఖవరం ఆగస్టు 21 ప్రభాతవార్త**
ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మండల కేంద్రం శంఖవరంలో జై భీమ్ యూత్, దళిత ప్రజా సమితి ఆధ్వర్యంలో దళితులు బుధవారం భారత్ బంద్ పాటించారు. శంఖవరంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, దుకాణాలను దళిత యూత్ సభ్యులు మూసివేయించి, బంద్ పాటించారు. తొలుత శంఖవరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం దళిత యూత్ సభ్యులు బంద్ చేపట్టారు. ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును నిరసిస్తూ దేశ వ్యాప్తంగా దళిత సంఘాలు, పలు రాజకీయ పార్టీలు ఇచ్చిన భారత్ బంద్ పిలుపుకు మద్దతు ప్రకటిస్తూ శంఖవరం మండలంలో బంద్ పాటిస్తున్నట్లు దళిత ప్రజా సమితి కాకినాడ జిల్లా అధ్యక్షుడు బత్తిన తాతాజీ పేర్కొన్నారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శంఖవరం, కత్తిపూడి గ్రామాల్లో అన్నవరం ఎస్ఐ కిశోర్ నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బంద్ లో పులి సుధాకర్, కానేటి వెంకటరమణ, సికోలు దుర్గాప్రసాద్, కానేటి సాల్మన్ రాజ్, రాయి అనిల్ కుమార్, గుద్దాటి ఆఫీస్, బల్ల టఫాన్, సికోలు నాగు, బోడపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



**నిమిషంలో ఒక అమ్మాయి 19 సార్లు కళ్ల ఆర్పితే, అబ్బాయిలు 11 సార్లు మాత్రమే రెప్పవేస్తారట. అంతేకాదు, అమ్మాయిల కంటిపాప పెద్దగానూ ఉంటుందట.**

# ఆఫీసులో ఒత్తిడి తగ్గుతుందిలా..

ఆఫీసులో ఒత్తిడి తగ్గుతుందిలా.. మారిన జీవనశైలితో ప్రతి ఒక్కరిపైనా పని ఒత్తిడి ఎక్కువ ఉంటోంది. అయితే, మగవారితో పోల్చి చూసినప్పుడు ఆడవాళ్లు ఎక్కువగా దీని బారిన పడుతుంటారు. ఈ విషయం తాజాగా యువర్ దోస్త్ అనే సంస్థ ఎమోషనల్ వెల్‌నెస్ స్టేట్ ఆఫ్ ఎంప్లాయీస్ పేరుతో 5000 మంది భారతీయ నిపుణులపై చేసిన సర్వేలో వెల్లడైంది. ఇదే కాదు మరెన్నో అధ్యయనాలూ ఈ విషయాన్నే చెబుతున్నాయి.

కుటుంబ బాధ్యతలు, ఆఫీసు పనులు భారం మధ్య సమన్వయం చేసుకోవడంలో ఇబ్బందులు, ఇతరత్రా కారణాలు వంటివెన్నో ఒత్తిడికి కారణాలు. అయితే, ఈ పరిస్థితి నుంచి త్వరితగతిన బయటపడాలంటే.. విధులు నిర్వర్తించే వాతావరణం ఆహ్లాదంగా, సౌకర్యంగా ఉండాలి. ఒకవేళ అలా లేదంటే.. అందుకు తగ్గట్లు మార్చుకోండి. మొదట మార్చాలింది కుర్చీనే. ఎందుకంటారా? వంగిపోయినట్లుగా కూర్చుంటే కాలక్రమంలో మీ భంగిమ మారుతుంది. వెన్నుపై ఒత్తిడి పెరిగి సయాటికా, స్పాండిలైటిస్ వంటి సమస్యల బారి పడే ప్రమాదం ఉంది. అందుకే, అది మీ వీపు భాగానికి ఆసరా ఇవ్వడంతో పాటు పాదాలు నేలను తాకాలని గుర్తుంచుకోండి. మీ డెస్క్‌ఆప్‌ని క్లీన్‌చేయండి. ప్రతి ఫైల్‌నీ ఆర్గనైజ్ చేసుకోండి. ఇవన్నీ చిననన విషయాల్లానే అనిపిస్తాయి కానీ ఎక్కువ ప్రభావం చూపిస్తాయి.

❖ కొందరు మహిళలు.. తమ శరీరానికి కావలసిన పోషకాలు అందుతున్నాయో లేదో సరిచూసుకోరు. ఇంకొందరు ఏది పడితే అది తినేస్తారు. ఇవన్నీ మీలో శక్తి స్థాయుల్ని తగ్గించేవే. ఈ తీరు ఒత్తిడితో పాటు మరికొన్ని అనారోగ్యాల బారినా పడేలా చేస్తుంది. అలాకాకుండా బ్యాగులో చిన్న చిననన బాక్సుల్లో నట్స్‌చ, సీడ్స్ వంటివి పెట్టుకుంటే సరి. ఇవి మీలో ఎనర్జీ తగ్గనీయవు. స్ట్రెస్ బారిన పడనివ్వవు.

❖ ఎంత పని ఒత్తిడిలో ఉన్నా.. షార్ట్ బ్రేక్ తీసుకోండి. లేదంటే కండరాలు పట్టేస్తాయి. గంటకోసారైనా అటూ ఇటూ నాలుగడుగులు వేస్తే సరి. అయితే. అలాగని పదే పదే కాఫీ, టీలు తాగేయొద్దు. బదులుగా ఓ కప్పు వేణ్ణీళ్లు లేదంటే నరగీన్‌టీ ఎంచుకోండి.

వీటితో పాటు పనికి సరైన ప్రణాళిక వేసుని, వాటిని సకాలంలో పూర్తి చేసుకోవాలి. దీంతో పాటు శారీరక దృఢత్వాన్నీ, మానసిక బలాన్నీ పెంచుకోవడానికి యోగా, ధ్యాననం వంటివి చేయాలి. ❑

# ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తూ..

**జీవితంలో ఎన్నో చేయాలనుకుంటాం.. అయితే అందరికీ అన్నీ సాధ్యం కాకపోవచ్చు. కానీ శృతీ హెగ్డే అలా కాదు..** పట్టు వదలని విక్రమార్కుడి మాదిరిగా తనకు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తోంది. డాక్టర్‌గా, మోడల్‌గా, అందాల రాణిగా, నటిగా.. ఇలా తన అభిరుచుల్ని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటోంది. అదీ తనకెదురైన అనారోగ్యాన్ని జయించి మరీ! అయితే ఇటీవలే మరో ఘనత సాధించింది శృతి. అయిదడుగుల ఆరంగుళాలు లేదా అంతకన్నా తక్కువ ఎత్తుండే అమ్మాయిల కోసం ప్రత్యేకంగా నిర్వహించే 'మిస్ యూనివర్సల్ పెటైట్' కిరీటం అందుకొని.. ఈ అందాల పోటీ గెలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. మనం పడిన కష్టం ఎప్పటికీ వృథా కాదు అంటోన్న ఈ అందాల రాణి కథ మీరూ చదివేయండి.

**స్కిన్ డాక్టర్...** కర్ణాటకలోని హుబ్లీలో పుట్టి పెరిగింది శృతి. ఒక రంగంలో స్థిరపడ్డాం అని అక్కడితో ఆగిపోకుండా విభిన్న అంశాల్లో రాణించాలని చిన్న వయసు నుంచే అనుకునేదామె. ఈ క్రమంలోనే డాక్టర్ కావాలని కలలు కంది డెర్మటాలజీలో డిగ్రీ పూర్తిచేసిన ఆమె ప్రస్తుతం ఇదే విభాగంలో ఎండి చేస్తోంది. మరోవైపు స్థానిక ఆస్పత్రిలో చర్మ వైద్య నిపుణురాలిగానూ పనిచేస్తోంది. వైద్య వృత్తి సవాలుతో కూడుకున్నది. నిర్ణీత పనివేళలతో సంబంధం లేకుండా కొన్నిసార్లు ఎక్కువ గంటలు పనిచేయాల్సి రావచ్చు. నేనైతే ఒక్కోసారి 36 గంటలపాటు ఆస్పత్రిలోనే గడపాల్సొస్తుంది. చిన్నప్పట్నుంచి ఇలాంటి సవాళ్లతో కూడిన వృత్తిలోనే స్థిరపడాలనుకున్నా.. అందుకే ఈ వృత్తిలో నాకు సంతోషం, సంతృప్తి దొరుకుతున్నాయి. అంటోంది శృతి. 2018 నుంచి చర్మ వ్యాధి నిపుణురాలిగా కొనసాగుతోన్న ఆమె.. మరోవైపు తన అభిరుచులు, ప్రవృత్తుల పైనా దృష్టి సారిస్తోంది.

**గర్భాశయ సమస్యతో.....** శృతి ఒకెట్ లిస్ట్‌లో అందాల పోటీల్లో పాల్గొనడం కూడా ఒకటి. ఈ క్రమంలోనే ముందుగా మోడలింగ్‌లోకి ప్రవేశించిన ఆమె.. 2018లో 'మిస్ ధార్వాడ్ పోటీల్లో పాల్గొని విజయం సాధించింది. తొలి కంటెస్ట్‌లోనే అందాల కిరీటం అందుకోవడంతో ఆత్మవిశ్వాసం రెట్టింపైందంటోన్న శృతి.. ఈ జర్నీలో పలు జీవిత పాఠాలూ నేర్చుకున్నానంటోంది. మధ్య తరగతికి చెందిన కుటుంబాల నుంచి వచ్చిన చాలామంది అమ్మాయిలకు అందాల కిరీటం గెలవడమనేది ఓ కల. ఈ పోటీల్లో పాల్గొనడం వల్ల నన్ను నేను అత్యుత్తమంగా మలచుకోగలిగా ఎలాంటి పరిస్థితిలైనా ఎదుర్కోగలగే తత్వం నాకు అలవడింది. పలు జీవిత పాఠాలూ నేర్చుకోగలగా. నిండైన ఆత్మవిశ్వాసంతో తదుపరి పోటీలకు సిద్ధమవ్వాలనుకున్నా. కానీ ఇదే సమయంలో నా గర్భాశయంలో కణతులున్నాయన్న విషయం బయటపడింది. ఆపై దీనికి సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్నా. దీన్నుంచి పూర్తిగా కోలుకోవడానికి నాకు రెండేళ్లు పట్టింది. ఈ గ్యాప్‌తో నా అందాల పోటీల కెరీర్ ముగిసిపోయిందనుకున్నా కానీ ఈ సమయంలో మా



అమ్మే నాకు అండగా నిలిచింది. నన్ను ప్రోత్సహించింది. అందాల పోటీల కోసం నన్ను నేను మరింత మెరుగు పరుచుకోవడానికి నడక, భాష, ఫ్యాషన్ వంటి విషయాల్లో శిక్షణ తీసుకున్నా. ఇలా పూర్తి సన్నదమయ్యాకే గతేడాది మిస్ ఆసియా ఇంటర్నేషనల్ ఇండియా 2023 పోటీల్లో పాల్గొని రెండో రన్నరప్‌గా నిలిచా.. అంటూ జీవితంలో తానెదుర్కొన్న ఒడిదొడుకుల్ని గుర్తు వచ్చింది.



**తొలి విజయం ...** శాస్త్రీయ నృత్యంలోనూ ప్రవేశమున్న శృతి.. ఆయా సందర్భాల్లో పలు నృత్య ప్రదర్శనలూ ఇస్తుంటుంది. అంతేకాదు.. అందాల పోటీలతో గుర్తింపు సాధించుకున్న ఆమెకు నటిగానూ పలు సీరియళ్లు, సినిమాల్లో అవకాశాలొస్తున్నాయి. ఇప్పటికే శరనార శక్తి అనే కన్నడ చిత్రంలో గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ క్వీన్.. ప్రస్తుతం జనుమదాత అనే మరో చిత్రంలో నటిస్తోంది. 2009 నుంచి నిర్వహిస్తోన్న ఈ పోటీల్లో భారతీయ మహిళలు పాల్గొన్నా ఇప్పటివరకు కిరీటం గెలవలేదు. అలాంటిది ఈసారి శృతి ఈ అందాల కిరీటం గెలుచుకొచ్చింది. తద్వారా ఈ పోటీల్లో విజయం సాధించిన తొలి భారతీయురాలిగా కీర్తి గడించింది. అనారోగ్యం నుంచి కోలుకున్నాక మళ్లీ అందాలపోటీల్లో రాణించలేనేమో అనుకున్నా. కానీ అమ్మ ప్రోత్సాహంతో తిరిగి కిరీటాల వేట మొదలుపెట్టా. మోడలింగ్, నటనలోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నా. మనం పడిన కష్టం ఎప్పటికీ వృథాకాదు. నా ప్రయాణంలో నేను తెలుసుకున్న పాఠమిది!ఏకకాలంలో ఇన్ని అంశాల్లో ఎలా రాణించగలుగుతున్నారా! అని చాలామంది నన్ను అడుగుతుంటారు. నచ్చితే ఏదీ కష్టమనిపించదు కదా! ప్రణాళిక ప్రకారమే అన్నింటినీ బ్యాలన్స్ చేసుకోగలుగుతున్నా.. అంటోంది అందాల రాణి. ❑





# సహజమైన మేకప్ చిటికెలో..

**ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా ముఖానికి తక్కువగా అయినా మేకప్ ఉండాలనుకుంటున్నారు. అదీ సహజంగా కనిపించాలని భావిస్తున్నారు. ఇలాంటి వారికోసమే ఈ చిట్కాలు.**

మేకప్ వేయడానికి ముందఉ చర్మాన్ని దానికి అనువుగా మార్చుకోవాలి. చర్మం నిర్జీవంగా ఉంటే ఎబ్బెట్టుగా ఉంటుంది. తేమను అందించాలి. ఇందుకోసం రెండు ఐసు ముక్కల్ని తీసుకుని చర్మంపై రుద్దాలి. ఐదు నిమిషాలు ఇలా చేసి.. ఆపై ముఖానికి మాయిశ్చరైజర్ రాయాలి. ఇలా చేయడం వల్ల చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది.



✦ ముఖంపై ప్యాచ్‌లూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారిత కన్సీలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్న వాటిని ఎంచుకోండి. కన్సీలర్, ప్రైమర్‌లని వేసేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల చర్మంపై సరిగ్గా పరుచుకుంటాయి.



✦ గ్లాసీ మేకప్, నేచురల్ లుక్‌ని కోరుకునేవారు ఫౌండేషన్, కన్సీలర్, ప్రైమర్ వంటి రెండు మూడు రకాలన్నీ కలిపి ఒక్కటిగా ఉన్న మేకప్ ఉత్పత్తులు దొరుకుతున్నాయి. వాటిల్లో నాణ్యమైన రకాన్ని ఎంచుకోండి.

✦ నీటి ఆధారిగ మస్కారా, కాజల్ వంటివి ముఖాన్ని ఎక్కువ సేపు తాజాగా ఉంచుతాయి. ఇషాడో వేయకపోయినా కళ్లకు నాటుక మాత్రం తప్పనిసరిగా పెట్టడం మరిచిపోవద్దు. పెదాలకు కలర్‌ఫ్‌ల్ మాయిశ్చరైజర్ కలిసి ఉననన లిప్‌గ్లాస్‌ని ఎంచుకోండి పెదాలు పొడవ్వవు. అందంగానూ కనిపిస్తాయి. ❑

# అందమైన ఎనామిల్ గాజులు





బంగారం మెరుపులూ, రాళ్ల ధగధగలూ.. నవరత్నాల నగిషీలు.. అద్దిన నగలు బీరువాలో ఎన్నున్నా కొత్త ఫ్యాషన్లకోసం ఎదురుచూడటం ఆడవారికి అలవాటే! ఎందుకంటే కాలంతో పాటు వచ్చే ట్రెండ్‌లనూ అందిపుచ్చుకుంటేనేందం మరి. అలా ఇప్పుడు కొత్తగా ఏమొచ్చాయనే కదా మీ సందేహం అదేనండీ ఎనామిల్ కోటెడ్ జ్యూయెలరీ. దానిదే హవా ఇప్పుడు, తొంభయ్యో దశకంలో ఆకుపచ్చ, నీలం, ఎరుపు.. వంటి ఎనామిల్ రంగుల్ని పసిడి వన్నెలతో మెరిసిపోయే నగలపై చుక్కల్లా అద్దేవారు. ఆపెయింటే ఇప్పుడు ఆధునిక రూపంతో అలరిస్తోంది. గాజులు, ఉంగరాలపై డిజైన్లలా అల్లుకుపోతోంది. పౌడర్ రూపంలో దొరికే ఎనామిల్‌ని, ఫైన్‌ఆయిల్ మిశ్రమంతో కలిపి దాన్ని ఆయా లోహపు ఆభరణాలమీద వేసికాలుస్తారు. అప్పుడిది కాంతిమంతంగా కనిపిస్తుంది. నిజానికి ఈ పెయింట్ ఈనాటిది కాదండోయ్.. 13వ శతాబ్దం నుంచే ఉనికిలో ఉందట. ఇది ఫైన్ ఆర్ట్ జ్యూయలరీ, సాధారణ నగల మధ్య అంతరాన్ని తగ్గిస్తుందని తయారీదారులు భావిస్తారు. వినియోగారులేమో సింపుల్‌గా, స్టైలిష్‌గా ఉండటంతో వీటిపై మనసుపారేసుకుంటున్నారు.







# రసం పొడి

మనలో చాలా మందికి పప్పుచారు అంటే ఎంత ఇష్టమో రసం కూడా అంతే ఇష్టం. ముఖ్యంగా తమిళుల రసం మరీ మరీ బాగుంటుంది. అయితే రసం పౌడర్ బయట కొనుకోనకవాల్సిన అవసరం లేకుండా ఇట్లోనే సులువుగా చేసుకోవచ్చు. ఏమేం కావాలంటే కందిపప్పు, శనగపప్పు, జీలకర్ర మిరియాలు పావు కప్పు చొప్పున, ధనియాలు అర కప్పు, ఏడెనిమిది ఎండు మిరపకాయలు, ఇగువ, పసుపు చెంచా చొప్పున తీసుకుంటే పావు కిలో



రసం పొడి తయారవుతుంది.

**ఎలా చేయాలంటే:** ముందుగా శనగ, కందిప్పులపు వేయించి తీయాలి. అదే కడాయిలో ధనియాలు వేయించాలి. అవి తీసి జీలకర్ర, తర్వాత మిరియాలు వేయించాలి. ఆ తర్వాత మిరపకాయలు, కరివేపాకు కలిపి వేయించాలి. ఇలా ఒకదాని తర్వాత ఒకటిగా వేయించాలి. చల్లారాక మిక్సీ జార్‌లో వేయాలి. వాటికి ఇంగువ, పసుపు జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే రసం పొడి తయారైపోతుంది. దీన్ని తడి లేని, గాలి చొరబడని సీసాలో నిలువ చేసుకుంటే క్షణాల్లో ఘుమఘుమలాడే రసం ఏసుకోవచ్చు. రసం నోఇకి హితవుగానూ ఉంటుంది. తిన్నది తేలిగ్గా జీర్ణముతుంది కూడా. ❑

# సాయి లీల విచిత్రం

సాయిబాబా మహా సమాధి చెందక పూర్వం ఆయన జీవిత చరిత్రకారులు కొద్ది మందే. అలాగే చిత్రకారులు కూడా చాలా కొద్దిమందే. అందుకనే ఆ చరిత్రకారులకు చక్కటి పేరు వచ్చింది. 1914 ఏప్రిల్ బొంబాయి నుండి ఎ ఎం.రామకృష్టరావు అనే చిత్రకారుడు వచ్చి సాయిబాబాను దర్శించాడు. సాయినాథుని తేజస్సు ఆ చిత్రకారుని పులకింప చేసింది. చిత్రకారుడు పులకరిస్తే, ఆ పరవశం ఆయన అప్పుడు చిత్రించిన చిత్రంలో నిరంతరం కానవస్తుంది. రామకృష్ణారావు 2 1/2, 2 1/2 చిత్రాన్ని చిత్రించాడు. దానిని కాక సాహెబ్ దీక్షిత్, కాకా మహాజని మొదలైన వారెందరో చూచి ఆనందించారు.ఆ చిత్రం జూన్ 7, 1914న పూర్తయింది. ఇక ఆ చిత్రాన్ని సాయిబాబాకు చూపి ఆమోద ముద్రపొందాలి. గతంలో ఎవరో చిత్రకారుడు శ్యామా వద్దకు వచ్చి సాయిబాబా చిత్రాన్ని గీస్తాను, సాయిబాబా అనుమతి ఇప్పించండి అని కోరాడు. సాయిబాబా వద్దకు వెళ్లి అనుమతి అడిగాడు శ్యామా. నా చిత్రం దేనికి? నీ చిత్రమే గీయించుకో? అని సాయి అన్నారు. ఇక రామకృష్ణారావు గీసిన చిత్రం గతి ఎలా ఉంటుందో అని ఆ చిత్రాన్ని చూసిన భక్తులు తల్లడిల్లారు. ఏదైతే అది కానీ అని ఆ చిత్రాన్ని తెచ్చి ద్వారకామాయిలో ఉంచి, తెల్లని వస్త్రాన్ని కప్పారు. మునుపటిలాగే శ్యామా సాయి వదనదకు పోయి 'ఈ చిత్రకారుడు మీ చిత్రాన్ని గీసాడు. మీరు చూస్తారా' అని ప్రశ్నించాడు. ప్రశ్న పూర్తి కాకుండానే సాయి బాబా ఏది ఆ చిత్రం? నా ముందుకు తే? నా చిత్రాన్ని ఎందుకు గీసారు? పట్టుకురా అన్నాడు. సాయికి కోపం



వచ్చిందని అందరూ గ్రహించారు. చిత్రాన్ని సాయినాథుని ముందుకు తెచ్చారు కండ్లను గుండ్రంగా తిప్పుతూ సాయి, సటకాతో ఆ చిత్రం వైపు గిరుక్కున తిరిగాడు. సటకాతో పొడిచేవాడే..కానీ, ఆగి పోయాడు సాయి. వెంటనే శ్యామా దేవా ఈ చిత్రాన్ని ఏం చేయమంటారు అని ప్రశ్నించాడు. అప్పుడు బాబా అక్కడే ఉన్న చోటు భయ్యాతో ఈ చిత్రాన్ని తీసుకువెళ్ళు. నీవు పట్టనదంతా బంగారు అవుతుంది. అన్నారు సాయి. ఆ చిత్రాన్ని హార్దాకు తీసుకు పోయాడు చోటు భయ్యా. ఇది ఆనందమే రామ కృష్ణారావుకు. సాయి లీల విచిత్రం - సాయి చేష్ట విచిత్రం. విచిత్రం ఏమిటంటే సాయి చిత్ర దర్శనం ఆనందరాయకం.

- యం.పి.సాయినాథ్



ఆధ్యాత్మికం


# హఠాత్తుగా మత్తుమానినా ప్రమాదమే !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : నేను ఒక పేరున్న ఆసుపత్రిలో ఏడాది క్రితం నర్సుగా చేరాను. మాదక ద్రవ్యాల వాడకం మనిషిని నిర్వీర్యం చేస్తుందని తెలుసు అలాగే హఠాత్తుగా మానేసినా సమస్యలు వస్తాయని చదువుకున్నాను. అయితే తీవ్రమైన వ్యసన పరులు హఠాత్తుగా మానేస్తే ప్రాణాంతకంగా పరిణమిస్తుందని ప్రత్యక్షంగా తెలిసింది. ఇటీవల ఒక అబ్బాయి డ్రగ్ (గంజాయి) దొరక్క తీవ్రమైన అనారోగ్యానికి గురై మరణించాడు. నెల రోజులో మా ఆసుపత్రిలో ఆరుగురు ఆడ్మిట్ అయ్యారు. అందులో ఇద్దరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో పొరుగు రాష్ట్రంలో ఉన్న ప్రముఖ ఆసుపత్రికి తరలించారు. ఇందులో ఇద్దరు అమ్మాయిలు ఉండటం ఆశ్చర్యాన్ని కలిగించింది. తరువాత కొందరి ద్వారా సమాచారం సేకరిస్తే అబ్బాయిలలాగే కొందరు అమ్మాయిలు కూడా వ్యసానలకు బానిసలు అవుతున్నారని తెలిసింది. పెద్ద పెద్ద నగరాలతో పాటు మండల కేంద్రాలలో కూడ యువత వ్యసనాల బారిన పడుతున్నారని తెలిసింది. దీనిపై ప్రతికలలో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే మత్తు బానిసలకు చికిత్స చేసి బాగు చేయడం, మత్తుకు దూరమైతే వచ్చే సమస్యలకు చికిత్సా పద్ధతులపై సమాజంలో సరైన అవగాహన లేదనిపిస్తోంది. మత్తు బానిసల్లో తీవ్రమైన శారీరక మానసిక రుగ్మతలు తలెత్తుతాయి అలాగే హఠాత్తుగా మానేసినా పలు సమస్యలు తలెత్తుతాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి అయిన ఈ తరుణంలో ఉన్న మతిని పోగొట్టుకుంటున్న యువతను దారిలో పెట్టడానికి ఏమి చేయాలి. వ్యసనాలు మాన్పించడంలో తల్లితండ్రులు, విద్యా సంస్థలు ప్రభుత్వం ఎలా వ్యవహరించాలి అన్న విషయాలపై కొంత అవగాహన కల్పించగలరు.

- ఒక సోదరి, తిరుపతి.



జబాబు : అమ్మా మీకున్న సామాజిక స్పృహకు కృతజ్ఞతలు ఆధునిక యువతలో కొద్ది మంది మత్తుకు బానిసలు అవుతున్న మాట వాస్తవమే. వ్యసనాలు అన్నవి పూర్వం నుంచి ఉన్నాయి. అయితే ఇప్పుడు పెరిగాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. మత్తుకు బానిస అవడాన్ని కూడ ఒక మానసిక రుగ్మతగానే చూడాలి. వ్యసన పరులలో కొన్ని బలహీనతలు ఉంటాయి. మానసిక శారీరక, సామాజిక సమతుల్యత ఉన్నవారు ఎవరూ మత్తుకు బానిసలుకారు వ్యసనాల వల్ల మనిషి నిర్జీవం కాక తప్పదు. అయితే హఠాత్తుగా మత్తు పదార్థాలు మానేసినా, బలవంతంగా మాన్పించినా ప్రమాదకర పరిణామాలు తప్పవు. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో వ్యసనాలకు స్వస్తి చెప్పాలి. లేదంటే ప్రధానంగా నాడీ సంబంధమైన రుగ్మతలు తలెత్తుతాయి. ఒత్తిడి వైద్యుల పర్యవేక్షణలో వ్యసనాలకు స్వస్తి చెప్పాలి. ఒత్తిడి, ఆందోళన, అసహనం, డిప్రెషన్, కోపం, ఆవేశం లాంటి మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. కొందరిలో మతిస్థిమితం తప్పే అవకాశం ఉంది. అలాగే శరీర ఉష్ణోగ్రత పెరగడం, వాంతులు, విరేచనాలు, వికారం గుండెదడ లాంటి శారీర సమస్యలు తలెత్తుతాయి. అతి కొద్ది మందిలో గుండెపోటుకూడ రావచ్చు. ఏకాగ్రత కోల్పోవడం, మతిమరుపు, నిద్రసమస్యలు సహజంగా ఉంటాయి. కాబట్టి తీవ్రమైన వ్యసనపరులు డి-అడిక్షన్ కేంద్రాలలో చికిత్స పొందుతూ మత్తు పదార్థాల సేవనం మానేయాలి. వాడే పదార్థం, కాల వ్యవధి, పదార్థం మోతాదు, కుటుంబ చరిత్ర శారీరక స్థితిని బట్టి వైద్యులు చికిత్స అందిస్తారు. కాగా తల్లిదండ్రులు యువత మీద ఒక కన్నేసి ఉంచాలి. వారి ప్రవర్తనలో మార్పు కనిపించగానే సరిదిద్దాలి. అవసరం అయితే కౌన్సెలింగ్ చేయించాలి. విద్యాసంస్థలు, ప్రభుత్వం అవగాహన కల్పించాలి. సామాజిక సంస్థలుకూడ ముందుకు రావాలి. ప్రభుత్వం, పోలీసులు మత్తు పదార్థాలు దొరక్కుండా తగిన చర్యలు తీసుకోవాలి. యువత మంచి లక్ష్యాలను ఎంచుకుని వ్యసనాలకు దూరంగా ఉండాలి. ❑

వ్యధ

## 'సరిపోదా శనివారం' ప్రెస్ మీట్

నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ సరిపోదా శనివారం. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో ఎస్‌కె సూర్య పవర్ ఫుల్ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్- అడ్వెంచర్ ఇప్పటికే ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఆగస్టు 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మూవీ యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ప్రెస్‌మీట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మనం మధ్యలో ఒక ప్రామిస్, ఒక బాండ్ ఉంది. ఈ బాండ్‌ని ఇంకా ఇంకా బలపరిచే సినిమా సరిపోదా శనివారం అవుతుంది అన్నారు. ఈ సారి సినిమా హాళ్ల కాన్సర్ట్‌లా ఉంటుంది అన్నారు. ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత దానయ్య బ్యానర్ నుంచి వస్తున్న ఈ సినిమా తెలుగు స్టేట్స్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌లో పార్ట్ చేసినందుకు థాంక్స్ దానయ్య అన్నారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, గ్యాంగ్ లీడర్ తర్వాత నానికి జోడిగా ఈ సినిమాతో రావడం ఆనందంగా ఉంది. డివివి ప్రొడక్షన్‌లో ఈ సినిమాతో పాటు ఓజీతో మళ్లి వస్తున్నాను. ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ప్రొడ్యూసర్ డివివి దానయ్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం ఆగస్టు 29న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేయబోతున్నాం. సినిమా చూశాను. చాలా బాగా వచ్చింది. ఈ సినిమా ఇంతబాగా రావడానికి నాని మొదటి నుంచి చివరి వరకూ చాలా బాగా చేశారు. డైరెక్టర్ కూడా అద్భుతమైన కథ రాశారు. గొప్పగా తీశారు అన్నారు.



## 'తెలుసు కదా' షూటింగ్‌లో శ్రీనిధి శెట్టి

స్టాక్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ న్యూ మూవీ తెలుసు కదా రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారు. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ లావిష్‌గా నిర్మిస్తున్న ఈ సినిమా మొదటి షెడ్యూల్‌లో సిద్ధూ జొన్నలగడ్డ, రాశి ఖన్నాలపై టాకీతో పాటు సాంగ్‌ని షూట్ చేశారు. తాజాగా కొత్త షెడ్యూల్ స్టార్ట్ అయ్యింది. ఈ కొత్త షెడ్యూల్‌లో హీరోయిన్ శ్రీనిధి శెట్టి జాయిన్ అయ్యింది. ఈ షెడ్యూల్‌లో చాలా కీలకమైన సన్నివేశాలని షూట్ చేస్తున్నారు. నిర్మాత టివి విశ్వప్రసాద్ ఈ సినిమాని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. థమన్ ఎస్ సంగీతం అందించగా, జ్ఞాన శేఖర్ బాబా సినిమాటోగ్రఫీని హ్యాండిల్ చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఎడిటర్. బిజీ ప్రొడక్షన్ డిజైనర్లలో ఒకరైన అవినాష్ కొల్లా ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్. శ్రీతల్ శర్మ కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. నటీనటులు: సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్ష. రచన, దర్శకత్వం: నీరజ కోన, నిర్మాత: టిజి విశ్వప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: థమన్ ఎస్, డిఓపి: జ్ఞాన శేఖర్ బాబా, ఎడిటర్: నవీన్ నూలి, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, కాస్ట్యూమ్ డిజైనర్: శీతల్ శర్మ.





కాజల్ అగర్వాల్ నయా లుక్

## 'ఉరుకు పటేల' లిరికల్ పాట రిలీజ్

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల. తేజస్ చేస్తోన్న తాజా చిత్రం ఉరుకు పటేల. గెట్ ఉరికిఫైడ్ సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సెప్టెంబర్ 7న ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, పట్నం పిల్లా అనే సాంగ్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఉరుకు పటేల సినిమా నుంచి ఓరి మాయలోడా అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.

ప్రముఖ హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా సాంగ్ విడుదలైంది. హీరో ప్రేమలో పడిన హీరోయిన్ తన మనసులోని ప్రేమను తెలియచేసే సందర్భంలో వచ్చే పాట ఇది. ప్రవీణ్ లక్కరాజు సంగీత



సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రంలో ఓరి మాయలోడా..పాటను స్ఫూర్తి జితేందర్ పాడగా, శ్రీనివాస మౌళి రాశారు. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## దీపావళికి 'లక్కీ భాస్కర్'

వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ మహానటి, సీతారామం వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు లక్కీ భాస్కర్ అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న



ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. దుల్కర్ సల్మాన్ అభిమానులు మాత్రమే కాకుండా సినీ ప్రేమికులు కూడా లక్కీ భాస్కర్ విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దానికి తోడు ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'శ్రీమతి గారు' గీతం, టైటిల్ ట్రాక్‌తో పాటు, టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో ప్రేక్షకులలో సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. ఇక ఈ చిత్రాన్ని మొదట సెప్టెంబర్ 7వ తేదీన విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే ఇప్పుడు దీపావళి పండుగ కానుకగా విడుదల చేయాలని నిర్ణయించారు. దీపావళి సందర్భంగా ఈ చిత్రం అక్టోబర్ 31న థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. లక్కీ భాస్కర్ కోసం ఇంతలా ఎదురుచూస్తున్న అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు చెబుతూనే, నిర్మాణాంతర కార్యక్రమాలు పూర్తి చేయడానికి అదనపు సమయంపడుతుందని, అందుకే విడుదల తేదీ మారిందని నిర్మాణ సంస్థ వివరించింది. వెండితెరపై ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించడం కోసం, డబ్బింగ్ సహ అన్ని సాంకేతిక విభాగాల విషయంలో ఎక్కడా రాజీపడకుండా పనిచేస్తున్నట్లు తెలిపింది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ చిత్రాన్ని ప్రతి భాషలో మాతృ భాష అనుభూతిని అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. చిత్ర విడుదలను వాయిదా వేయడం కష్టమైనప్పటికీ, ఈ నిర్ణయం సినిమాకు మేలుచేస్తుందని నిర్మాతలు భావిస్తున్నారు. లక్కీ భాస్కర్ చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు బంగ్లాన్ ఈ చిత్రం కోసం 80ల నాటి ముంబైని పునర్నిర్మించారు. ఈ చిత్రంలో ఆయన అద్భుత పనికి అవార్డులు అందుతాయని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు. ఛాయాగ్రహకుడు నిమిష్ రవి కెమెరా పనితనం దర్శకుని ఊహకు ప్రాణం పోసింది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## 'ఆయ్' ఫన్ ఫెస్టివల్‌లో నాగ చైతన్య

మ్యాడ్ ఫేమ్ నార్నే నితిన్, నయన్ సారిక హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'ఆయ్'. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం ఆగస్టు 15న రిలీజైంది. తొలి ఆట నుంచే ఈ ఫన్ ఎంటర్‌టైనర్ ఆయ్ ప్రేక్షకాదరణతో పాజిటివ్ టాక్ తెచ్చుకుని థియేటర్స్‌లో సందడి చేస్తోంది. సినీ ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీలు కూడా ఆయ్ సినిమాను చూసి అద్భుతమంటూ చిత్ర యూనిట్‌ను అభినందిస్తున్నారు. ఇప్పటికే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్‌టిఆర్ చిత్ర యూనిట్‌ను ప్రత్యేకంగా కలిసి విషెష్ అందించారు. ఇప్పుడు ఆయ్ ఫన్ ఫెస్టివల్‌లో మరో క్రేజీ టీమ్ కూడా



జాయిన్ అయ్యింది. అదే 'తండేల్' టీమ్. యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, వెర్సటైల్ యాక్ట్రెస్ సాయి పల్లవి ఈ సినిమాను ప్రత్యేకంగా వీక్షించి చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగ చైతన్య, సాయి పల్లవి, నిర్మాత బన్నీ వాస్, దర్శకుడు అంజి కె.మణిపుత్ర, అంకిత్ కొయ్య, రాజ్ కుమార్ కసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలి ఆట నుంచి మంచి మౌత్ టాక్‌తో వరుసగా షోలు, స్క్రీన్లు పెరుగుతూ వస్తున్నాయి. ఈ సినిమా చూసి ఓ చక్కని సినిమాను చూశామనే ఫీలింగ్‌తో జనాలు బయటకు వస్తున్నారు. ప్రేక్షకుల నుంచి వస్తున్న ఈ ఆధారణపై చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. మొదటి రోజు అరవై లక్షల గ్రాస్ వస్తే, నాలుగో రోజుకు 2.2 కోట్ల గ్రాస్ వచ్చింది. తొలిరోజుతో పోలిస్తే మూడు వందల రెట్లు ఎక్కువగా వసూళ్లు వచ్చాయి. ఇలా రోజు రోజుకి సినిమా కలెక్షన్స్ పెరుగుతుందంటే సినిమాకు ఉన్న ఆదరణేంటో అర్థం చేసుకోవచ్చు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా గోదావరి బ్యాక్ డ్రాప్‌లో ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఆయ్ చిత్రం రూపొందింది. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు.

## 'ఉత్సవం' మెలోడీ సాంగ్

దిలీప్ ప్రకాష్, రెజీనాకసాండ్రా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఇంపాక్ట్ ఫుల్ తెలుగు డ్రామా 'ఉత్సవం'. అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఉత్సవం నుంచి మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. స్టార్ కంపోజర్ అనూప్ రూబెన్స్ ఈ పాటని బ్యూటీ ఫుల్ సిగ్నేచర్ మెలోడీగా కంపోజ్ చేశారు. ట్యూన్ విన్న వెంటనే కనెక్ట్ అయ్యేలా ఉంది. సాంగ్ టైటిల్‌కి తగ్గట్టే మ్యారేజ్ వైబ్‌తో ఆర్కెస్ట్రా రైజేషన్ అద్భుతంగా ఉంది. అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ ఈ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. అర్మాన్ మాలిక్ తన వోకల్స్‌తో మెస్మరైజ్ చేశాడు. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా ఉంది. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం, అలీ, ప్రేమ, ఎల్.బి.శ్రీరామ్, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, ఆమని, సుధ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటర్. సెప్టెంబర్ 13న ఈ సినిమా విడుదల కానుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపి, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.



## ఆగస్టు 23న 'రేవు' విడుదల

వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడక్షన్‌పై నిర్మాత డా.మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మించారు. నిర్మాణ సూపర్ విజన్‌గా జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు. హరి నాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆగస్టు 23న రిలీజ్ కానుంది. రేవు ప్రెస్‌మీట్‌లో నిర్మాత మురళి గింజుపల్లి మాట్లా డుతూ, పిలువగానే ఈ ఈవెంట్‌కు వచ్చిన పాత్రికేయ కుటుంబానికి ధన్యవాదాలు. ఇప్పటికే ట్రైలర్, మూడు అద్భుతమైన పాటలు వచ్చాయి. ఇంకో పాట కూడా ఉంది. అది త్వరలోనే వస్తుంది. సినిమా రిలీజయ్యాక ఆ పాట చూసి మరింత ఎగ్జైట్ ఫీల్ అవుతారు అని అన్నారు. హరినాథ్ పులి..థ్యాంక్స్ టు తెలుగు మీడియా. ప్రతి ఈవెంట్‌కి వచ్చి మమ్మల్ని ఎలివేట్ చేస్తున్నందుకు ధన్యవాదాలు. సాంగ్స్, ట్రైలర్స్‌లో ఎంత ప్రామిసింగ్ కంటెంట్ ఉందో సినిమాలో కూడా అంతే ప్రామిసింగ్ కంటెంట్ ఉంది. రేవు సినిమా ఆగస్టు 23న



రిలీజ్‌కానుంది. థియేటర్లో ఈసినిమాని చూడండన్నారు. సీనియర్ జర్నలిస్ట్‌ప్రభు మాట్లాడుతూ, నాపాత్రికేయ కుటుంబానికి స్వాగతం. రేవు సినిమాని ఆగస్టు 23న తీసుకు రాబోతున్నాం. ఎప్పుడో సంవత్సరం క్రితం నేను ఒక అయిదు నిమిషాల ట్రైలర్ చూశాక ప్రేక్షకులకు నచ్చుతుంది. ఈ సినిమా అనే కాన్ఫిడెన్స్ ఏర్పడింది. ఆ తర్వాత రాంబాబు సినిమా చూసారు. మేమిద్దరం కలిసి మిత్రులు, ఎన్‌ఆర్‌ఐ, నిర్మాత మురళికి ఈ సినిమా చూపిస్తే వెంటనే ఈ సినిమాని నేనుచేస్తాను, రిలీజ్ చేస్తాను అని చెప్పారు. అంతకు ముందు డైరెక్టర్ హరినాథ్ పులి, మిగిలిన టీమ్ అంతా కలిసి డబ్బులు పోగేసుకొని ఈ సినిమాని ఒకదశకు తీసుకువచ్చాక మేము ఈ సినిమాలోకి వచ్చామన్నారు. సీనియర్‌జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ, ఇక్కడున్న వాళ్లంతా నా పాత్రికేయ మిత్రులే. హరినాథ్ పులి చేసిన ఈ రేవు సినిమా, అతని టేకింగ్ చూసాక రాంబాబుతో మాట్లాడి మా ఫ్రెండ్స్ అయిన మురళి గింజుపల్లి, నవీన్ పారుపల్లి లకు చెప్పి ఈ సినిమాను ఈ స్టేజి వరకు తీసుకొచ్చాము. 23న సినిమా రిలీజ్ అయ్యాక అందరితో పర్సనల్‌గా మాట్లాడతాను అని తెలిపారు.

## 'ఇండియన్ ఐడల్ సీజన్ 3'లో నవీన్ పోలిశెట్టి

ది కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ హీరో నవీన్ పోలిశెట్టి ఈజ్ బ్యాక్. గాయం నుంచి కోలుకున్న తర్వాత నవీన్ పోలిశెట్టి ఆహాలో అలరించారు. ఈ వారం తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 3, 21, 22వ ఎపిసోడ్‌లలో మరోసారి తన ఎనర్జిటిక్ ప్రజెన్స్ అదరగొట్టారు. షోలో నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌ని క్రియేట్ చేశారు. ట్యాలెంట్ పవర్ హౌస్ అయిన నవీన్ పోలిశెట్టి క్రేజీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎపిసోడ్ ఈ వారం రాబోతోంది. తన ఎనర్జి, డ్యాన్స్, కామెడీ టైమింగ్‌తో కంటెస్టెంట్స్, జడ్జ్‌లని మెస్మరైజ్ చేశారు. నవీన్ పడిన రెండు పాటలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఈ ఎపిసోడ్స్‌లో చాలా హైలెట్స్ ఉన్నాయి.నవీన్ గాయం నుంచి కోలుకున్న తన జర్నీని చెప్పిన తీరు చాలా స్ఫూర్తిని ఇచ్చింది. ఆ కష్టమైన క్షణాలని కూడా చాలా హ్యూమర్స్‌గా చెప్పడం అలరించింది.



కష్టాన్ని కూడా ఎంత తేలిగ్గా దాటొచ్చో నవీన్ చెప్పిన తీరు గిలిగింతలు పెడుతూనే హార్ట్ టచ్చింగ్‌గా అనిపించింది. ఇక ఈ ఎపిసోడ్‌లో నవీన్ పేల్చిన కామెడీ పంచులకు ఆడియన్స్ ఫిదా అయిపోయారు.

## తెలంగాణ ఉద్యమంలో టిడిఎఫ్‌ది కీలక పాత్ర: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు21:** తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టిడిఎఫ్) కీలక పాత్ర పోషించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టిడిఎఫ్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల లోగోను ఒక ప్రైవేటు హోటల్‌లో బుధవారం సాయంత్రం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలోనే కాదు తెలంగాణకు అవసరమైన ప్రతీసారి అన్ని రంగాల్లో అండగా టిడిఎఫ్ నిలుస్తుందన్నారు. వ్యవసాయంలో ఆధునిక మెలకువలను మన రైతాంగానికి చేరవేయడంతో పాటు ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం హెల్త్ క్యాంపులు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు, న్యాయ సేవలు, రూరల్ డెవలప్‌మెంట్, మహిళా సాధికారత, విద్య, వైద్య తదితర రంగాల్లో తెలంగాణ సమగ్ర వికాసానికి కృషి చేస్తుందని కొనియాడారు. నూతన ప్రభుత్వానికి అన్ని విషయాల్లో తోడ్పాటు అందిస్తామని, టిడిఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా సన్నాహాలు మొదలు పెట్టామని టిడిఎఫ్ నాయకులు తెలిపారు.

లోగో ఆవిష్క రించిన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ టి.రామ్మోహన్‌రెడ్డి, టిడిఎఫ్ యుఎస్‌ఏ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మణికొండ, ఎలెక్ట్ ప్రెసిడెంట్ భరత్ నరవెట్లా, ప్రతినిధులు శ్రీని గిలిపల్లి, శ్రవంత్ పోరెడ్డి, శ్రీనాథ్ ముస్కుల, మహేంద్ర గూడూర్, కీర్తి గున్న, టిడిఎఫ్ ఫౌండర్ ప్రెసిడెంట్ డిపిరెడ్డి, టిడిఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్టా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య



బుధవారం జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్) ఆగస్టు 21 ప్రభాత వార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న 'భారత్ బంద్'లో భాగంగా బుధవారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకపోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఆర్టికల్ 341కు, రాజ్యాంగ వ్యతిరేకమని చెప్పారు. దేశంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలు వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. రిజర్వేషన్‌లకు బచావో సంఘర్షణ సమితి, బహుజన సమాజ్‌వాది పార్టీ, లోక్ జనశక్తి, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, ఆర్‌పిఐ అధినేత, కేంద్రమంత్రి రాందాస్ అత్వాలే, చంద్రశేఖర్ అజాద్, ఉత్తరభారతదేశంలోని మాదిగలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని ఆయన తెలిపారు. ఎపి హైకోర్టు, పంజాబ్ హైకోర్టు, ఐదు గురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం వర్గీకరణ చెల్లదని తీర్పునిచ్చాయని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇటీవల సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకోవచ్చునని తీర్పుఇవ్వడం కరెక్ట్ కాదన్నారు. సుప్రీంకోర్టు క్రిమిలేయర్ అమలు చేయాలని ప్రకటిస్తే కేంద్ర ప్రభుత్వం కోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం తన ద్వంద్వవైఖరికి నిదర్శనమన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను, క్రిమిలేయ రన్ను ఉపసంహరించుకో వాలని జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణంకిషన్, గోపాజీ రమేష్‌బాబు, మన్నె శ్రీధర్‌రావు, బూర్గుల వెంకటేశ్వర్లు, భాను ప్రకాష్, రాజేష్, బండి ఆనంద్ రావు, కళ్యా ణ్‌బైండ్ల, శ్రీని వాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు. ఇదిలాఉండగా వారు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుమీద రాస్తా రోకో చేయడానికి ప్రయత్నించగా పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు.

## మేధావుల ముసుగులో బయటపడుతున్న బిఆర్‌ఎస్ నాయకులు

### తెలంగాణతల్లి విగ్రహం సెక్రటేరియట్‌లో పెడతాం

### గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మేధావులు ముసుగులో బిఆర్‌ఎస్ నాయకులు బయట పడుతున్నారని గిరిజిన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఒరిజనల్ తెలంగాణ తల్లి విగ్రహం పెడితే క్రెడిట్ కాంగ్రెస్‌కు పోతుందని కెటిఆర్ చిల్లర ఎత్తుగడ వేస్తుండు లోఫర్ నా కొడుకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు అని బెల్లయ్య నాయక్ నిందించారు. రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతాం ఎవరు అడ్డుకుంటారో చూస్తాం అని ఆయన అన్నారు. దేశపతి శ్రీనివాస్ జోకుడు బ్యాచ్‌మేధావి ఆయన కెసిఆర్ అడ్వైజర్‌గా ఉండి ఎందుకు తెలంగాణ తల్లివిగ్రహం ఇన్నిరోజులు పెట్టించలేదని బెల్లయ్య ప్రశ్నించారు. అల్లం నారాయణ టిఆర్‌ఎస్ పేపర్ ఎడిటర్ ఆయన ఎక్కడ మేధావి అని బెల్యానాయక్ నిలదీశారు. మోడీ, బిజెపి ప్రసన్నం చేసుకోవడానికి కెటిఆర్ ఎత్తుగడ వేస్తున్నారని ఆయన ఆరోపించారు. మేధావులు అని చెప్పుకొంటూ సంతకాలు పెట్టినవాళ్ళు కెసిఆర్ అవినీతిలో భాగస్వా ములే అని ఆయన తెలిపారు. కవిత పోలికలతో ఉన్న విగ్రహం కాకుండా ఒరిజినల్ తెలంగాణ తల్లి విగ్రహం సెక్రటేరియట్‌లో పెడుతామని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా చిల్లర రాజకీయాలను ఖండించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతాం దమ్ముధైర్యం ఉంటే ఆపండి అని బెల్యానాయక్ సవాల్ విసిరారు.



నిందితుడిని అదుపులోకి తీసుకున్న త్రీ టౌన్ పోలీసులు

## చిన్నారిపై అత్యాచారం: నిందితుడి అరెస్టు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ మైత్రి వనంలో అభం శుభం తెలియని చిన్నారి(3)ఆరుబయట ఆడుకుంటుండగా అపహరించి ఓ దుర్మార్గుడు అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ కథనం ప్రకారం ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర జిల్లా రసూల్‌పుర గ్రామానికి చెందిన అజయ్(30) పెయింటర్‌గా పని చేస్తు న్నట్లు తెలిపారు. నేపాల్‌కు చెందిన ఒక వ్యక్తి తన భార్య, మనవరాలితో మైత్రి వనంలోని అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19న మధ్యాహ్నాం అదే అపార్టుమెంట్‌లో పెయింటింగ్ పని చేస్తున్న అజయ్ అనే వ్యక్తి మనుమరాలిని ఆడిస్తానని చెప్పి తన రూంలోకి తీసుకుపోయి అత్యాచారం చేయగా పాప ఏడుస్తుండడంతో వాచ్‌మెన్ వెళ్లి చూసి మనవరాలిని ఎత్తుకొని వెంటనే తమకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. పొన్నాల బ్రిడ్జివద్ద నిలబడి ఉండగా నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాప ఆరోగ్య పరిస్థితి నిల కడగా ఉందని ఆయన లేదన్నారు.

## శవానికి కుల బహిష్కరణ

### అంత్యక్రియలకు వెళ్తే రూ.5 వేల జరిమానా విధిస్తామని హుకుం?

**దుబ్బాక(భూంపల్లి-అక్బర్‌పేట), ఆగస్టు 22, ప్రభాతవార్త :** శవానికి కుల బహిష్కరణ చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా భూంపల్లి-అక్బర్‌పేట మండలం బొప్పాపూర్‌లో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుడు చనిపోయిన బాధలో ఉన్న కుటుంబానికి ఏమైందనే పలకిరింపుకి దూరమైంది. బండమీది సాయిలుకు 5ఎకరాల భూమి ఉండగా అందులో 3 గుంటల భూమి విషయంలో నెల రోజుల క్రితం గొడవ జరిగి కులపెద్దల వరకు వెళ్లి గొడవ జరగడంతో సాయిలు కుటుంబాన్ని కుల బహి ష్కరణ చేశారు. ఈక్రమంలో అనారోగ్యానికి గురైన సాయిలు ఈనెల 20న మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సాయిలు శవాన్ని సైతం చూడడానికి కులస్తులు రాకపోవడంతో పాటు అంత్యక్రియల్లో ఎవరూ పాల్గొన వద్దని, పాల్గొన్న వారికి రూ.5 వేల జరిమానా విధిస్తామని కులస్తులు తీర్మానం చేసి హుకుం జారీ చేసినట్లు తెలిపారు. దీంతో కులస్తులేవరూ రాకపోవడంతో సాయిలు కుటంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

కాగా పోలీసుల జో క్యంతో కులస్తులు అంత్యక్రియల్లో పాల్గొన్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. అంత్యక్రియల్లో పాల్గొంటే రూ.5వేల జరిమానా విధిస్తామ్న మాటల్లో నిజంలేదని గ్రామస్తులు తెలిపారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

### ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అధికారులు వారధిగా పని చేయాలి

### 6 గ్యారంటీల అమలులో అలసత్వం వహించొద్దు

### 2నెలలకు ఓ మారు సమీక్ష

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



బుధవారం సంగారెడ్డిలో ఇందిరా మహిళా శక్తిని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** అధికారులు ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సి న అవసరం అధికారులపై ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథ కాన్ని, క్యాంటీన్‌ను రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలసి మంత్రి దామోదర్ రాజనర్సిహ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించిన చెక్కులను మంత్రులు అంద చేశారు. ఈ సందర్భంగా మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్, ఇరిగేషన్, ఎక్సైజ్, రెవిన్యూ, విద్యుత్ తదితర శాఖాలకు సుపీరియల్ పవర్స్ ఇచ్చిందన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలు లేకుండా ప్రభుత్వదాయానికి గండిపడకుండా అధికారులు విధులు నిర్వహించాలన్నారు. 6 గ్యారంటీలు, విద్యా, వైద్యం, సీజనల్ వ్యాధులు, త్రాగునీరు, రుణమాఫీ, నూతన ఉణాల పంపిణి, చేనేత కార్మికుల సమస్యలు, గృహజ్యోతి పథకం, ఆర్టీసి, విద్యా శాఖ, మున్సిపల్, ఎక్సైజ్, పంచాయితీరాజ్, మిషన్ భగీరథ, దేవాదాయ శాఖ వనమహోత్సవం , నిమ్జ్ భూసేకరణాలపై సమీక్ష నిర్వహించారు. అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. దేవాదాయ శాఖకు చెందిన భూములు ఆక్రమణలకు గురికాకుండా సర్వేలు నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో టిజిఐడిసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపిలు రఘునందన్‌రావు, సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, సంజీవరెడ్డి, డిసిసిబి అధ్యక్షులు చిట్టి దేవేందర్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఐపిఎస్ హోదా అందుకున్న ఆరుగురు ఎస్‌పిలతో డిజిపి జితేందర్

## డిజిపిని కలిసిన ఐపిఎస్ హోదా అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్వీసుల నుంచి పోలీసు శాఖకు ఎంపికై ఎస్‌పి స్థాయికి చేరి నాన్‌కేడర్ హోదాలో వున్న కె.నరసింహ, బి.రాంరెడ్డి, ఎ. భాస్కర్, చైతన్య కుమార్, సిహెచ్ శ్రీధర్, శిల్పవల్లి అనే అధికారులకు సర్కారు ఇటీవలే ఐపిఎస్ హోదా ఇవ్వడం తెలిసిందే. ఈ అధికారులు బుధవారం డిజిపి జితేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. డిజిపి కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా డిజిపి జితేందర్ ఐపిఎస్ హోదా అం దుకున్న ఆరుగురు అధికారులను అభినందించారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పోలీసుశాఖకు పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

## అవినీతి కప్పిపుచ్చుకునేందుకే విగ్రహాల రాజకీయాలు

### మహిళా కార్పొరేషన్ చైర్మన్ బి.శోభారాణి

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అడ్డగోలుగా అవినీతి చేసి ఆ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి విగ్రహాల రాజకీయాలు చేస్తున్నారని మహిళా కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ వేసే ఎంగిలి బొక్కలకు మేధావులు ఆశపడవద్దన్నారు. రాష్ట్రంలో ఎక్కడ వెతికినా కెసిఆర్, కెటిఆర్ అవినీతి బయట పడుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ పెట్టాలో తెలియదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి హుందాతనం తీసుకుని వచ్చి మరింత గౌరవం ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో




ఏర్పాటు చేస్తున్నాడన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం ఎక్కడ పెట్టాలో మాకు తెలుసునన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్‌గాంధీ విగ్రహం మాత్రమే అక్కడ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అన్నారు. ముడు పులు తీసుకునే కొంతమంది మేధావులు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు.

## పర్యావరణ బాధ్యత మనందరిది

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. వినాయక చవితి పండగను పురస్కరించుకుని పర్యావరణంపై అవగాహన కల్పించుకునేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్‌ను, టిఎస్‌పిసిబి చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆవిష్కరించారు. అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, టిఎస్‌పిసిబి మెంబర్ కార్యదర్శి రవి, చీఫ్ ఇంజనీర్ రఘులు పాల్గొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణానికి ప్రమాదం ఉందని, వీటి స్థానంలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని సిఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా ఎనిమిది అంగుళాల మట్టి గణపతిలను జిహెచ్‌ఎంసి పరిధిలో లక్ష దానితోపాటు 32 జిల్లాలకు 64 వేలు అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు టిఎస్‌పిసిబి నిర్వహించడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్లను ప్రదర్శన, ఆటోట్రాలీల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన మీడియాలో ప్రచార కార్యక్రమాలను చేపట్టేందుకు టిఎస్‌పిసిబి సిద్ధమవుతుంది.



బుధవారం మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి

మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిక్షణపై పాఠశాలలో, కళాశాలలో క్విజ్ కార్యక్ర మాలు నిర్వహించడం, చేతి వృత్తుల వారికి మట్టి విగ్రహాల తయారీ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిహెచ్‌ఎంసి పరిధిలో ఆటోల వెనుక పోస్టర్ల ప్రదర్శన, బస్టాండ్‌లలో హోర్డింగ్‌లు నగర ప్రధాన కూడలిల వద్ద మట్టి గణపతులపై పెద్ద ఎత్తున షార్ట్ ఫిలిం, ఆడియో క్లిప్‌ల ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మట్టి గణేష్‌ల ద్వారా పర్యావరణ పరిరక్షణపై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పోలీసులు ప్రజలతో గౌరవంగా మెలగాలి

### పోలీసు అకాడెమీలో ప్రొబేషనరీ ఎస్‌ఐలతో భేటీ సందర్భంగా డిజిపి జితేందర్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోలీసులు ప్రజలతో మంచి సంబంధాలు కలిగి వుండడంతో పాటు వారితో గౌరవంగా మెలగాలని డిజిపి జితేందర్ అన్నారు. పోలీసు స్టేషన్లకు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. నగర శివార్లలోని హిమాయత్‌సాగర్‌లో గల రాజ్‌బహదూర్ వెంకట రామిరెడ్డి రాష్ట్ర పోలీసు అకాడమిలో బుధవారం శిక్షణలో వున్న ప్రొబేషనరీ ఎస్‌ఐలతో డిజిపి భేటీ అయ్యారు. మొత్తం 547 మంది ప్రొబేషనరీ ఎస్‌ఐలను ఈ సందర్భంగా ఆయన కలిశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లా డుతూ పోలీసు ఉద్యోగం అంటే సమాజంలో ఒక ఉన్నత స్థానంలో వుంచుతుందని తెలిపారు. ఎస్‌ఐలుగా ఎంపికై కఠిన శిక్షణ తీసుకుంటున్న వారికి ఆయన



శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ సమయంలో అనేక అంశాలను నేర్చు తారని వీటిని యువ ఎస్‌ఐలు తమ ఉద్యోగంలో చివరి వరకు మరువకుండా ఆచరణలో అమలు చేయాలని డిజిపి కోరారు. యువ ఎస్‌ఐలు తమ శిక్షణ పూర్త య్యాక విధుల్లో చేరిన తరువాత ప్రజలకు అకుంటిత భావంతో సేవ చేయాలని, ఎక్కడా ఎవరిపట్ల వివక్ష చూపరాదని ఆయన కోరారు. ప్రజలతో గౌరవంగా వుంటూ బాధ్యతలను నిర్వర్తించాలని, తద్వారా పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని, ఎక్కడా చెడ్డపేరు రాకుండా చూడాలని శిక్షణలో వున్న ఎస్‌ఐలకు డిజిపి ఉద్బోధించా రు. అకాడమి డిజి అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ 547 ప్రొబేషనరీ ఎస్‌ఐ లకు అనేక అంశాలలో శిక్షణ కొనసాగుతోందని తెలిపారు. యువ ఎస్‌ఐలు భవిష్యత్తులో పోలీ సు శాఖలో ఉత్తమ అధికారులుగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.

కాగా శిక్షణలో వున్న ప్రొబేషనరీ ఎస్‌ఐలలో కొందరు డిజి జితేం దర్‌తో మాట్లా డారు. తమకు లభిస్తున్న శిక్షణ అత్యుత్తమంగా వుందని వారు తెలిపారు. భవిష్యత్తులో తాము పోలీసు శాఖలో రాణించేందుకు ఇది దోహద పడుతుందని వారు చెప్పారు. అంతకు ముందు డిజిపి జితేందర్‌కు పోలీసు అకాడమిలో గౌరవ పూర్వక స్వాగతం లభించింది. అకాడమి డిజి అభిలాష్ బిస్త్‌తో పాటు జాయింట్ డైర క్టర్ మురళీధర్. డిప్యూటీ డైరక్టర్లు వెంకటేశ్వర్లు, నర్మద, సునీతా మోహన్ సహా ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచంలో మొదటి జర్నలిస్టు మాదిగే

### తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం

### మాదిగలకు 12శాతం వాటా ఇవ్వాల్సిందే: పిడమర్తి రవి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 21 ప్రభాతవార్త :** రాజులకాలం నుండి నేటివరకూ మాదిగలే డప్పులు భుజాన వేసుకుని మొదటగా సమాచారం అందిస్తున్నారని, ప్రపంచంలోనే మొదటి జర్నలిస్టు మాదిగేనని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు సంఘం రాష్ట్రాధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ అధ్యక్షతన బుధ వారం రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్ర ప్రథమ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రీతం మాదిగలంతా ఐకమత్యంతో లేకపోవడం జాతి దురదృష్టమని, ఇప్పటికైనా జాతిమొత్తం ఏకంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతా కలిసి పోరాడితే మనల్ని ఆపేవారే లేరనే విషయాన్ని ప్రతీఒక్కరూ గమనించి ప్రవర్తించాలని సూచించారు. రాష్ట్రంలో అక్కడక్కడా మాదిగ జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, వాటిని చూస్తూ ఊరుకోబోమని సభాముఖంగా హెచ్చరిస్తూ జర్నలిస్టులకు భరోసా కల్పించారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, మాదిగ జెఏసీ రాష్ట్ర ఛైర్మన్ పిడమర్తి రవి మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు సంఘం రాష్ట్రాధ్యక్షుడు బూర్గుల నాగేందర్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ మహాసభలో రఘుపతి, జి.కృష్ణకర్, సైదులు, సుంచు లింగయ్య, టి.రాజేందర్, హుస్సేన్, ప్రేమ్‌కుమార్, సుక్క అశోక్, కరుణాకర్, నాగేష్, నాగయ్య, కుమ్మరి ముఖేష్, ఒగ్గుసోమయ్య, సదానందం, రాములు, సుమన్, జయరాజు, ప్రవీణ్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహాసభలో అభివాదం చేస్తున్న మాదిగ నాయకులు ప్రీతం, పిడమర్తిరవి, నాగేందర్, సుంచులింగయ్య, రఘుపతి తదితరులు

## ప్రతిపక్ష ఉనికిని చాటుకోవడానికే బీఆర్‌ఎస్ నిరసనలు: మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బీఆర్‌ఎస్ నాయకులు ప్రతిపక్ష ఉనికిని చాటుకోవడానికే రైతు రుణమాఫీపై నిరసనలు తెలుపుతున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న నిరసనలు రైతు ధర్నాలు కాదనీ, రాజకీయ కార్యకర్తల ధర్నాలని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం మంత్రి పొన్నం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రైతులను బీఆర్‌ఎస్ వంచించాలని చూస్తున్నదని విమర్శించారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేశామనీ, మార్టిగేజ్ చేసుకున్న వారికి, 2018 డిసెంబర్ 12 కంటే ముందు తీసుకున్న వారికి, 2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి మాత్రమే రుణమాఫీ జరగలేదని స్పష్టం చేశారు. క్రాప్ లోన్ తీసుకున్న ప్రతీ ఒక్కరికీ రుణమాఫీ జరిగిందనీ, ఎవరికైనా రుణమాఫీ కాని వారు ఉంటే రైతు వేదికల వద్ద, మండల వ్యవ సాయ అధికారులవద్ద ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. రైతులుఎవరూ అధైర్య పడవద్దనీ, బీఆర్‌ఎస్ నేతలు ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని విమ ర్శించారు. బీఆర్‌ఎస్ నేతల మానసిక స్థితిని అర్థం చేసుకుని రైతులు ఏ ఒక్కరూ ధర్నాలో పాల్గొనవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయశాఖ కేంద్ర కార్యాలయంలోని బంగారు మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్స వాల్లో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు. పోతురాజుల విన్యాసాలను ఆసక్తిగా తిలకించిన మంత్రి సురేఖతో స్థానిక కాంగ్రెస్ నేతలు, పలువురు అధికారులు సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు.



## మూడో ర్యాంక్‌కు స్మృతి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానాన్ని మెరుగు పరచుకుంది. గతంలో ఉన్న దాని కంటే మరో స్థానంపైకి ఎగబాకింది. తాజా ర్యాంకింగ్స్‌లో స్మృతి 738 రేటింగ్ పాయింట్లతో మూడో ర్యాంక్‌కు చేరుకుంది. ఇక మహిళల



టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 648 రేటింగ్ పాయింట్లతో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. అలాగే దీప్తి శర్మ 20వ ర్యాంక్‌లో, జెమీమా 33వ ర్యాంక్‌లో ఉన్నారు. కాగా ఇంగ్లాండ్‌కు చెందిన నటాలీ సివెర్ బ్రంట్ 783 పాయింట్లతో తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది.




## మహిళల టి 20 వరల్డ్ కప్‌లో

# బిగ్ ఛేంజ్

### యుఎఇకి మారిన టోర్నమెంట్

### బంగ్లాకు షాకిచ్చిన క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింస చివరకు క్రికెట్‌ను కూడా ప్రభావితం చేసింది. ఇప్పుడు కీలక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఈవెంట్‌ను సైతం ఈ దేశం నుండి తప్పించారు. మహిళల టీ 20 ప్రంచకప్ అక్టోబరు 3 నుండి బాంగ్లాదేశ్‌లో జరగాల్సి ఉండగా, ఇప్పుడది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఎఈ)లో నిర్వహించనున్నారు. మహిళల టీ 20 వరల్డ్ కప్ అక్టోబరు 3 నుండి అదే నెల 20వ తేదీ వరకూ జరగనుంది. భారత్, ఆతిథ్య బంగ్లాదేశ్‌తో సహా మొత్తం 10 జట్లు ఇందులో పాల్గొంటాయి. కాగా ముందుగా ఈ ప్రపంచ టోర్నమెంట్ బంగ్దాదేశ్‌లో జరగాల్సి ఉండగా, దానికి సంబంధించిన సన్నాహాలు దాదాపు పూర్తయ్యాయి. ఆ తర్వాత అకస్మాత్తుగా జూలై నెలలో రిజర్వేషన్లకు సంబంధించి హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బంగ్లాదేవ్‌లో విద్యార్థి ఉద్యమం ప్రారంభమైంది. అది క్రమంగా హింసాత్మక ప్రదర్శనలుగా మారింది. ఆపై బంగ్లాదేవ్ సైన్యం డిమాండ్‌తో ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం వదలి పారిపోయారు. అప్పటి నుండి బంగ్లాదేశ్ అంతటా హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో ఇంకా బంగ్లాదేశ్‌లో అల్లర్లు కొనసాగుతుండటంతో అప్పటి నుండి అక్కడ జరగాల్సిన టోర్నమెంట్‌పై సంక్షోభ మేఘాలు కమ్ముకున్నాయి. ప్లేయర్ల శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ క్రికెట్ మండలి మహిళల టీ 20 ప్రపంచ కప్ టోర్నీ వేదికను అక్కడ నుండి తరలించే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా ఈ వరల్డ్ కప్ టోర్నీని భారత్‌తో పాటు, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్, శ్రీలంకలో నిర్వహించే అవకాశాలను అన్వేషించింది. జింబాబ్వే కూడా ఈ టోర్నీని తమ దేశంలో నిర్వహించాలని కోరింది. కానీ ఇండియాలో నిర్వహించేందుకు క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుతో (బిసిసిఐ)తో సంప్రదించింది. అయితే అందుకు బిసిసిఐ అంగీకరించ లేదు. వర్షాకాలంతో పాటు, దేశంలో మరిన్ని టోర్నీలు నిర్వహించనునన నేపథ్యంలో మహిళల టీ 20 వర్ల్డ్ కప్‌ను కూడా నిర్వహించడం సాధ్యం కాదని తిరస్కరించింది. దీంతో దీనికి సంబంధించి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వర్చువల్ బోర్డు సమావేశంలో చర్చించారు. దీనిపై బోర్డు సభ్యులందరూ ప్రస్తుత పరిస్థితుల్లో బంగ్లాదేశ్‌లో ప్రపంచ కప్ నిర్వహించడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. టోర్నమెంట్ హోస్ట్ అయిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా వేదికను మార్చడానికి అంగీకరించింది. దీంతో ఈ మహిళల ప్రపంచ కప్ టోర్నీని యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో నిర్వహించాలని బోర్డు తీర్మానించింది. వేదిక మారినప్పటికీ బాంగ్లాదేశ్ బోర్డు అధికారిక ఆతిథ్య దేశంగా కొనసాగుతుందని స్పష్టమైంది.




# మరో మహా సంగ్రామం

### పారాలింపిక్‌కు కౌంట్‌డౌన్.. భారత్ నుండి 84 మంది అథ్లెట్లు

### 28 నుండి సెప్టెంబరు 8 వరకూ క్రీడలు

**ఢిల్లీ:** పారిస్ విశ్వక్రీడలు ముగిసిన కొద్ది రోజుల్లోనే అదే చోట మరో మహా సంగ్రామం మొదలు కానుంది. ఒలింపిక్స్ జరిగిన చోటునే పారాలింపిక్-2024 క్రీడలు జరగనున్నాయి. దీంతో పారిస్ తొలిసారి సమ్మర్ పారాలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న పారాలింపిక్ క్రీడలకు ఇప్పటికే కౌండౌన్ మొదలైంది. ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభమైన ఈ పారాలింపిక్ పోటీలు సెప్టెంబరు 8వ తేదీన జరిగే క్లోజింగ్ సెర్మనీతో ముగియనున్నాయి. కాగా 2021 టోక్యో పారాలింపిక్స్‌లా కాకుండా ఈ సారి పోటీలను వీక్షించేందుకు ప్రేక్షకులను అనుమతిస్తారు. కరోనా కారణంగా గత పారాలింపిక్స్ జనాలు లేకుండానే సాగాయి. ఈ సారి పారాలింపిక్స్ మొత్తం 22 క్రీడా విభాగల్లో పోటీలు జరగనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 4,400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. భారత్ నుండి ఈ సారి 84 మంది అథ్లెట్లు ఈ పారాలింపిక్స్‌లో భాగస్వాములు కానున్నారు. క్రితం టోక్యోలో జరిగిన పారాలింపిక్స్‌లో భారత్ తరపున 54 మంది మాత్రమే విశ్వక్రీడలకు పంపించింది. ఆ ఎడిషన్‌లో భారత్ 19 పతకాలు సాధించింది. వీటిలో 5 స్వర్ణం, 8 రజతం, 6 కాంస్య పతకాలు సాధించి ఆల్ టైమ్ హై రికార్డు నమోదు చేసింది. ఈ సారి జరిగే పారాలింపిక్స్‌లో గత ఎడిషన్ కంటే ఎక్కువగా కనీసం 25 పతకాలు సాధించాలనే లక్ష్యంతో క్రీడల బరిలోకి భారత్ అథ్లెట్లు దిగుతున్నారు.




### జపాన్ ఓపెన్ టోర్నీ సింగిల్స్‌లో..

## ముగిసిన భారత్ మహిళల తొలి పోరు

### అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ నిరాశే

**ఢిల్లీ:** భవిష్యత్ ఆశా కిరణాలుగా భావిస్తున్న ముగ్గురు భారత్ యువ క్రీడాకారిణులకు జపాన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీ నిరాశను మిగిల్చింది. జపాన్‌లోని యెకోహామా వేదికగా ప్రారంభమైన ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ విభాగంలో బరిలోకి దిగిన ముగ్గురు భారత్ షట్లర్లు మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్, అషిమత చాలిహా తొలి రౌండ్‌ను కూడా దాటలేకపోయారు. అషిమత 16-21, 12-21తో టాప్ సీడ్ చైనీస్ తైపీకి చెందిన తైజుయింగ్‌చేతిలోను, మళవిక 21-23, 19-21తో ఉక్రెయిన్‌కు చెందిన పోలీనా బురోవా చేతిలోను, ఆకర్షి 13-21, 12-21తో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గా యున్ చేతిలో ఓటమి చవి చూశారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ ద్వయం సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్యా వరియత్ 10-21, 18-21తో ఇండోనేషియాకు చెందిన రెహాన్-లీసా కుసుమవతి జోడీ చేతిలో పరాజయం పాలైంది. కాగా పారిస్ ఒలింపిక్స్‌లో పోటీ పడ్డ భారత్ స్టార్స్ పివీ సింధు, లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణయ్, సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో ఈ టోర్నీకి దూరంగా ఉన్నారు.




## రేసింగ్‌లోకి అక్కినేని నాగ చైతన్య టీమ్

### హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజి కొనుగోలు

**ఢిల్లీ:** తెలుగు సినీ హీరో అక్కినేని నాగ చైతన్య తనకు అత్యంత ప్రీతిపాత్రమైన రేసింగ్ రంగంలోకి అడుగు పెట్టారు. ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్)లో పోటీపడే హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజీని కొనుగోలు చేయడంతో ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్ఎఫ్) ఆధ్వర్యంలో జరిగే ఫార్ములా-4లో భాగమయ్యాడు. ఈ సీజనుకు సంబంధించి ఈ నెల 24 నుండి ఇండియన్ రేసింగ్ లీగ్ ప్రారంభం కానుంది.

## క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌లో గుకేశ్ గేమ్ డ్రా




**ఢిల్లీ:** సింక్‌ఫీల్డ్ కప్ క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌ను భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ డ్రాతో ప్రారంభించాడు. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన తొలి రౌండ్ గేమ్‌ను గుకేశ్ 28 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. డింగ్ లిరెన్, గుకేశ్ మధ్య ఈఏడాది నవంబరులో సింగపూర్ వేదికగా ప్రపంచ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరూ తలపడటం విశేషం. ఇక భారత్‌కు చెందిన మరో గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద కూడా తన తొలి గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నొదిర్‌బెక్ అబ్దుసత్తరోవ్‌తో జరిగిన గేమ్‌ను ప్రజ్ఞానంద 36 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. మొత్తం 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్లు అమెరికాకు చెందిన ఫాబియానో కరువానా, ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా ఫిరూజా, అమెరికాకు చెందిన వెస్లీ సో, నెదర్లాండ్స్‌కు చెందిన అనిశ్ గిరి, చైనాకు చెందిన డింగ్ లిరెన్, రష్యాకు చెందిన నెపోమ్‌నిషి, ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమి వాచెర్ లెగ్రాఫ్, నొదిర్‌టెక్ మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది.

# వాణిజ్యం

# ఆర్‌బిఐ గవర్నర్లలో శక్తికాంత దాస్ టాప్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎంపికైన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బిఐలో ఆయన నాయకత్వానికి ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోడీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్‌జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్ర స్థానం దక్కింది. గ్లోబల్ ఫైనాన్స్ సెంట్రల్‌బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024 లో శక్తికాంత దాస్‌కు 'ఏప్లస్' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బిఐ వెల్లడించింది. ఏప్లస్ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంకు గవర్నర్‌లకు ఇవ్వగా, అందులో దాస్ అగ్ర స్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పని తీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏప్లస్ రేటింగ్ పొందిన కేంద్రబ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్, స్విట్జర్లాండ్ గవర్నర్‌థామస్ జే జోర్డాన్ ఉన్నారు.



## మేడిన్ ఇండియా టూవీలర్ల జోరు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** దేశీయంగా తయారైన ద్విచక్ర వాహనాల ఎగుమతులు ఈయేడాది ఏప్రిల్-జులైలో 12.48 లక్షల యూనిట్లు నమోదయ్యాయి. అంతకు ముందు యేడాది ఇదేకాలంతో పోలిస్తే 14శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. దేశీయంగా అమ్మకాలు తగ్గుతున్న నేపథ్యంలో తయారీ కంపెనీలకు కాస్త ఊరట కలిగించే విషయం. అలాగే టూవీలర్ల తయారీ విషయంలో భారత్ అనుసరిస్తున్న నాణ్యత, భద్రత ప్రమాణాలకు ఈ గణాంకాలు నిదర్శనం. 2024 జులైతో ముగిసిన నాలుగు నెలల్లో మోటార్ సైకిళ్లు 13శాతం వృద్ధితో 10,40,226 యూనిట్లు వివిధ దేశాలకు సరఫరా అయ్యాయి. మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా ఏకంగా 83శాతానికి పెరిగింది. స్కూటర్ల ఎగుమతులు 21శాతం అధికమై 2,06,006 యూనిట్లుగా ఉంది. టూవీలర్స్ ఎగుమతుల్లో బజాజ్ ఆటో, టివిఎస్ మోటార్ కో, హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా, ఇండియా యమహా మోటార్, హీరో



మోటో కార్ప్, సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా టాప్ లో కొనసాగుతున్నాయి. ద్విచక్ర వాహనాల ఎగు మతుల్లో బజాజ్ ఆటో అగ్రస్థానంలో నిలిచింది. ఈ కంపెనీ 5శాతం వృద్ధితో ఏప్రిల్-జులైలో 4,97,114 యూనిట్లు నమోదు చేసింది. ఇందులో 4,97,112 యూనిట్లు మోటార్ సైకిళ్లు ఉండడం విశేషం. టివిఎస్ మోటార్స్ అండ్ స్కూటర్స్ 76శాతం దూసుకెళ్లి 1,82,542 యూనిట్లు, ఇండియా యమహా మోటార్ 28శాతం అధికమై 79,082యూనిట్లు, హీరో మోటోకార్ప్ 33శాతం పెరిగి 73,731 యూనిట్లను విదేశాలకు సరఫరా చేశాయి. సుజుకీ మోటార్‌సైకిల్ ఇండియా 30శాతం క్షీణించి 64,103 యూనిట్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ 2శాతం వృద్ధితో 28,278 యూనిట్లు, పియాజియో వెహికిల్స్ 56శాతం దూసుకెళ్లి 9,673యూనిట్ల ఎగుమతులను సాధించాయి. బైక్స్‌లో బజాజ్ ఆటో, టివిఎస్‌మోటార్ కో, హోండా, స్కూటర్స్ లో హోండా, టివిఎస్ మోటార్, ఇండియా యమహా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.

## ఓరియెంట్ టెక్ ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ప్రముఖ ఐటి సొల్యూషన్స్ సంస్థ ఓరియెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ బుధవారం ప్రారంభమైంది. శుక్రవారం 23వ తేదీ వరకు షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. షేరు ధరల శ్రేణిని రూ.195-206గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.215 కోట్లు సమీకరించనుంది. ఈ ఐపిఒలో ఓరియెంట్ టెక్ రూ.120 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.95 కోట్లు విలువ చేసే 46 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధుల నుంచి రూ.79.95 కోట్లు మూలధన వ్యయాలు, రూ.10.35 కోట్లు ముంబైలో కార్యాలయాల ప్రాంగణ కొనుగోలు కోసం కేటాయించనున్నట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వాడుకోనున్నట్లు వెల్లడించింది. ఇన్వెస్టర్లు రూ.14,832తో కనీసం 72 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. యేళ్లుగా ఓరియెంట్ టెక్నాలజీస్ ఐటి ఇన్‌ఫ్రా, ఐటి ఆధారిత సర్వీసులు, క్లౌడ్, డేటా మేనేజ్‌మెంట్ సేవలకు చెందిన ప్రత్యేక విభాగాలకు వివిధ రకాల ఉత్పత్తులు, పరిష్కారాలను అందిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్‌లోని బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా, ఐటి, ఐటిఇఎస్, ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాల్లోని కంపెనీలు ఓరియెంట్ టెక్‌కు క్లయింట్లుగా ఉన్నాయి. కోల్ ఇండియా, మజ్‌గావ్ డాక్, జ్యోతిల్యాబ్స్, ఎసిబి, బ్లూచిప్, ట్రేడ్‌బుల్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. భారత్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థకు ముంబై, పుణె, అహ్మదాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నగరాల్లో విక్రయ, సేవా కేంద్రాలున్నాయి. సింగపూర్‌లోనూ ఒక శాఖఉంది. 2024 జూన్ 30 నాటికి ఓరియెంట్ టెక్ ఆర్డర్ బుక్ విలువ రూ.101.20 కోట్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కార్యకలాపాల ఆదాయం రూ.602.89 కోట్లుగా నమోదైంది. పన్నుల తర్వాత లాభం వార్షిక ప్రాతిపదికన 38.30 కోట్ల రూపాయలకు నుంచి 41.45 కోట్ల రూపాయలకు పెరిగింది. ఎలారా కేపిటల్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది. ఈ కంపెనీ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో నమోదు కానున్నాయి.




## కియా, టెస్లా కార్ల రీకాల్..

**ముంబై, ఆగస్టు 21:** కార్ల తయారీలో పలు లోపాల కారణంగా దక్షిణ కొరియాలో లక్షలకుపైగా కార్లను ప్రముఖ వాహన తయారీ కంపెనీలు కియా, టెస్లా, ఫోర్డ్ మోటార్, జిఎం కంపెనీలు లక్షకుపైగా కార్లను వెనక్కి తీసుకున్నాయి. విడిభాగాలు, సాఫ్ట్‌వేర్ లోపాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఏడు వేర్వేరు మోడళ్లకు సంబంధించి మొత్తం 1,03,543 యూనిట్లను కంపెనీలు వెనక్కి తీసుకున్నాయి. టెస్లా మోడల్ వై కారులో హుడ్ సాఫ్ట్‌వేర్‌లో లోపం, కియా ప్రైడ్ కాంపాక్ట్ కార్లలో హైడ్రాలిక్ ఎలక్ట్రిక్ కంట్రోల్ యూనిట్, ఫోర్డ్ లింక్లన్ ఎంకెఎక్స్ ఎస్‌యువిలో బ్రేక్ బూస్టర్‌లో లోపాలు, జిఎం కాడిల్లాక్ లిరిక్ ఆల్ ఎలక్ట్రిక్ సెడాన్‌లో ఎలక్ట్రానిక్ బ్రేక్ కంట్రోల్ మాడ్యూల్‌లో లోపాలను గుర్తించిన కంపెనీలు వాటిని వెనక్కి పిలిపించాయి. ఆయన వాహనాలను ఉపయోగిస్తున్న వాహనదారులు వెంటనే వెనక్కి తీసుకున్నాయి. ఎయిర్ బ్యాగ్ మాడ్యూల్‌లో తప్పిదాలు, రెండో వరుస సీట్లలో ఎర్రర్ వంటి లోపాలను కూడా వీటిలో గుర్తించారు. అయితే ఇవే లోపాలు ఇండియాలోనూ ఉన్నాయా? లేవా? అన్న దానిపై ఆయా కంపెనీలు స్పష్టత ఇవ్వలేదు.



## డెకాథ్లాన్ రూ.933 కోట్లు పెట్టుబడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఫ్రెంచ్‌కు చెందిన ప్రముఖ స్పోర్ట్స్ రిటైలర్ డెకాథ్లాన్ ఇండియాలో తన కార్యకలాపాలను మరింత విస్తరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు బుధవారం తెలిపింది. రాబోయే కాలంలో దేశంలో దాదాపు రూ.933 కోట్లు పెట్టుబడికి కట్టుబడి ఉన్నామని సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. కంపెనీ తన విస్తరణలో భాగంగా వచ్చే 5 సంవత్సరాలలో 190 స్టోర్ల నెట్‌వర్క్‌ను కలిగి ఉండాలని యోచిస్తోందని డెకాథ్లాన్ ఇండియా సిఇఒ శంకర్ ఛటర్జీ తెలిపారు. అలాగే వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో తమ వ్యాపారం రెట్టింపు అవుతుందని ఆయన అంచనా వేశారు. దీంతో పాటు కంపెనీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి తన డిజిటల్ ఛానెల్‌ని మెరుగు పరచడానికి కొంత మొత్తాన్ని ఖర్చు చేస్తుంది. డెకాథ్లాన్ సంస్థ ద్వారా అమ్ముడవుతున్న వస్తువులలో 68 శాతం స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే. డెకాథ్లాన్ గ్లోబల్ ఉత్పత్తి శ్రేణిలో 8శాతం భారతదేశ తయారీ నుంచి వస్తున్నవే ఉన్నాయి. 2026 నాటికి డెకాథ్లాన్ ఇండియా దేశీయ తయారీని 85శాతానికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఛటర్జీ చెప్పారు. డెకాథ్లాన్ ప్రతి సంవత్సరం 10-15 కోట్ల స్టోర్‌లను జోడించాలని యోచిస్తోంది. విస్తరణలో భాగంగా ఆన్‌లైన్ అమ్మకాలను వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తుంది. డెకాథ్లాన్ గ్లోబల్ చీఫ్ రిటైల్, కంట్రీస్ ఆఫీసర్ స్టీవ్ డైక్స్ మాట్లాడుతూ, ఉత్పత్తుల అమ్మకాలలో భారత్ కంపెనీకి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇక్కడ అనేక అవకాశాలు ఉన్నాయి. మరింత మంది భారత్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఐదేళ్లలో డెకాథ్లాన్‌కు భారత్ దాని మొదటి ఐదు ప్రపంచ మార్కెట్లలో ఒకటిగా ఉంటుందని ఆయన అంచనా వేశారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలు ఏవీ పెద్దగా లేకపోవడంతో సూచీలు స్వల్ప శ్రేణిలో కదలాడాయి. ఆఖర్లో కొన్ని ఎఫ్ఎంసిజి స్టాక్స్ లో కొనుగోళ్ల మద్దతు కారణంగా సూచీలు వరుసగా ఐదోరోజూ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,667 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా 80,626.38-80,952.83 పాయింట్ల లాభనష్టాల మధ్య సూచీ కదలాడింది. చివరికి 102 పాయింట్ల లాభంతో 80,905 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 71 పాయింట్లు పెరిగి 24,770.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.80గా ఉంది. సెన్సెక్స్30 సూచీలో టైటాన్, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,543 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.